



# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

తెలుగు సంచలన దిన పత్రిక



**విలేకరులు కావలెను**

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న **తొలి ఆకాంక్ష** దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్, సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...

అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...

8333818121

ఎడిటర్ పెనగొండ సతీష్ — ఆకాంక్ష — akankshanews.com



ప్రచురణ : తెలంగాణ    సంపుటి : 01    సంచిక :132    ఎడిటర్ : పెనగొండ సతీష్    పేజిలు : 08,    వెల. 5రూ/    శుక్రవారం- 02 - జనవరి - 2026


### ఇరు దేశాల జైళ్లలో ఉన్నవారి జాబితాలను

## పంచుకున్న భారత్, పాకిస్థాన్



- ప్రతి సంవత్సరం జనవరి 1, జులై 1 కస్టడీలో ఉన్న వారి జాబితాను పంచుకుంటున్న భారత్, పాక్
- పాకిస్థాన్ జైళ్లలో 257 మంది భారతీయులు
- భారత జైళ్లలో 424 మంది పాకిస్థాన్ జాతీయులు
- అణు స్థావరాల జాబితాను పంచుకున్న భారత్, పాక్

### AI ఒక పెద్ద అవకాశం'- స్కిల్ ది నేషన్ ఏఐ ఛాలెంజ్‌ను

# ప్రారంభించిన ముర్ము

ఒడిశా రయ్‌రంగపుంలో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్, స్కిల్ సెంటర్ వర్చువల్‌గా ప్రారంభం



ఢిల్లి : సానుకూల మార్పునకు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ పెద్ద అవకాశమని అభిప్రాయపడ్డారు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము. సమాజంలోని అన్ని వర్గాలకు ముఖ్యంగా వెనుకబడిన వర్గాలకు ఏఐ చేరేలా చూసుకోవడం అవసరమని అన్నారు. గురువారం నైపుణ్యాభివ ృద్ధి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్కిల్ ది నేషన్ ఏఐ ఛాలెంజ్‌ను ప్రారంభించారు రాష్ట్రపతి ముర్ము. దీంతో పాటు ఒడిశా రయ్‌రంగపుర్‌లో ఇందిరాగాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ రీజనల్ సెంటర్?, స్కిల్ సెంటర్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు. భారతదేశ భవిష్యత్తులో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్?ను కీలక పాత్ర పోషిస్తుందని అభిప్రాయపడ్డారు. రాష్ట్రపతి భవన్ కల్చరల్ సెంటర్?లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. "భారత ఆర్థిక వ్యవస్థ వ ృద్ధి చోదకంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అభివ ృద్ధి చెందుతోంది. భారత్? ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించే దిశగా వేగంగా పురోగమిస్తోంది. రాబోయే దశాబ్ద కాలంలో దేశ ఉపాధి, ఉత్పాదకతకు మిగతా..2లో

### కేరళలో ఫిక్స్‌డ్ మ్యాచ్‌కు

# త్వరలో ముగింపు

- తిరువనంతపురం కొత్త మేయర్ వీ.వి. రాజేశ్‌కు ప్రధాని మోదీ అభినందనలు
- వికసిత తిరువనంతపురంపై ప్రజల విశ్వాసమే బీజేపీ విజయానికి కారణం
- ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ పాలనపై అవినీతి ఆరోపణలు



ఢిల్లి : కేరళ అసెంబ్లీ ఎన్నికల వేళ ప్రధాని మోదీ కీలక కామెంట్స్ చేశారు. కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య ఫిక్స్‌డ్ మ్యాచ్ నడుస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. ఆ మ్యాచ్?కు త్వరలో తెరపడనుందని తెలిపారు. ఈ మేరకు తిరువనంతపురం కార్పొరేషన్ మేయర్ వీ.వి. రాజేశ్‌కు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ లేఖ రాశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘనవిజయం సాధించిన వేళ, తిరువనంతపురం కార్పొరేషన్ కొత్త మేయర్‌గా ఎన్నికైన రాజేశ్‌కు అభినందన లేఖ పంపారు మోదీ. దాన్ని రాజేశ్ తన సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు రాజేశ్. మిగతా..2లో

### రూ.27 కోట్లు ఇస్తే 90 శాతం పూర్తయినట్టా.. కేసీఆర్‌కు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్



- కృష్ణా, గోదావరి జలాలపై ప్రజాభవన్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.
- 90 శాతం పూర్తి చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పూర్తిగా విస్మరించిందని చేసిన ఆరోపణలను ఖండించారు.

హైదరాబాద్: పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై బీఆర్ఎస్?వి తప్పుడు ప్రచారాలు అని మంత్రి

## నదీ జలాలపై అవగాహన లేని ముఖ్యమంత్రి మాకు ఉపన్యాసాలు ఇస్తారా

- శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.
- సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు




హైదరాబాద్: నదీ జలాలపై కనీస అవగాహన లేని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తమకు ఉపన్యాసాలు ఇస్తారా అని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శాసనసభలో ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలనుకుంటే బీఅర్ఎస్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. సభలో సమాన హక్కులు ఇవ్వాలని, పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు అవకాశం కల్పించాలని పేర్కొన్నారు 'మేము మీ దగ్గర నుంచి ఏమి నేర్చుకోవాలి. చెక్‌డ్యాంలు ఎలా ఫెయిల్ చేయాలో నేర్పిస్తారా . మేడిగడ్డ ఎలా పేల్చామో చెబుతారా. సుంకిశాల ఎలా కూల్చామో చూపిస్తారా. వట్టెం పంప్ హౌస్ ఎలా ముంచామో వివరిస్తారా. క ృష్ణా? జలాలపై తెలంగాణ హక్కులన్నింటినీ కేఆర్ఎంబీకి ఎలా ధారాదత్తం చేశారో చెప్పబోతున్నారా.

### మళ్లీ అలాంటి పరిస్థితులు తెలంగాణలో

# కనిపిస్తున్నాయి

- క్యాలెండర్‌లో తేదీలు మారుతున్నాయి కానీ ప్రజల జీవితాలు మారడం లేదన్న కేటీఆర్
- రెండేళ్లుగా తెలంగాణ తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆందోళన
- తెలంగాణ ప్రజల గుండెల్లో కేసీఆర్, గులాబీ జెండా శాశ్వతమని వ్యాఖ్య



హైదరాబాద్ : క్యాలెండర్‌లో తేదీలు, సంవత్సరాలు మారుతున్నాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఓట్లు వేసిన ప్రజల జీవితాల్లో మాత్రం మార్పు రావడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జీవితాల్లో మార్పులు ఏమో గానీ, తెలంగాణ రాకముందు రోజులు మళ్లీ కనిపిస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో ఆయన బీఆర్ఎసస్ పార్టీ నూతన సంవత్సర డైరీని ఆవిష్కరించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ, రాష్ట్రం రెండు సంవత్సరాలుగా అభివ ృద్ధి వైపు కాకుండా తిరోగమనం వైపు ప్రయాణిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మిగతా..2లో

## రాష్ట్ర చరిత్ర తిరగరాసేలా విశాఖలో ఐటీ పరిశ్రమవృద్ధి



- సాగర తీరంలో కార్యకలాపాలకు సిద్ధమైన ఐటీ కంపెనీలు
- ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్, ఏరోస్పేస్ హబ్‌గా నిలిపేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం
- 2025లో సంక్షేమం, అభివ ృద్ధిలో సమతుల్యం

అమరావతి : కూటమి ప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టాక విశాఖ విశ్వనగరంగా ఎదుగుతోంది. సువర? అక్షరాలతో లిఖించేలా మరపురాని అధ్యాయాలు ఎన్నో ఊపిరి పోసుకున్నాయి. ప్రముఖ ఐటీ కంపెనీలు మిగతా..2లో

## ఎయిరిండియా పైలెట్ వద్ద మద్యం వాసన... కెనడాలో నిర్బంధించిన అధికారులు



- కెనడాలో మద్యం వాసనతో పట్టుబడ్డ ఎయిరిండియా పైలట్
- బ్రీత్ ఎనలైజర్ టెస్టులో విఫలం కావడంతో అదుపులోకి తీసుకున్న అధికారులు
- వాంకోవర్ నుంచి ఢిల్లీ రావాల్సిన విమానం గంటల తరబడి ఆలస్యం
- విచారణ పూర్తయ్యే వరకు పైలట్‌ను విధుల నుంచి తొలగించిన ఎయిరిండియా

ఢిల్లి : ఎయిరిండియాకు చెందిన ఓ పైలట్ కెనడాలో అధికారులకు పట్టుబడ్డాడు. అతని నుంచి మద్యం వాసన వస్తుండటంతో వాంకోవర్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన కారణంగా ఢిల్లీకి బయలుదేరాల్సిన విమానం గంటల తరబడి ఆలస్యమైంది. వివరాల్లోకి వెళితే, డిసెంబర్ 23న క్రిస్మస్ సమయంలో ఈ ఘటన జరిగింది. వాంకోవర్ నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన 186 విమాన పైలట్, విధులకు హాజరయ్యే ముందు అతడి వద్ద మద్యం వాసన వచ్చింది. దీన్ని గమనించిన ఎయిర్‌పోర్టు సిబ్బంది, వెంటనే కెనడా అధికారులకు సమాచారం అందించారు. మిగతా..2లో

### చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం



- తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌పై మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ఫైర్
- కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ విమర్శలు దుర్మార్గమైనవని వ్యాఖ్య
- కేసీఆర్‌కు నచ్చితే ఎంత, నచ్చకపోతే ఎంత అంటూ ఫైర్
- చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రంలో రామరాజ్యం మొదలైందన్న ఆనం
- ప్రతిపక్షాలు ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని ఆరోపణ

### కేసీఆర్ ను విమర్శించడం అంటే

# సూర్యుడిపై ఉమ్మేయడమే

## సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్

- సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు, అజ్ఞానంతో మాట్లాడుతున్నారని హరీశ్ రావు విమర్శ
- తెలంగాణ సాధించిన కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడం సంస్కారహీనమని ఫైర్
- కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారనడం పచ్చి అబద్ధమన్న హరీశ్
- గోదావరి జలాలను ఏపీకి దోచిపెట్టేందుకే రహస్య కమిటీ వేశారని ఆరోపణ
- పాలమూరు ప్రాజెక్టుకు అనుమతులు తేలేకపోయారని ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజం



హైదరాబాద్ : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సీఎం రేవంత్ తన నోటి నుంచి టీఎంసీల కొద్దీ అబద్ధాలు, క్యూసెక్కుల కొద్దీ అజ్ఞానాన్ని ప్రదర్శిస్తున్నారని, అబద్ధాలకు బ్రాండ్ అంబాసిడర్ ఆయనేనని ఘాటుగా విమర్శించారు. గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హరీశ్ రావు మాట్లాడుతూ..

### సంస్కరణల పథంలో

# అభివృద్ధి రథం

- ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ,
- భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు.
- రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు.

అమరావతి, జనవరి1 : గ్రామీణ ఆంధ్రప్రదేశ్ అభివ ృద్ధిని లక్ష్యంగా పెట్టుకుని కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని ఏపీ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. ప్రజలకు అమోదయోగ్యమైన సంస్కరణలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ మేరకు డిప్యూటీ సీఎం కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మిగతా..2లో



ఆకాంక్ష
శుక్రవారం- 02 - జనవరి - 2026

## మొదటి పేజి తరువాయి

# కేసీఆర్ ను విమర్శించడం అంటే సూర్యుడిపై ఉమ్మేయడమే: సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై హరీశ్ రావు కౌంటర్

నదీ జలాల పంపకాలు, ప్రాజెక్టులపై ముఖ్యమంత్రికి కనీస పరిజ్ఞానం లేదని ఎద్దేవా చేశారు. బచావత్, బ్రిజేష్ ట్రిబ్యునళ్ల మధ్య తేడా కూడా తెలియని వ్యక్తి సీఎంగా ఉండటం దురదృష్టకరమని అన్నారు. ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి నీళ్లు-నిజాలు కార్యక్రమంలో కేసీఆర్, హరీశ్ రావులపై తీవ్ర ఆరోపణలు చేయడం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. కేసీఆర్ తెలంగాణకు ఎంత మేలు చేశారో, కృష్ణా జలాల పునఃపంపిణీ సాధించి అంతే మేలు చేశారని, ఆయనను విమర్శించడం సూర్యుడిపై ఉమ్మేయడమేనని హరీశ్ రావు వ్యాఖ్యానించారు.

కేసీఆర్‌ను కసబ్‌తో పోల్చడమా?

సభకు వస్తే కేసీఆర్‌ను అవమానించబోమని చెబుతూనే, మరోవైపు ఆయనను ముంబై ఉగ్రవాది కసబ్‌తో పోల్చడం రేవంత్ రెడ్డి సంస్కారహీనతకు నిదర్శనమని హరీశ్ రావు మండిపడ్డారు. "ప్రాణాలకు తెగించి, కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ సాధించిన మహనీయుడు కేసీఆర్. అలాంటి వ్యక్తిని కసబ్‌తో పోల్చిన మీకు సంస్కారం, మర్యాద అనే పదాలకు అర్థం తెలుసా? మీకు తెలిసిందల్లా అనాగరిక భాష, అసభ్య పదజాలం, బూతు ప్రసంగాలే" అని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేసీఆర్‌ను, తనను ఉరితీయాలని, రాళ్లతో కొట్టాలని వ్యాఖ్యలు చేస్తూనే, మర్యాద పాటిస్తానని సుద్దులు చెప్పడం రేవంత్ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. "ఆవు తోలు కప్పుకున్న తోడేలు మీరు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు.

జలవివాదాలపై అబద్ధాల ప్రచారం

కృష్ణా జలాల్లో కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకున్నారని రేవంత్ రెడ్డి చెప్పడం సిగ్గుచేటని, అది పచ్చి అబద్ధమని హరీశ్ రావు కొట్టిపారేశారు. "కేసీఆర్ గారు 299 టీఎంసీలకు ఒప్పుకుంటే, రాష్ట్రం ఏర్పడిన 42 రోజుల్లోనే 811 టీఎంసీలను పునఃపంపిణీ చేయాలని కేంద్రానికి ఎందుకు లేఖ రాశారు? ఆనాడు మొత్తం నీటిలో 69 శాతం వాటా తెలంగాణకు దక్కాలని కేసీఆర్ డిమాండ్ చేసిన విషయం మీకు తెలియదా?" అని ప్రశ్నించారు. కేంద్రం స్పందించకపోతే సుప్రీంకోర్టుకు వెళ్లారని, బ్రిజేష్ ట్రైబ్యునల్ తుది తీర్పు వచ్చే వరకు 50:50 నిష్పత్తిలో నీటి పంపిణీ జరపాలని 28 లేఖలు రాసి, అపెక్స్ కౌన్సిల్ సమావేశాల్లో కేంద్రాన్ని నిలదీసిన ఘనత కేసీఆర్‌దని గుర్తు చేశారు. సెక్షన్ 3 ద్వారా కృష్ణా జలాల పునఃపంపిణీ చేస్తామని కేంద్రం హామీ ఇవ్వడంతోనే సుప్రీంకోర్టు నుంచి కేసు వెనక్కి తీసుకున్న నిజాన్ని ఎందుకు దాచిపెడుతున్నారని నిలదీశారు. ఈ మేరకు అపెక్స్ కౌన్సిల్ సమావేశపు మినిట్స్‌ను ప్రదర్శిస్తూ, వాటిని చదువుకోవాలని రేవంత్‌కు సవాల్ విసిరారు.

రహస్య కమిటీపై సూటి సమాధానమేది?

పోలవరం, నల్లమలసాగర్ విషయంలో తాను అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానం చెప్పకుండా, రేవంత్ రెడ్డి డొంకతిరుగుడు మాటలు మాట్లాడుతున్నారని హరీశ్ రావు ఆరోపించారు. "గోదావరి బేసిన్‌పై సుప్రీంకోర్టులో పోరాడుతామని చెబుతూనే, ఢిల్లీలో రహస్యంగా కమిటీ ఎందుకు వేశారు? ఆ విషయాన్ని ప్రజల నుంచి ఎందుకు దాచిపెట్టారు? కమిటీ వేయడమంటేనే ఆంధ్రప్రదేశ్ జలదోపిడికి తలుపులు బార్లా తెరవడం" అని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.

## AI ఒక పెద్ద అవకాశం'- స్కిల్ ది నేషన్

# ఏఐ ఛాలెంజ్‌ను ప్రారంభించిన ముర్ము

ఏఐ గణనీయంగా దోహదపడుతుంది. ప్రభుత్వ పాఠశాలల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకాన్ని ప్రోత్సహిస్తూ సాంకేతిక నాయకత్వం కోసం పిల్లలను సిద్ధం చేస్తోంది. ల్యాబ్‌లు, నమూనాల ద్వారా పిల్లలలో వినూత్న ఆలోచనలు, భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న నైపుణ్యాలను పెంపొందించేందుకు దోహదపడుతుంది."

**ద్రౌపది ముర్ము, రాష్ట్రపతి**

అభివృద్ధి చెందుతున్న సాంకేతిక పరిజ్ఞానాల ద్వారా విద్యార్థులు తమను తాము సిద్ధం చేసుకోవడం పట్ల రాష్ట్రపతి ముర్ము ఆనందం వ్యక్తం చేశారు. తమ జ్ఞానం, నైపుణ్యాలను సమాజానికి సేవ చేసేందుకు, సవాళ్లను పరిష్కరించడానికి ఇతరులకు సాధికారత కల్పించడానికి ఉపయోగించాలని కోరారు. ఈ సందర్భంగా లెర్నింగ్ మాడ్యూల్‌లను పూర్తి చేసిన పార్లమెంటు సభ్యులను కూడా ఆమె అభినందించారు. పార్లమెంట్ సభ్యుల నిరంతర అభ్యాసం ద్వారా వారి నాయకత్వంలో ప్రతిబింబిస్తాయని అన్నారు. భారత ఆర్థిక వ్యవస్థకు కీలక సాధనంగా ఏఐని అభివరి?ంచారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము. రాబోయే దశాబ్దంలో జీడీపీ, ఉపాధి, ఉత్పాదకతను పెంచడంలో ఇది ముఖ్యమైన పాత్ర పోషిస్తుందన్నారు. బలమైన జాతీయ ప్రతిభావంతులను తయారు చేయడంలో డేటా సైన్స్, ఇంజనీరింగ్, డేటా అనలిటిక్స్ వంటి నైపుణ్యాల ప్రాముఖ్యాన్ని ప్రస్తావించారు.సామాజిక, ఆర్థిక, సాంకేతిక అడ్డంకులను తగ్గించడానికి ని ఉపయోగించుకోవాలని రాష్ట్రపతి సూచించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాలను స్వీకరించడమే కాకుండా బాధ్యతాయుతమైన, సమ్మిళిత సాంకేతిక భవిష్యత్తును రూపొందించేలా ప్రభుత్వంతో పాటు సంస్థలు, పరిశ్రమ భాగస్వాములు, విద్యాసంస్థలు కృషి చేస్తున్నాయన్నారు. జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా దేశాన్ని సూపర్ పవర్‌గా, వికసిత్? భారత్?ను నిర్మించడానికి సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బలోపేతం చేస్తోందని చెప్పారు. దేశాన్ని ప్రపంచ లీడర్‌గా నిలబెట్టేందుకు ఇండియా మిషన్ అమలు చేస్తుందని వివరించారు.కొద్ది రోజుల క్రితం ఝూర?ండ్?లో పర్యటించిన రాష్ట్రపతి ముర్ము, గిరిజనుల అభివృద్ధికి చదువే సోపానమని ప్రజలు వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను అందుకోవడానికి విద్యావంతులు తోడ్పడాలన్నారు. గిరిజనుల సమ్మిళిత అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అంకితమైందని గుర్తు చేశారు. ఈ రోజుల్లో విద్యావంతులు నగరాలు, పట్టణాల్లో స్థిరపడి స్వగ్రామాలకు రావడానికి ఇష్టపడటం లేదని, వారంతా గ్రామాలకు వెళ్లి ప్రభుత్వ పథకాల ఫలాలను స్థానికులకు తెలియజెప్పాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం బిర్సా ముండా పేరిట ప్రారంభించిన సంక్షేమ పథకాలు గిరిజనులకే ఉద్దేశించినవి కావని, బడుగు వర్గాల వారికీ ఆ పథకాలతో లబ్ధి చేకూరుతుందని వెల్లడించారు.

## ఇరు దేశాల జైళ్లలో ఉన్నవారి జాబితాలను

# పంచుకున్న భారత్, పాకిస్థాన్

ఢిల్లీ : భారత్, పాకిస్థాన్ దేశాలు తమ ఆధీనంలో ఉన్న పౌర ఖైదీలు, మత్స్యకారుల జాబితాలను పరస్పరం మార్చుకున్నాయి. 2008లో కుదిరిన ద్వైపాక్షిక ఒప్పందం మేరకు దౌత్య మార్గాల ద్వారా ఈ వివరాలను పంచుకున్నాయి. ఈ ఒప్పందం ప్రకారం ప్రతి సంవత్సరం జనవరి 1, జులై 1 తేదీల్లో ఇరు దేశాలు ఖైదీల జాబితాలను మార్పిడి చేసుకుంటాయి. తాజా జాబితాల ప్రకారం, పాకిస్థాన్ చెరలో 257 మంది భారతీయులు, భారతీయులుగా పరిగణించబడుతున్న వారు ఉన్నారు. వారిలో 58 మంది పౌర ఖైదీలు కాగా, 199 మంది మత్స్యకారులు ఉన్నారు. అదే విధంగా భారత దేశం ఆధీనంలో 424 మంది పాకిస్థాన్ జాతీయులు లేదా పాకిస్థాన్ జాతీయులుగా పరిగణించబడుతున్న వారు ఉన్నారు. వీరిలో 391 మంది పౌర ఖైదీలు, 33 మంది మత్స్యకారులు ఉన్నారు. అంతేకాకుండా, భారత్, పాకిస్థాన్ దేశాలు తమ అణు స్థావరాల జాబితాను కూడా పరస్పరం పంచుకున్నాయి. ఒకరి అణు కేంద్రాలపై మరొకరు దాడి చేయకూడదనే ఒప్పందంలో భాగంగా ఇరు దేశాలు ఈ మేరకు వివరాలను మార్పిడి చేసుకున్నాయి. దౌత్య మార్గాల ద్వారా రెండు దేశాలు ఒకేసారి ఈ ప్రక్రియను పూర్తి చేశాయి. అణు స్థావరాల సమాచారం విషయానికి వస్తే, భారత్, పాకిస్థాన్ దేశాలు 1988 డిసెంబర్ 31న ఒక ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ ఒప్పందం 1991 జనవరి 27న అమలులోకి వచ్చింది. 1992 జనవరి 1 నుంచి ప్రతి సంవత్సరం అణు సమాచారాన్ని పంచుకుంటున్నాయి. ఈసారి జాబితాల మార్పిడి వరుసగా 35వ సారి జరిగింది.

## ఎయిరిండియా పైలెట్ వద్ద మద్యం వాసన...

# కెనడాలో నిర్బంధించిన అధికారులు

వారు సదరు పైలట్‌కు బ్రీత్ ఎనలైజర్ టెస్టు నిర్వహించగా, అందులో అతను విఫలమయ్యాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. ఈ ఘటనపై ఎయిరిండియా ఒక ప్రకటన విడుదల చేసింది. "డిసెంబర్ 23న వాంకోవర్-ఢిల్లీ విమానం 186) ఆలస్యమైంది. విమానం బయలుదేరడానికి ముందు, పైలట్ ఫిట్‌నెస్‌పై కెనడా అధికారులు ఆందోళన వ్యక్తం చేయడంతో అతడిని విమానం నుంచి దించేశాం. భద్రతా నిబంధనల ప్రకారం వెంటనే మరో పైలట్‌ను ఏర్పాటు చేశాం. ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం" అని తెలిపింది. స్థానిక అధికారుల విచారణకు పూర్తిగా సహకరిస్తున్నట్లు ఎయిరిండియా స్పష్టం చేసింది. విచారణ పూర్తయ్యేంత వరకు సదరు పైలట్‌ను ఫ్లయింగ్ డ్యూటీల నుంచి సస్పెండ్ చేసినట్లు వెల్లడించింది. నిబంధనల ఉల్లంఘనపై 'జీరో టాలరెన్స్' విధానాన్ని పాటిస్తామని, విచారణలో దోషిగా తేలితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించింది. ప్రయాణికుల భద్రతే తమకు అత్యంత ప్రాధాన్యమని సంస్థ పునరుద్ఘాటించింది.

## 2025లో ఏపీ ప్రస్థానంపై

# జాతీయ మీడియాలో ప్రత్యేక కథనం

ఈ మేరకు జాతీయ మీడియా సంస్థ ఐఏఎన్ఎస్ ఓ కథనం వెలువరించింది. దాదాపు పదేళ్ల క్రితం ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన అమరావతి పనులను, 2025 మే 2న ఆయన చేతుల మీదుగానే మళ్లీ ప్రారంభించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన కలల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వ సహకారంతో ముందుకు తీసుకెళ్తున్నారు. హైకోర్టు, శాసనసభ, సచివాలయం, హెచ్‌ఓడీ టవర్ల వంటి రూ. 56,000 కోట్ల విలువైన ప్రాజెక్టుల పనులు తిరిగి మొదలయ్యాయి. 2028 మార్చి నాటికి ఈ పనులు పూర్తిచేస్తామని సీఎం ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే క్రమంలో అమరావతిలో రెండో దశ భూ సమీకరణకు కూడా శ్రీకారం చుట్టారు. అమరావతిని అమెరికాలోని సిలికాన్ వ్యాలీ తరహాలో 'క్వాంటమ్ వ్యాలీ'గా అభివృద్ధి చేయాలనే ప్రణాళికలను ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రానికి పెట్టుబడుల ప్రవాహంలో విశాఖపట్నంలో గూగుల్ తన అతిపెద్ద డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడం ఒక మైలురాయిగా నిలిచింది.

## మొదటి పేజి తరువాయి

# సంస్కరణల పథంలో అభివృద్ధి రథం

ప్రజల సమస్యలకు పరిష్కారం చూపుతూ, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ, ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా కూటమి సర్కార్ పరిపాలన కొనసాగుతోందని స్పష్టం చేశారు. పల్లె పండగ 2.0 కార్యక్రమం ద్వారా గ్రామాల్లో రెట్టింపు అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు చేపట్టామని వివరించారు. మౌలిక వసతుల అభివృద్ధి, పరిశుభ్రత, హరిత కార్యక్రమాలు, తదితర అంశాలతో గ్రామీణ ప్రాంతాల్లో సమగ్ర మార్పు తీసుకురావడమే తమ ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఏపీలోని ఐదు జిల్లాల పరిధిలో 'అమరజీవి జలధారలు' కార్యక్రమం ద్వారా నీటి వనరుల సంరక్షణ, భూగర్భ జలాల పెంపు, సాగునీటి లభ్యత మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. దీని ద్వారా రైతులకు స్థిరమైన ప్రయోజనం చేకూరనుందని వెల్లడించారు. మారుమూల గిరిజన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా 'అడవి తల్లి బాట' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. గిరిజన ప్రాంతాలకు రహదారులు, మౌలిక సదుపాయాలు అందించడం ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపడేలా కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని చెప్పుకొచ్చారు. వన్యప్రాణి సంరక్షణలో భాగంగా



'హనుమాన్ ప్రాజెక్టు' ద్వారా అడవులు, జంతు సంపద రక్షణకు చర్యలు చేపట్టామని వెల్లడించారు. ముఖ్యంగా ఏనుగుల బెడదను నియంత్రించేందుకు కుంకీలు, ఏఐ సాంకేతికతను వినియోగిస్తున్నామని తెలిపారు. మానవ వన్యప్రాణి సంఘర్షణకు శాశ్వత పరిష్కారం దిశగా ముందడుగు వేస్తున్నామని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు. ఉద్యోగులకు పదోన్నతులు కల్పిస్తూ, ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా తమ పాలన కొనసాగుతోందని తెలిపారు. పరిపాలనా సంస్కరణలతో పాటు సంక్షేమం, అభివృద్ధి రెండింటికీ సమతుల్యత కల్పించడమే తమ ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని స్పష్టం చేశారు. 2025లో పవన్ కల్యాణ్‌కు కేటాయించిన శాఖలపై తనదైన ముద్ర స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ సహకారం, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం, పవన్ కల్యాణ్ కార్యాచరణతో ఏపీ అన్ని రంగాల్లో మంచి ఫలితాలు సాధిస్తుందని చెప్పుకొచ్చారు. గ్రామీణాభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా సాగుతున్న కూటమి ప్రభుత్వ పాలన రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కార్యాలయ అధికారులు పేర్కొన్నారు.

# రాష్ట్ర చరిత్ర తిరగరాసేలా విశాఖలో ఐటీ పరిశ్రమవృద్ధి

## మొదటి పేజి తరువాయి

సాగర తీరంలో కార్యకలాపాలకు సిద్ధమయ్యాయి. ప్రపంచమంతా విశాఖ వైపు చూసేలా రాష్ట్ర ప్రభుత్వంతో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు ఒప్పందం చేసుకుంది. 13 లక్షల కోట్ల పెట్టుబడుల ఒప్పందాలు : సీఐఐ ఆధ్వర్యంలో విశాఖ వేదికగా ఐదోసారి పెట్టుబడుల సదస్సు జరిగింది. సుమారు రూ.13లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ప్రపంచ రికార్డులు సృష్టిస్తూ ఆర్కే బీచ్ నుంచి భోగాపురం వరకు యోగాంధ్ర-2025 ఘనంగా జరిగింది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ముఖ్య అతిథులుగా హాజరై లక్షల మందితో యోగాసనాలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌ను డ్రోన్, ఏరోస్పేస్ హబ్‌గా నిలిపేలా కూటమి ప్రభుత్వం నిర?యం తీసుకుంది. జీఎంఆర్-మాన్సాస్ ఏవియేషన్ ఎడ్యుసిటీకి భీమిలి - భోగాపురం సమీపంలో శ్రీకారం చుట్టారు. ప్రపంచ, జాతీయ స్థాయి ఏరోస్పేస్ కంపెనీలు, విమాన శిక్షణ సంస్థలు (ఎఫ్‌టీవో) ఫ్లయింగ్ స్కూల్స్ వంటి వాటిని ఎడ్యు సిటీకి తీసుకొచ్చేలా ప్రణాళికలు చేస్తున్నారు. కొత్త ఐటీ పాలసీ తీసుకొచ్చిన ప్రభుత్వం : ఐటీ కొత్త పాలసీ తీసుకురావడంతోపాటు, ముందుగా వచ్చే కంపెనీలకు 99 పైసలకే ఎకరం ఇచ్చేలా ప్రభుత్వం నిర?యం తీసుకుంది. గతేడాది డిసెంబరులో కాగ్నిజెంట్ తన కార్యకలాపాలు ప్రారంభించింది. శాశ్వత క్యాంపస్‌కు భూమి పూజతోపాటు, హిల్-2లోని మహతి భవనంలో 800 మంది ఉద్యోగులతో భవనాన్ని ప్రారంభించింది. అదే రోజు మరో రూ.3,740 కోట్ల పెట్టుబడులతో 8 ఐటీ కంపెనీలకు శంకుస్థాపనలు జరిగాయి. టీసీఎస్ 2 వేల మందితో తాత్కాలికంగా కార్యకలాపాలు సాగించి, శాశ్వత భవనాలను హిల్-3లోని 21.76ఎకరాల్లో నిర్మించేందుకు ఒప్పందం చేసుకుంది. 12 వేల మందికి ఉపాధి కల్పించేలా రూ.1200 కోట్ల పెట్టుబడులతో యాక్సెంచర్ ముందుకు రాగా, ఇప్పటికే తాత్కాలిక కార్యకలాపాలు సాగిస్తున్న ఇన్ఫోసిస్ శాశ్వత క్యాంపస్‌కు భూమిని కోరింది. అమెజాన్ డెవలప్‌మెంట్ సెంటర్ మూడేళ్లలో రూ.వందకోట్ల పెట్టుబడితో 833 మంది ఉద్యోగాలు ఇచ్చేందుకు ప్రణాళిక రూపొందించింది. గూగుల్, రైడన్ సంయుక్తంగా 1 గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటు చేస్తున్నాయి. నెక్స్‌ట్రా బై ఎయిర్‌టెల్, అదానీ కొనెక్స్ వంటివి జాయింట్ వెంచర్స్‌గా ఉన్నాయి. ల్యాండ్ కేబుల్ సెంటర్‌కు భూమి పూజ చేసిన సిఫీతో మెటా జాయింట్ వెంచర్‌గా 550 మెగావాట్ల సామర్థ్యంతో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేయనుంది. ఒక గిగా వాట్ సామర్థ్యంతో డేటా సెంటర్ ఏర్పాటుకు రిలయన్స్, బ్రూక్ ఫీల్డ్ జాయింట్ వెంచర్‌గా ముందుకొచ్చాయి. అభివృద్ధిలోనే కాదు



సంక్షేమంలోనూ: కూటమి ప్రభుత్వం తల్లికి వందనం కింద రూ.10,090 కోట్లను ఖర్చుచేసింది. స్త్రీ శక్తి పథకం కింద 3.25 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది. దీనికి రూ.1,144 కోట్ల మేర ప్రభుత్వం వెచ్చించింది. దివ్యాంగులకు కూడా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది. అన్నదాత సుఖీభవ పథకం కింద 46 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ.6,310 కోట్లను జమ చేసింది. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 ఉచిత సిలిండర్లను మహిళలకు ఉచితంగా అందించేందుకు రూ.2,684 కోట్లు ఖర్చు చేసింది. ఇప్పటి వరకు దాదాపు 2 కోట్ల సిలిండర్ల పంపిణీ చేపట్టారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా పింఛన్ల పంపిణీకి ఏడాదికి రూ.50 వేల కోట్లను వెచ్చించింది. ఇలా కూటమి ప్రభుత్వం అభివృద్ధికి సంక్షేమానికి మధ్య సమతుల్యం పాటిస్తూ రాష్ట్ర ప్రగతే లక్ష్యంగా దూసుకెళ్తోంది.

# కేరళలో ఫిక్స్‌డ్ మ్యాచ్‌కు త్వరలో ముగింపు

## మొదటి పేజి తరువాయి

అందులో మేయర్‌తో పాటు డిప్యూటీ మేయర్‌గా ఎన్నికైన జి.ఎస్. ఆశా నాథ్‌ను కూడా ప్రధాని మోదీ అభినందించారు. 2026 సంవత్సర ఆరంభంలో, పండుగ వాతావరణంలో తిరువనంతపురం నగరంలో చరిత్ర సృష్టించారని కొనియారు. రాజేశ్ మేయర్‌గా, ఆశాజీ డిప్యూటీ మేయర్‌గా ప్రమాణ స్వీకారం చేయడం ఎంతో ఆనందాన్ని కలిగించిందని మోదీ తెలిపారు.

**పద్మనాభ స్వామి ఆశీస్సులతో!**

తిరువనంతపురం నగరానికి ప్రత్యేక స్థానం ఉందని ప్రధాని గుర్తుచేశారు. ప్రతిమలయాళీ హృదయంలో గర్వస్థానాన్ని కలిగిన నగరమని అన్నారు. శ్రీ పద్మనాభస్వామి ఆశీస్సులతో, కేరళ రాజధానిగా, ఆలోచనాపరులు, సామాజిక సంస్కర్తలు, కళాకారులు, కవులు, సంగీతకారులు, సాంస్కృతిక మహనీయులను అందించిన నగరంగా వరి?ంచారు. అలాంటి నగరం బీజేపీకి ఆశీర్వాదం ఇవ్వడం ఎంతో వినయాన్ని కలిగిస్తోందని మోదీ పేర్కొన్నారు.

**'వికసిత తిరువనంతపురం'కు ప్రజల మద్దతు**

ఎన్నికల ప్రచార సమయంలో బీజేపీ ప్రతిపాదించిన వికసిత తిరువనంతపురం విధానం నగర ప్రజల్లో విశ్వాసాన్ని కలిగించిందని ప్రధాని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, దేశంలోని పలు రాష్ట్రాల్లో పట్టణాభివృద్ధికి చేసిన ప్రయత్నాలు ప్రజలకు నమ్మకం కలిగించాయని చెప్పారు. అందుకే



అన్ని వర్గాల ప్రజలు బీజేపీకి మద్దతుగా నిలిచారని వెల్లడించారు.

**ఎల్‌డీఎఫ్ యూడీఎఫ్‌పై తీవ్ర విమర్శలు**

దశాబ్దాలుగా కేరళ రాజకీయాలను ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ కూటములే ఏలుతున్నాయని, వారి పాలనలో అవినీతి, హింసా సంస్కృతి పెరిగిందని ఆరోపించారు. ప్రతికూల పరిస్థితులు, శత్రుత్వం, హింస ఉన్నప్పటికీ బీజేపీ కార్యకర్తలు ధైర్యంగా ప్రజల సమస్యలను లేవనెత్తారని తెలిపారు. దేశం ముందు అన్న సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లారని చెప్పారు. ఆ పోరాటంలో కోల్పోయిన కార్యకర్తల ఆశీస్సులు రాజేశ్?పై ఉన్నాయని నమ్ముతున్నట్లు మోదీ తెలిపారు.

**ఫిక్స్‌డ్ మ్యాచ్‌కు ముగింపు సమీపంలో ఉంది: మోదీ**

కేరళలో ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ మధ్య 'ఫిక్స్‌డ్ మ్యాచ్' నడుస్తోందని ప్రధాని ఆరోపించారు. ఢిల్లీలో మిత్రులుగా, కేరళలో ప్రత్యర్థులుగా నటించే ఈ రెండు కూటముల రాజకీయాలకు ప్రజలు విసిగిపోయారని అన్నారు. అందుకే ఆ ఫిక్స్‌డ్ మ్యాచ్‌కు త్వరలో తెరపడనుందని జోస్యం చెప్పారు. యువత, మహిళలు కొత్త రాజకీయ ప్రత్యామ్నాయాన్ని కోరుకుంటున్నారని తెలిపారు. జాతీయవాదంతో కూడిన అభివృద్ధి, అవినీతి లేని పాలన, తృప్తిపరిచే విధానాలకు దూరమైన పరిపాలన కోరుకుంటున్నారని అన్నారు.

**బీజేపీకి దిశానిర్దేశక మైలురాయి**

డిసెంబర్ 26వ తేదీన జరిగిన మేయర్ ఎన్నికల్లో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, కొడుంగనూరు వార్డు కౌన్సిలర్ వీ.వి. రాజేశ్ 51 ఓట్లతో విజయం సాధించారు. బీజేపీకి చెందిన 50 మంది కౌన్సిలర్లు, ఒక స్వతంత్ర కౌన్సిలర్ మద్దతుతో ఆయన మేయర్‌గా ఎన్నికయ్యారు. యూడీఎఫ్ అభ్యర్థి కేఎస్ సబరీనాథన్‌కు 17 ఓట్లు, ఎల్‌డీఎఫ్ అభ్యర్థి ఆర్పీ శివాజీకి 29 ఓట్లు వచ్చాయి. అదే రోజు జీఎస్ ఆశా నాథ్ డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారు. ఈ విజయం కేరళ పట్టణ రాజకీయాల్లో బీజేపీకి దిశానిర్దేశక మైలురాయిగా మారిందని చెప్పాలి. తిరువనంతపురం విజయాన్ని ఇప్పటికే కేరళ రాజకీయాల్లో ఒక కీలక మలుపుగా అభివరి?ంచారు మోదీ. అదుతే విజయాన్ని సాధించినందుకు ఆయన కేరళ బీజేపీ కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. బీజేపీ కార్యకర్తలే పార్టీకి బలం అని, వారందరి పట్ల తాను గర్వపడుతున్నానని అన్నారు. కేరళ అభివృద్ధి ఆకాంక్షలను బీజేపీ మాత్రమే నెరవేర్చగలదని ప్రజలు విశ్వసించారని చెప్పారు. అందుకే బీజేపీ నగర అభివృద్ధికి కృషి చేస్తుందని, ప్రజల జీవన సౌలభ్యాన్ని మరింత పెంచుతుందని అన్నారు.

# చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు... కేసీఆర్ విమర్శలు దుర్మార్గం

## మొదటి పేజి తరువాయి

హైదరాబాద్ : తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఆంధ్రప్రదేశ్ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంపై కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు బాధ కలిగించాయని, అవి దుర్మార్గమైనవని మండిపడ్డారు. గురువారం నెల్లూరులో మీడియాతో మాట్లాడిన ఆయన, కేసీఆర్ వ్యాఖ్యలకు ఘాటుగా బదులిచ్చారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ఒక రాజనీతిజ్ఞుడు అని ప్రపంచమంతా కీర్తిస్తోంది. అలాంటిది... కేసీఆర్‌కు నచ్చితే ఎంత? నచ్చకపోతే ఎంత?" అంటూ ఆనం మండిపడ్డారు. రాష్ట్రంలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ నేతృత్వంలో సుపరిపాలన అందిస్తున్నామని, దీన్ని ఎవరూ అడ్డుకోలేరని స్పష్టం చేశారు. ప్రతిపక్షాలు నిస్సిగ్గుగా ప్రభుత్వంపై బురద జల్లుతున్నాయని, కొందరు నాయకులు సోషల్ మీడియా ద్వారా దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో రామరాజ్యం ప్రారంభమైందని అన్నారు. తన నాలుగున్నర దశాబ్దాల రాజకీయ జీవితంలో ఇంతటి సుపరిపాలన చూడలేదని, కొత్త సంవత్సరంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

**కేసీఆర్ ఏమన్నారంటే...!**

ఇటీవల బీఆర్ఎస్ నేతలతో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన కేసీఆర్, తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూనే.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుపై సంచలన ఆరోపణలు చేశారు. ముఖ్యంగా, పెట్టుబడుల ఆకర్షణ కోసం నిర్వహించే సదస్సులు, చేసుకునే అవగాహన ఒప్పందాల (ఎంఓయూ) విషయంలో చంద్రబాబు అనుసరించిన వైఖరిని ఆయన తీవ్రంగా తప్పుబట్టారు. "రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు బిజినెస్ మీట్‌లు పెట్టడం, ఎంఓయూలు చేసుకోవడం సహజం. కానీ, గ్లోబల్ సమ్మిట్ పేరుతో దీనికి అనవసరమైన హైప్ క్రియేట్ చేయడం దేనికి? ఈ హైప్ కల్చర్‌కు ఆద్యుడు చంద్రబాబే కదా?" అని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, విభజన తర్వాత ఏపీ సీఎంగా చంద్రబాబు ఉన్నప్పుడు కుదిరిన ఒప్పందాలపై కేసీఆర్ ఘాటుగా స్పందించారు. "చంద్రబాబు చెప్పిన లెక్కల ప్రకారం చూస్తే, ఈపాటికి ఆంధ్రప్రదేశ్‌కు రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రావాలి. కానీ కనీసం రూ.10 వేల కోట్లు కూడా



రాలేదు" అని ఎద్దేవా చేశారు. ఈ క్రమంలోనే విశాఖలో జరిగిన ఓ పారిశ్రామిక సదస్సు గురించి కేసీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. "చంద్రబాబు తొలిసారి సీఎంగా ఉన్నప్పుడు విశాఖలో జరిగిన సదస్సులో ఎంఓయూలపై ఎవరు సంతకాలు పెట్టారో తెలుసా? వంట మనుషులు! స్టార్ హోటళ్లలో పనిచేసే వంటవాళ్లు, సప్లై చేసేవాళ్లతో సంతకాలు పెట్టించారు" అంటూ వ్యాఖ్యానించారు. లక్షల కోట్ల రూపాయల పెట్టుబడుల హామీలు ఇచ్చి, కనీస పెట్టుబడులు కూడా రాబట్టలేకపోయారని విమర్శించారు.

# సంవత్సరం మారితే చాలదు.. భవిష్యత్తుకు బాసట మారాలి

క్యాలెండర్ పేజీ మారితేనే జీవితం మారిపోదు. సమస్యలు, సవాళ్లు, అసమానతలు అలాగే నిలిచిపోతాయి. తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఈ వాస్తవాన్ని మరింత స్పష్టంగా చూపిస్తోంది.

సంవత్సరం మారితే చాలదు.. భవిష్యత్తుకు బాసట మారాలి

కొత్త సంవత్సరం వస్తోందంటే మన కళ్ల ముందు ముందుగా మెదిలేది రంగుల బాణసంచాలు, మెరుస్తున్న కాంతులు, గోడలపై కొత్త క్యాలెండర్లు. అవన్నీ క్షణిక ఆనందం ఇస్తాయి. కానీ నిజంగా మారాల్సింది అవి కాదు. మారాల్సింది మన బతుకులు, మన వ్యవస్థలు, మన ఆలోచనలు. ప్రతి డిసెంబర్ 31 రాత్రి ప్రపంచం ఒక ఉన్మాదంలో మునిగిపోతుంది. సంబరాల మధ్య 'కొత్త సంవత్సరం వచ్చింది' అనే భావనను మనం బలంగా నమ్ముతాం.

మై డియర్! విష్ యు హ్యాపీ కుప్పిగంతుల న్యూ ఇయర్!!

కానీ క్యాలెండర్ పేజీ మారితేనే జీవితం మారిపోదు. సమస్యలు, సవాళ్లు, అసమానతలు అలాగే నిలిచిపోతాయి. తెలుగు రాష్ట్రాల పరిస్థితి ఈ వాస్తవాన్ని మరింత స్పష్టంగా చూపిస్తోంది. అప్పుల భారంతో అలసిపోయిన రైతు కుటుంబాలకు కొత్త సంవత్సరం వేడుకలు కాదు, నిత్య జీవన పోరాటమే ముఖ్యం. ఇదే సమయంలో ఆ శ్రమను లాభాలుగా మార్చుకునే వర్గం సంబరాల్లో మునిగిపోతోంది. ఒకే ఆకాశం, ఒకే సూర్యుడు ఉన్నాడ శ్రమించే చేతులకు కన్నీటి రాత్రులు, లాభాల వర్గానికి ఉత్సవాలు. ఈ విరోధాభాసమే సమాజాన్ని నిశ్శబ్దంగా విభజిస్తోంది.

నూతన ఒరవడికి నాంది!

తాత్కాలిక మత్తే అందలమైతే..

ప్రజాస్వామ్యానికి పునాది అయిన గ్రామపంచాయతీ ఎన్నికలు వాయిదాల మీద వాయిదాల తర్వాత జరిగాయి. కానీ ఎన్నికలు జరిగాయన్న ఒక్క కారణంతోనే ప్రజల సమస్యలు పరిష్కారమైతే, అది ప్రజాస్వామ్యం అవుతుందా? పాలన మారినా పాలసీలు మారకపోతే, ప్రజలకు దక్కేది నిరాశే. అసలు సమస్యలను మరల్చేందుకు సినిమాలు, పైరవీలు, ఆర్భాటాలు పెరుగుతున్నాయి. సామాన్యుడికి శాశ్వత పరిష్కారం కాదు, కేవలం తాత్కాలిక మత్తే అందుతోంది. మరోవైపు వరుస బస్సు ప్రమాదాలు, దాడులు, ప్రాణ నష్టాలు రవాణా వ్యవస్థ భద్రతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతున్నాయి.

కాల గగనంలో నూతనోదయ క్రాంతి..!

పరిష్కారం లేని సామాజిక సమస్యలు

సామాజిక సమస్యలు కూడా తగ్గడం లేదు. బీసీ రిజర్వేషన్ల అమలుకోసం సాగిన పోరాటంలో ఒక అమరుడు ప్రాణాలు కోల్పోయాడు. డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలు పట్టణాల నుంచి పల్లెల వరకు విస్తరిస్తున్నాయి. ఉపాధి అవకాశాలు, దిశానిర్దేశం లేక నిరాశలో ఉన్న యువత వీటి వలలో చిక్కుతోంది. మానవ విలువలు క్షీణిస్తున్నాయి. హత్యలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు రోజువారీ వార్తలుగా మారాయి. మహిళలకు భద్రత ప్రశ్నార్థకమైంది. విద్య, వైద్యం పూర్తిగా ప్రైవేటుపరం కావడంతో పేదలకు అందని దూరంగా మారాయి. కార్మికులకు కనీస వేతనం, ఉద్యోగ భద్రత లభించడం లేదు.

2026లోనైనా మార్పును స్వీకరించు...

కేక్ కోయగానే కష్టాలన్నీ కరిగిపోవు

క్యాలెండర్‌పై అంకె మారగానే కాలం మారిపోయిందని భ్రమపడటం అమాయకత్వమే. అర్ధరాత్రి కేక్ కోయగానే కష్టాలన్నీ కరిగిపోవు; బాణసంచా వెలుగులు నిండగానే పేదరికం చీకట్లు తొలగిపోవు. ఆకాశం నుంచి అద్భుతాలు జరగవు. అట్టడుగు వర్గాల బతుకుల్లో మార్పు రావాలంటే అధికార యంత్రాంగం ఆలోచనా విధానం మారాలి. సామాన్యుడి కన్నీటి చుక్కకు విలువనిచ్చే వ్యవస్థ కావాలి. శ్రమను దోచుకునే శక్తుల కంటే, శ్రమించే చేతులకు గౌరవం దక్కే రోజే నిజమైన నూతన సంవత్సరం.

# సంపాదకీయం

## కొత్త సంవత్సరమూ పాత ఆలోచనలూ

ఇవాళే కొత్త సంవత్సరం వచ్చింది. అర్ధరాత్రి నుంచే శుభాకాంక్షల మెసేజీలు వెల్లువెత్తాయి. కొత్త సంవత్సరపు తొలిపొద్దు పొడవగానే నా జీవితంలో క్రాంతి రావాలని, నా ఆలోచనలు మారాకు వేసి, మరిన్ని మార్పులకు స్వాగతం పలకాలనీ వారంతా అభిలషించారు. తెల్లవారింది. పాత సంవత్సరంలో ఆఖరి రోజున చేసినట్లుగానే ఓ గ్లాసు గోరువెచ్చని నీటిలో ఓ చెంచా తేనె, చిటికెడు దాల్చిన చెక్క పొడి, పసుపు, మెంతులు వేసుకుని తాగాను. అచ్చం నిన్నటిలాగే హార్లిక్స్ సేవనం, మార్నింగ్ వాక్, కాస్త స్ట్రెచింగ్ ఎక్సర్‌సైజులు, స్నానం, అల్పాహారం, పడక్కుర్చీలో నడుం వాల్చి, లోకపు తీరు గురించి ఆలోచనలో పడడం... అంతా సేమ్ టు సేమ్! మార్పెక్కడుంది? క్యాలెండరులో మరో పేజీ చిరిగింది అనేవారు పాతకాలపు కథల్లో. ఈ రోజుల్లో గోడలకు క్యాలెండర్లు లేవు. సెల్‌ఫోన్‌లోనే డేటు చూస్తాం. అది తనంతట తనే మార్చేసుకుంటుంది. చించే, ఆలోచించే పని మనకు పెట్టదు. మరి పెనుమార్పు వచ్చేస్తుందని ఆకాంక్షించిన నా బంధుమిత్రుల మాటేమిటి? ఇంతకీ ఈ మార్పు వున్నట్టా? మరి లేనట్టా? ప్రబంధ నాయిక నడుముకు వచ్చిన సమస్యే మనకూ వచ్చినట్లుగా వుంది. గ్రీకు తత్త్వవేత్త హెరాక్లిటస్ అంటాడు 'ఒకే నదిలో రెండుసార్లు కాలు పెట్టలేవు' అని. అంటే మొదటిసారి కాలు పెట్టి, బయటకు తీసి, మళ్లీ పెట్టే లోపున పాత నీరు వెళ్లిపోతుంది. కొత్త నీరు వచ్చేస్తుందని అర్థం. చూడడానికి పాత నీరులాగే అనిపిస్తుంది కానీ, నిజానికి అది కొత్త నీరు. దానికీ, దీనికీ లింకు ఉంది కానీ, దేని అస్తిత్వం దానిదే. రెండూ ఒకలాంటివి కావు. 194060ల మధ్య కాలంలో పుట్టిన వారికున్న అడ్వాంటేజీ ఏమిటంటే... వాళ్లు కనీసం ఆరు వేర్వేరు దశాబ్దాలు, రెండు వేర్వేరు శతాబ్దాలు, రెండు వేర్వేరు సహస్రాబ్దాలను చూశారు. కాలచక్రపు తానులో ఈ ఆరు దశాబ్దాల కాలాన్ని ఒక కట్‌పీస్‌గా తీసి చూస్తే దీనిలో ఉన్నంత వర్ణ వైవిధ్యం తక్కిన ఏ ఆరు దశాబ్దాల కట్‌పీస్‌లోనూ కనబడదు. ఏం మార్పు! ఏం మార్పు!! పక్కూరికి ఫోన్ చేసినా, గొంతు చించుకోవలసిన కాలం నుంచి, సప్త సముద్రాల అవతల ఉన్నవారిని కూడా వాట్సాప్ దివ్యదృష్టితో చూసి, పలకరించగలిగే సౌకర్యాన్ని సామాన్యుడికి కల్పించిన కాలమిది. 'సినిమా చూడడమంటే థియేటర్‌కు వెళ్లాలి, తెరపై బొమ్మ పడాలి. రీల్ కట్ అయితే ఉస్సూరుస్సూరనాలి' అనే స్టేజీ నుంచి అరచేతిలో అంజనం వేసినంత సులభంగా సెల్‌ఫోన్‌లో సినిమాలు చూసేస్తున్న కాలమిది. వినైల్ గ్రామ్‌ఫోన్ రికార్డుల నుంచి ఆన్‌లైన్ సంగీతం వరకు ఉత్తరాలు రాయడం దగ్గర్నుంచి, ఈమెయిల్, వాట్సాప్‌ల వరకూ రేడియోలో క్రికెట్ మ్యాచ్ వ్యాఖ్యానాన్ని వినడం నుంచి 3఑, ఎఐ టీవీల్లో ఆటను కళ్లారా చూడడం వరకు. అంతేనా, వీడియో క్యాసెట్‌ల నుంచి ఓటీటీలో చిత్రాలు చూడడం వరకు పంచ్ కార్డులు, ఫ్లాపీ డిస్క్‌లను ఉపయోగించడం నుంచి గిగాబైట్, మెగాబైట్‌లతో స్మార్ట్‌ఫోన్‌ల వరకు సైకిళ్ల నుంచి మోటారు సైకిళ్లు, పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ కార్ల వరకు సామాన్యులూ ఎదిగారు. ఒకప్పటి ప్రాణాంతకమైన అంటు రోగాలు ఇప్పుడు అదుపులోకి వచ్చేశాయి. మార్పులో ఇదొక పార్శ్వమైతే, మరొక పార్శ్వం కూడా వుంది. అది తను తినడానికి ముందు మనిషి ఇతరుల ఆకలి గురించి ఆలోచించిన కాలం, ఇరుకిళ్లలో ఉంటూనే ఉమ్మడి కుటుంబాన్ని నిలబెట్టాలని తాపత్రయపడిన కాలం, డిగ్రీలతోనే పాండిత్యాన్ని, జీతంతోనే మనిషి విలువను కొలవని కాలం, గూగులమ్మ లేకుండానే జ్ఞానాన్ని సంపాదించిన కాలం, క్యాలిక్యులేటర్ లేకుండా లెక్కలు చేయగలిగిన కాలం, మొబైల్ చూడకుండా ఫోన్ నెంబర్లు గుర్తు పెట్టుకున్న కాలం, జీపీఎస్ లేకుండా గమ్యాలకు చేరిన కాలం, రీల్స్ ద్వారా కాకుండా మనుషుల ముఖతః జోకులు విన్న కాలం, ఏసీలు లేకుండా ఫ్యాన్లతోనూ, చెట్లనీడన కాలక్షేపం చేసిన కాలం, మినరల్ వాటర్, విటమిన్ సప్లిమెంట్లు అవసరం పడని కాలం, స్విగ్గీవాడు సమయానికి చేరకపోతే ముద్దకు నోచుకోలేమని భయపడని కాలం, ఆరేళ్ల వరకు బడి భయం లేకుండా, బాల్యమంటే ఆటలాడుకోవడమే అని నమ్మిన కాలం, రోగమొస్తే కార్పొరేట్ ఆసుపత్రులకు వెళ్లి జేబులు గుల్ల చేసుకోవలసి వస్తుందని భయపడని కాలం, వ్యాయామానికి ప్రత్యేకంగా జిమ్‌లకు వెళ్లవలసిన అవసరం పడని, ఒళ్లు తగ్గడానికి ఇంటర్మిటెంట్ ఫాస్టింగ్‌ల అగత్యం పడని కాలం! ఇలా చెప్తూపోతే... పాత తరం వాళ్లు ఔనౌనంటూ తల ఊపుతారు, కొత్తతరం వాళ్లు విసుక్కుంటారు. ఏ తరానికి ఆ తరం తమది మరే ఇతర తరంతోనూ పోల్చడానికి వీల్లేని ప్రత్యేకమైన తరం అనుకుంటుంది. షేక్స్‌పియర్ చెప్పినట్లుగా, అసలు సమస్య అక్కడే ఉంది! ప్రతి తరం ఒకే రకమైన బలహీనతతో బాధపడుతుంది. తాము మెచ్చిన ఘంటసాల లేదా బాలూ పాట తర్వాత వచ్చిన సినిమా పాటలన్నీ భ్రష్టుపట్టిపోయాయని, తాము మెచ్చిన యద్దనపూడి లేదా యండమూరి తర్వాత వచ్చిన సాహిత్యమంతా చదవనక్కరలేని చెత్త అనీ, తామభిమానించిన రాజకీయ నాయకుల తర్వాత వచ్చిన వారందరూ చేతకాని వారనీ ఇలా! మనసెప్పుడూ... అవే పాత 'మంచి' రోజుల కోసం, పాత 'శ్రావ్యమైన' పాటల కోసం, పాత 'ప్రయోజనకరమైన' సాహిత్యం కోసం, పాత 'రుచికరమైన' వంటకాల కోసం వెంపర్లాడుతుంది, ఆరాటపడుతుంది. తప్పనిసరి పరిస్థితుల్లో కొత్తకి మారాల్సి వచ్చినప్పుడు కూడా పాతది కంటిన్యూ అయితే బాగున్ననిపిస్తుంది. సెల్‌ఫోన్‌లో యాప్ తనను అప్‌డేట్ చేసుకోమన్నప్పుడు, లాప్‌టాప్ కొత్త వెర్షన్ డౌన్‌లోడ్ చేసుకోమని, లేకపోతే అడుగు ముందుకు పడనివ్వనని మొరాయిస్తున్నప్పుడు చికాకేస్తుంది. ఎందుకంటే కొత్త ఫార్మాట్ అనగానే పాత ఐకాన్లన్నీ ఎడమ నుంచి కుడికీ, కుడి నుంచి ఎడమకూ, పై నుంచి కిందకూ, కింది నుంచి పైకి మారడమే కాదు రంగులూ, పేర్లూ కూడా మార్చేసుకుంటాయి. చచ్చీచెడి దీనికి అలవాటయ్యే లోపున లేటెస్ట్ వెర్షన్ డౌన్‌లోడ్ చేసుకోమనే

# ద్రంగా వెళ్లొస్తాం!





భారతదేశం గగన్‌యాన్ యాత్రకు సమాయత్తమవుతోంది. 2027లో చేపట్టే ఈ మానవ సహిత అంతరిక్ష యాత్రలో వ్యోమగాములను కక్ష్యలోకి పంపనుంది. తొలి భారతీయ వ్యోమగామి రాకేశ్ శర్మ 1984లో సోవియట్ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి దూసుకెళ్లారు. తరవాత నాలుగు దశాబ్దాలు గడిచిపోయాయి. ఇప్పుడు అమెరికా, రష్యా, ఫ్రాన్స్‌ల సహకారంతో సొంతంగా భారతీయులను అంతరిక్షంలోకి పంపడానికి మన అంతరిక్ష పరిశోధన సంస్థ- ఇస్రో సిద్ధమవుతోంది. గగన్‌యాన్ కోసం వ్యోమగాముల ఎంపికలో భాగంగా ఇస్రోతో కలిసి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోస్పేస్ మెడిసిన్ పలువురు పైలట్లను పరీక్షించింది. ఎంపికైన నలుగురు వ్యోమగాముల్లో గ్రూప్ కెప్టెన్ ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ ఒకరు. వ్యోమగాములను సమీప భూకక్ష్యలోకి పంపి, యాత్ర ముగిసిన తరవాత వారిని క్షేమంగా సముద్రంలో దింపడం గగన్‌యాన్ మిషన్ ఉద్దేశం. ఈ యాత్రలో పాలుపంచుకోబోతున్న నాయర్‌తో 'ఈటీవీ భారత్' ప్రతినిధి సురభి గుప్తా ముఖాముఖి...

### అంతరిక్షంలో ప్రవేశించగానే మీరు చేపట్టే సంక్లిష్ట బాధ్యత ఏంటి? దానికి ఎలా సిద్ధమయ్యారు ?

సమీప భూకక్ష్యలో గురుత్వాకర్షణ శక్తి దాదాపు ఉండదనే చెప్పాలి. ఆ భార రహిత స్థితిలో మనల్ని మనం నిభాయించుకుంటూ పనులు చేయడం ఒక సవాలే. అది శారీరకంగా కష్టమైన పని అనిపించవచ్చు కానీ, నా వరకు నేను దాన్ని శారీరకంగా కన్నా మానసికంగా క్లిష్టమైన బాధ్యతగా పరిగణిస్తాను. అదే సమయంలో శారీరక పటిమ, రోదసిలో వైద్యపరమైన మద్దతు కూడా కీలకమే. వాటి సాయంతో అంతరిక్షంలో తేలిగ్గా ఇమిడిపోయి సమర్థంగా పనులు చేయగలుగుతాం. అంతరిక్షంలో మన సిబ్బంది భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తామని ఇస్రో చెబుతోంది. ఆ విషయంలో మీరు ప్రత్యేక శిక్షణ పొందుతున్నారా? భద్రతాపరమైన శిక్షణ ఓ నిరంతర ప్రక్రియ. సిబ్బంది క్షేమంగా అంతరిక్షంలోకి వెళ్లి తమ కార్యక్రమాలను నిర్వహించి సురక్షితంగా భూమి మీదికి తిరిగి రావడానికి అన్నిరకాల జాగ్రత్తలూ తీసుకుంటున్నారు. సిబ్బంది భద్రత అన్నింటికన్నా ముఖ్యమని ఇస్రో ఛైర్మన్ ఇంతకుముందే స్పష్టం చేశారు. ఎంపికైన వ్యోమగాములకు ఇచ్చే శిక్షణ కార్యక్రమంలో కూడా ప్రతి దశలో అదే స్ఫూర్తి కనిపిస్తుంటుంది.

గగన్‌యాన్ కోసం శిక్షణ పొందేటప్పుడు మీకు ఇది చాలా కఠినంగా ఉందని ఎప్పుడైనా అనిపించిందా ?

శిక్షణలో ఫలానా అంశం లేదా ఫలానా భాగం కఠినంగా అనిపించిందని ప్రత్యేకంగా చెప్పలేను. అలాంటి భావన ఎప్పుడూ కలగలేదు. శిక్షణ కార్యక్రమంలో ప్రతి అంశాన్నీ ఎంతో జాగ్రత్తగా, దూరదృష్టితో రూపొందిస్తారు. శారీరక శిక్షణ మొదలుకుని వైద్య పరీక్షలు, సిద్ధాంత పాఠాలు, సందర్శన యాత్రల వరకు ప్రతిదీ ఆసక్తికరంగా, ఆహ్లాదకరంగా సాగింది.

మీరు ఫైటర్ పైలట్‌గా, టెస్ట్ పైలట్‌గా, ఫ్లైట్ శిక్షకుడిగా రాణించారు. మీ ఈ అనుభవం గగన్‌యాన్ యాత్రకు ఏ విధంగా ఉపయోగపడుతోంది

నా అనుభవం గగన్‌యాన్ యాత్రకు నన్ను మెరుగ్గా సంసిద్ధుణ్ని చేసింది. ఒక కొత్త వ్యోమనౌకను కక్ష్యలో ప్రవేశపెట్టేటప్పుడు దాన్ని మొదటి నుంచి చివరి వరకు చక్కగా నడిపి, మధ్యలో ఎలాంటి అవాంతరమైనా లేదా అత్యవసర స్థితి వంటివేమైనా ఎదురైనా సమర్థంగా నిభాయించుకోగలగాలి. టెస్ట్ పైలట్‌కు ఈ విషయంలో మంచి అనుభవం ఉంటుంది. అదే సమయంలో ఫైటర్ జెట్‌ను నడపడం వ్యోమనౌకను నడపడం ఒక్కటి కాదని గుర్తుంచుకోవాలి. ఈ తేడాను మేం గమనించి వ్యోమనౌకను సమర్థంగా నడపడానికి వీలుగా ఇస్రో మాకు అవసరమైన రీతిలో శిక్షణ ఏర్పాట్లు చేసింది. రష్యాతోపాటు భారతదేశంలోనూ సమగ్ర శిక్షణ ఇచ్చింది. అమెరికా, జపాన్, ఐరోపా అంతరిక్ష సంస్థల ఛత్రంలోనూ శిక్షణ పొందే ఏర్పాటు చేసింది. మా శిక్షణ ఇప్పటికీ కొనసాగుతోంది. అంతరిక్షంలో మానవ కండరాలు కృశిస్తాయనీ, పోషకాలు అందవనీ అంటారు. దీన్ని ఎలా అధిగమిస్తున్నారు ? శారీరక శిక్షణ మొదలుకుని మానవ సన్నద్ధత, పోషక విలువలు సమకూర్చడం వరకు అన్నీ శాస్త్రీయంగా సాగిపోతున్నాయి. యాత్రలో ఆద్యంతం సమర్థంగా కార్యకలాపాలు సాగించేలా అన్నిరకాల జాగ్రత్తలు తీసుకుంటున్నాం. సిబ్బంది ఆరోగ్య సంరక్షణకు వివిధ ప్రోటోకాల్స్‌ను అమలు చేస్తున్నారు. అంతరిక్షంలోకి దూసుకెళ్లాలని కలలు కనే యువ భారతీయులకు మీరిచ్చే సూచనలు ఏంటి అనే మహత్తర దేశం పట్ల నమ్మకం ఉంచి, ఎవరి వ్యక్తిగత ధర్మాన్ని వారు పకడ్బందీగా ఆచరించాలని మాత్రమే చెప్పగలను. మనకు ఎప్పుడు ఏది లభించాలో అప్పుడు అది కచ్చితంగా మన చేతికొస్తుంది. వ్యోమగామి మనస్తత్వంతో ఆ నమ్మకం, ఆత్మవిశ్వాసం, లక్ష్య శుద్ధి ప్రోది చేసుకుంటాయి. అలాంటి మనఃస్థితిని మన యువతరమూ అలవర్చుకోవాలి. భారత వాయుసేనలో 1998లో చేరిన ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్ సుఖోయ్-30 ఎంకెఐ, మిగ్-21, ఆంటొనొవ్-32 విమానాల పైలట్‌గా రాణించారు. ఆయనకు రష్యాలోని యూరీ గగారిన్ కాస్మొనాట్ శిక్షణ సంస్థలో ప్రాథమిక శిక్షణ ఇచ్చారు. బెంగళూరులోని ఇస్రో వ్యోమగామి శిక్షణ సంస్థలో గగన్‌యాన్ కోసం ప్రత్యేక తర్ఫీదు పొందారు. నాయర్ బెంగళూరు ఐఐఎస్‌సీ నుంచి ఏరోస్పేస్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ చేశారు. ప్రైవేట్ యాగ్జియోమ్ అంతరిక్ష యాత్రలో వ్యోమగామి శుభాంశు శుక్లాకు ప్రత్యామ్నాయంగా ఆయన అమెరికాలోని నాసా జాన్సన్ అంతరిక్ష కేంద్రంలో శిక్షణ పొందారు. గగన్‌యాన్: గగనం అంటే ఆకాశం, యానం అంటే ప్రయాణం. ఆకాశయాత్ర అనే అర్థంతో మిషన్‌కు ఈపేరు పెట్టారు. మిషన్: వ్యోమగాములను 400 కి.మీ. కక్ష్యలోకి పంపి, సురక్షితంగా తీసుకురావడం. ఇప్పటికే కొన్ని పరీక్షలు విజయవంతమయ్యాయి. ప్రత్యేకత: భారతదేశపు తొలి మానవ సహిత అంతరిక్ష యాత్ర. లక్ష్యాలు: భవిష్యత్తులో అంతరిక్ష కేంద్రం ఏర్పాటు, చంద్రుడిపైకి మానవ సహిత యాత్రలు. మానవ అంతరిక్ష యాత్రలను స్వతంత్రంగా నిర్వహించే దేశంగా భారత్‌ను నిలబెట్టడం.

# కుర్రకారులో కాన్సర్ట్ జోష్!



కొత్త ఏడాది సంబరాల్లో సంగీత కార్యక్రమాలదే జోష్. ప్రపంచవ్యాప్తంగా ఇప్పుడిదే ట్రెండ్. జెన్‌జీలైతే సంగీతంలో తడిసిముద్దవుతూ నిరుటికి వీడ్కోలు పలికారు. మన దేశానికి సంబంధించి 2025ను కాన్సర్ట్ నామ సంవత్సరంగా చెప్పవచ్చు. గత ఏడాది దేశీయంగా 34 వేలకుపైగా ఈవెంట్లు జరిగినట్లు అంచనా. జెన్‌జీ, మిలీనియల్స్‌తోపాటు అన్ని తరాల ఆదరణతో కాన్సర్ట్ టూరిజం ఊపందుకుంటోంది. కాన్సర్ట్‌ల కోసమే అయిదున్నర లక్షలమందికిపైగా ప్రయాణాలు చేయడం విశేషం. ఇప్పుడు దేశంలో బహుళ ఆదరణ పొందుతున్న రంగం సంగీత పర్యాటకమే. సంగీత నృత్యాలకు ఘన వారసత్వం కలిగిన మన దేశంలో మ్యూజిక్ కాన్సర్ట్‌లు టూరిజం ట్రెండ్స్‌నే మార్చేస్తున్నాయి. ప్రపంచస్థాయి అనుభవాల కోసం యువ శ్రోతల ఆరాటం, యువత ఆదాయ స్థాయిలు పెరగడం సంగీత పర్యాటక పరిశ్రమకు కొత్త కళను తెస్తోంది. ఫలితంగా, లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్‌లో భారత్ ప్రపంచస్థాయి గమ్యస్థానాల్లో ఒకటిగా పేరు పొందుతోంది. ఇండియాలో కాన్సర్ట్ ఎకానమీకి బోలెడు అవకాశాలు ఉన్నాయని ప్రధాని మోదీ ఇంతకుముందే స్పష్టం చేశారు. 2032 నాటికి కాన్సర్ట్ ఎకానమీ 1.2కోట్ల ఉద్యోగాలను సృష్టించే అవకాశం ఉన్నట్లు ఒక అధ్యయనంలో వెల్లడైంది. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో సైతం డిమాండు ఊపందుకుంటోంది. దిల్లీ, ముంబయి, బెంగళూరు, హైదరాబాద్ వంటి మహానగరాలను దాటేసి ఇటానగర్, గువాహటి, షిల్లాంగ్ వంటి ప్రాంతాలకూ ఈట్రెండ్ పాకుతోంది. దేశంలో 2023లో 26 వేలకుపైగా లైవ్ ఈవెంట్లు జరగ్గా, నిరుడు ఆ సంఖ్య 30 వేలను దాటేసింది. వ్యవస్థీకృత లైవ్ ఈవెంట్ రంగం వచ్చే మూడేళ్లలో 19శాతం సీఏజీఆర్ సాధించనున్నట్లు అంచనా. అందుకే దిల్లీ ప్రభుత్వం ఒక ప్రఖ్యాత లైవ్ ఎంటర్‌టైన్‌మెంట్ ప్లాట్‌ఫాంతో ఎంవోయూనే కుదుర్చుకుంది. అస్సాం తదితర రాష్ట్రాలు ప్రత్యేక పాలసీలనే తీసుకొచ్చాయి.

### అనుబంధ పరిశ్రమలకు గిరాకీ...

'ఎక్స్‌పీరియన్స్ ఎకానమీ' భావన పెరుగుతుండటంతో సంగీత, పర్యాటక ప్రియుల్లో ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి ప్రయాణించడం, అక్కడి అనుభూతులను ఆస్వాదించడంపై ఆసక్తి అధికమవుతోంది. ఈ రంగంలో ప్రపంచస్థాయి వినోద బ్రాండ్లు, కంపెనీల భాగస్వామ్యం కూడా పెరుగుతోంది. దేశంలో విస్తృతమవుతున్న మౌలిక సదుపాయాలు కూడా ఇందుకు దోహదం చేస్తున్నాయి. జెన్‌జీ తరం తమ అభిమాన కళాకారులను లైవ్ ప్రదర్శనల్లో చూసేందుకు ఎంత ఖర్చుకైనా వెనకాడటం లేదు. యువత సామాజిక మాధ్యమాల్లో తమ సంగీత పర్యాటక అనుభవాలను స్నేహితులు, ఫాలోవర్లతో పంచుకోవడంతో కాన్సర్ట్‌లకు ఆదరణ అధికమవుతోంది. ప్రపంచస్థాయి ఈవెంట్స్ నిర్వహణతో స్థానిక ఆర్థిక వ్యవస్థలకు లాభం కలుగుతోంది. పర్యాటక అనుబంధ పరిశ్రమలకూ గిరాకీ పెరుగుతోంది. సంగీత ప్రియులు కాన్సర్ట్ టికెట్లతోపాటు వసతి, ఆహారం, స్థానిక పర్యటనల కోసం భారీగా ఖర్చు పెడుతున్నారు. అంతర్జాతీయ టూరిస్టులు పెరుగుతున్నారు. 2025లో కోల్డ్‌ప్లే, దిల్జీత్ దోసాంజ్, ఎడ్‌షీరన్ తదితర మ్యూజిక్ స్టార్ల పర్యటనలు దేశవ్యాప్తంగా సంగీత ప్రకంపనలే సృష్టించాయి. టికెట్లు హాటుకేకుల్లా అమ్ముడయ్యాయి. ఆయా నగరాల్లో హోటళ్లకూ గిరాకీ పెరిగింది. విమాన ప్రయాణాలూ ఊపందుకున్నాయి. టూరిస్టులు, హోటళ్లు, రవాణా, ప్రయాణాలతో స్థానికంగా పలువురికి ఉపాధి అవకాశాలు దక్కాయి. కోల్డ్‌ప్లే టూర్ సుమారు రూ.641 కోట్ల ప్రభావం చూపినట్లు తెలుస్తోంది. అహ్మదాబాద్‌లో కోల్డ్‌ప్లే కాన్సర్ట్‌ను సుమారు రెండు లక్షలకుపైగా శ్రోతలు ఆస్వాదించారు.

### వృత్తి ఉపాధి అవకాశాల వృద్ధి

భారీ మ్యూజిక్ ఈవెంట్లతో సౌండ్ ఇంజినీర్లు, లైటింగ్ టెక్నీషియన్లు, సింగర్లు, ర్యాపర్లు, డీజేలు ప్రయోజనం పొందుతారు. ప్రొఫెషనల్ బ్యాండ్స్ పుట్టుకొస్తాయి. ప్రొడక్షన్, సౌండ్ డిజైన్, మార్కెటింగ్, క్రౌడ్ మేనేజ్‌మెంట్, ఈవెంట్స్ వంటి రంగాలపై యువతకు ఆసక్తి పెరుగుతుంది. వృత్తి నైపుణ్యాలు ఇనుమడిస్తాయి. క్రియేటివ్ ఎకోసిస్టమ్ అవతరిస్తుంది. సృజనశీల యువతకు వృత్తి, ఉపాధుల పరంగా విభిన్న అవకాశాలు ఆహ్వానం పలుకుతాయి. ఈ నేపథ్యంలో దేశంలో సంగీత పర్యాటకానికి పెరుగుతున్న ఆదరణను ప్రభుత్వాలు అవకాశంగా మార్చుకోవాలి. వ్యవస్థీకృత రంగంగా అవతరించేలా పటిష్ఠ యంత్రాంగంతో తోడ్పాటునివ్వాలి. ఈ వృద్ధి సమ్మిళితంగా, సుస్థిరంగా ముందుకు సాగేలా చర్యలు ఉండాలి. ఈ రంగంలో అవకాశాల్ని అందిపుచ్చుకునేలా యువతకు నైపుణ్య శిక్షణ కల్పించాలి. స్థానిక సంస్థల భాగస్వామ్యాన్ని, సహకారాన్ని పెంచాలి. అనుమతులు, నిర్వహణ, భద్రత, వాణిజ్యానికి సంబంధించిన విధివిధానాలను రూపొందించాలి. ప్రభుత్వ, ప్రైవేట్, క్రియేటివ్ కమ్యూనిటీ కలిసి పురోగతి సాధించాలి. టికెట్ల విషయంలో బ్లాక్‌మార్కెట్ దందాలకు పకడ్బందీగా అడ్డుకట్ట వేయాలి. వేదికల అద్దెలు, సత్వర అనుమతులు, భద్రతా చర్యలు, ఇతరత్రా సౌకర్యాల కల్పనపరంగా మెరుగైన సింగిల్‌విండో వ్యవస్థల్ని తీర్చిదిద్దాలి. స్థానిక ఆర్థిక వ్యవస్థలకు ఊతం కల్పించే సాధనంలా సంగీత పర్యాటకాన్ని వ్యవస్థీకృతంగా ఉపయోగించుకోవాలి.

# నూతన ఒరవడికి నాంది!

సంవత్సరంలో చివరివారం వచ్చిందంటే చాలు.. నగరాలు, పట్టణాలలో హోటల్స్, రెస్టారెంట్లు, పబ్బులు వేడుకలకోసం సర్వం సిద్ధంచేసుకునే పనిలో నిమగ్నమైపోతుంటాయి. వ్యాపార సంస్థలు, సంఘాలు, సమూహాలు కొత్తసంవత్సర క్యాలెండర్ తయారీలో నిమగ్నమైపోతారు. మహిళాలోకం నూతనముగ్గులకై పరిశోధనలు గావిస్తుంటారు. యువత అంతా కార్యక్రమాలపై వివిధరకాల ప్రణాళికలు రచించుకునే పనిలో మునిగి పోతుంటారు. ప్రస్తుత సమాజంలో బాదేసిన, సంతోషం వేసిన పార్టీలు చేసుకోవడం సర్వసాధారణమైపోయింది. ఎప్పుడో ఒకసారి పండుగలకు, పబ్బాలకు జరుపుకునేటటువంటి వేడుకలు కాస్త నిత్యజీవితంలో భాగమై ఏదో ఒకసాకుతో ప్రతిరోజు జరుపుకునే స్థితిలోకి వెళ్ళుతున్నారు.

### సంవత్సరం మారితే చాలదు.. భవిష్యత్తుకు బాసట మారాలి

అందులో భాగంగానే వేడుకలను జరుపుకునే కేంద్రాలను ఆకర్షణీయంగా తీర్చిదిద్దడానికి భారీపెట్టుబడులు పెడుతూ వ్యాపారంచేయడం ఒకెత్తయితే, దేశంలో, రాష్ట్రంలో మద్యం అమ్మకాల లెక్కలు సైతం సగటు మనిషిని ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తాయని చెప్పవచ్చు. మనదేశ సంస్కృతి, ఆచారాలకు విరుద్ధంగా పాశ్చాత్యీకరణ ఏమేర వ్యాప్తిచెందుతుందో అర్థంగాక మానదు. ఏది ఏమైనప్పటికీ ప్రస్తుత పరిణామాల దృష్ట్యా భిన్నమైన వాతావరణం నెలకొంది. కావున ఇలాంటి వేడుకలకు ఎంతదూరంగా ఉంటే అంత శుభపరిణామమని చెప్పకతప్పదు.

### కాల గగనంలో నూతనోదయ క్రాంతి..! ముప్పును కొనితెచ్చుకుంటే..

ఇలాంటి పాశ్చాత్య దేశాలనుండి సంక్రమించిన వేడుకల వలన కేవలం యువత సరదాలకోసం, విందు వినోదాలు నేపథ్యంలో మతిస్థిమితం లేకుండా తాగి తందనాలు ఆడటం, మత్తులో స్థిరత్వం కోల్పోయి ఏంచేస్తున్నారో తెలియకుండా, అచేతన స్థితిలోకి వెళ్లి తనప్రాణాలకే ముప్పును 'కొని'తెచ్చుకుని వారి తల్లిదండ్రులకు పుత్రశోకానికి గురిచేయడమనేది ప్రతిఏటా అక్కడక్కడ జగమెరిగిన




విషయమే. ఇలాంటి సంఘటనలు పునరావృతమవుతాయని తెలిసి కూడా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఎందరికో హాని కలిగిస్తూ, ఇతరులను సైతం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారనడంలో నిజంలేకపోలేదు.

2026లోనైనా మార్పును స్వీకరించు...

క్షణికావేశం పనికిరాదు

ప్రతిసంవత్సరం ప్రభుత్వాలు సైతం వైన్ షాపులకు, బార్స్, రెస్టారెంట్స్, పబ్బులకు అర్ధరాత్రి 12 దాటాక సైతం షరతులతో కూడిన అనుమతులివ్వడం జరుగుతూ వస్తుంది. తాగిన మత్తులో విచక్షణ జ్ఞానాన్ని కోల్పోయి క్షణికావేశంలో చేసే సంఘటనలు ఎందరి జీవితాలనో అతలాకుతలం చేసిన సందర్భాలున్నాయి. కావున ఉడుకురక్తంతో ఊగిసలాడే యువత, క్షణంపాటు ఆలోచించి ఇలాంటి వేడుకలను ప్రతీకారాలకు వేదికగా మార్చకుండా జరుపుకుంటే మంచిది. సరదాగా స్నేహితులతో సంతోషంగా గడపాలని, ఇలాంటి వేడుకలలో ఆనందాన్ని పొందాలని ప్రతిఒక్కరికి ఉంటుంది. కానీ అనుకున్న పరిస్థితులు తారుమారవ్వడానికి కారణం కేవలం మద్యం, డ్రగ్స్ సేవించడమే. ఆ తర్వాత చేసిన తప్పులను సరిదిద్దుకోవడానికి జీవితాలు సరిపోవు. కావున యువత చాలా జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

జలమండలి బిల్లు వసూలుదార్ల వ్యథ..!

వాహనదారులూ జాగ్రత్త

ప్రభుత్వం సైతం డిసెంబర్ 31 అర్ధరాత్రి మద్యం సేవించి వాహనం నడిపితే కఠినమైన చర్యలు తీసుకుంటామని ప్రకటిస్తూ, వివిధరకాల ఆంక్షలు విధిస్తూ హెచ్చరికలు జారీచేస్తుంది. అందుకే యువత జాగ్రత్తగా వ్యవరించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. వీధులలో, జనసమూహాలలో పెద్దపెద్ద శబ్దాలనిచ్చే సౌండ్ బాక్స్ లనుపెట్టి డీజే పాటలతో డాన్సులుచేయడం, ఇరుగుపొరుగు వారికి ఆటంకం కలిగించడం అనేది శుభపరిణామం అనిపించుకోదు. సంతోషకరమైన వేడుకలు జరుపుకోవడంలో తప్పులేదు. కానీ ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నడుచుకుంటూ, ఎలాంటి చెడుపరిణామాలకు దారితీయకుండా కుటుంబసభ్యులతో ఆనందంగా, ఉల్లాసంగా, ఉత్సాహంగా జరుపుకుంటూ అందరు సంతోషించవచ్చు.

### సరికొత్త లక్ష్యాలపై దృష్టి పెట్టాలి

జీవితంలో మంచిపేరు, హోదా తెచ్చుకోవడానికి అహర్నిశలు కష్టపడుతూ ఎంతోకాలం వేచిచూడాలి. కానీ అదేపేరును క్షణికావేశంతో క్షణంలో పోగొట్టుకునే అవకాశాలుంటాయి. కావున జాగ్రత్త పాటిస్తూ గతసంవత్సరంలో విజయాలను, పరాజయాలను విశ్లేషించుకుని తగినవిధంగా మార్పులు, చేర్పులు చేసుకుంటూ నూతన సంవత్సరంలోకి నూతనంగా సరికొత్త లక్ష్యాలను ఏర్పరుచుకుని, వాటి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తూ, వాటి అమలుకు ప్రణాళికలు రూపొందించుకుని నూతనకార్యాలు ప్రారంభిస్తూ, శాశ్వితంగా గుర్తుండటానికి ఒక నిర్దేశితకాలంగా ఉపయోగించుకుంటూ విజయంవైపు అడుగులు వేయాల్సిన అవసరం ఎంతైనాఉంది. సమాజంలో బాధ్యతయుతంగా నడుచుకోవడానికి సరికొత్త నిర్ణయాలు తీసుకోని పలువురికి ఆదర్శంగా నిలవాలి.

# జనగామ జిల్లా మల్కాపూర్ లో విషాదం...

జర్మనీలో జరిగిన అగ్నిప్రమాదంలో తెలుగు విద్యార్థి హృతిక్ రెడ్డి మృతి...



జనగామ **ఆకాంక్ష జనవరి 1:** ఉన్నత చదువులు, మంచి ఉద్యోగాల ఆశతో విదేశాలకు వెళ్లిన తెలుగు విద్యార్థులు ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు వరుసగా చోటు చేసుకుంటున్నాయి. ఈ విషాద ఘటనల జాబితాలో తాజాగా మరో పేరు చేరింది. జర్మనీలో జరిగిన అగ్ని ప్రమాదంలో తెలంగాణ రాష్ట్రం జనగామ జిల్లా చిల్పూర్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన తోకల హ ృతిక్ రెడ్డి (23) మ ృతి చెందాడు.కొత్త ఏడాది రోజున జర్మనీలో హ ృతిక్ నివాసం ఉంటున్న అపార్ట్‌మెంట్‌లో అకస్మాత్తుగా అగ్నిప్రమాదం సంభవించింది. మంటల నుంచి తప్పించుకునే ప్రయత్నంలో హ ృతిక్ తీవ్రంగా గాయపడ్డాడు. ముఖ్యంగా తలకు తీవ్రమైన గాయాలు కావడంతో సహచరులు వెంటనే అతడిని సమీప ఆసుపత్రికి తరలించారు. అయితే అక్కడ చికిత్స పొందుతూ హ ృతిక్ మ ృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. హ ృతిక్ రెడ్డి ఉన్నత చదువుల కోసం జర్మనీ వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. చదువుల్లో ప్రతిభావంతుడిగా గుర్తింపు పొందిన హ ృతిక్ భవిష్యత్తుపై కుటుంబ సభ్యులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. అయితే, అనుకోని ప్రమాదం వారి కలలను ఒక్క సారిగా కూల్చివేసింది.ఈ ఘటనతో మల్కాపూర్ గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. హ ృతిక్ మ ృతి వార్త విన్న వెంటనే కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగి పోయారు. గ్రామస్థులు, బంధువులు కుటుంబాన్ని పరామర్శిస్తూ సంతాపం తెలిపారు. ఇటీవలే అమెరికాలో ఇద్దరు తెలంగాణ విద్యార్థులు మ ృతి చెందిన ఘటన మరవకముందే మరో తెలుగు విద్యార్థి విదేశాల్లో ప్రాణాలు కోల్పోవడం పట్ల సర్వత్రా దిగ్రారేతి వ్యక్తమవుతోంది.విదేశాల్లో చదువుతున్న తెలుగు విద్యార్థుల భద్రతపై మరింత జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. హ ృతిక్ రెడ్డి మ ృతి తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

## నంద్యాల జిల్లా ఉయ్యాలవాడలో

# హృదయ విదారక ఘటన....

ముగ్గురు పిల్లలను పోషించలేక భవన కార్మికుడి ఆత్మహత్య....

నంద్యాల**ఆకాంక్ష జనవరి 1:** నంద్యాల జిల్లాలోని ఉయ్యాల వాడ మండలం తుడుములదిన్నె గ్రామంలో మానవత్వాన్ని కలచివేసే దారుణ ఘటన చోటు చేసుకుంది. ముగ్గురు చిన్నారులను పోషించలేక, కుటుంబ భవితవ్యంపై ఆందోళనతో ఓ భవన కార్మికుడు తన ముగ్గురు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.గ్రామానికి చెందిన సురేంద్ర (35) వ ృత్తిరీత్యా భవన కార్మికుడిగా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించేవాడు. అయితే గత ఏడాది ఆగస్టు 16న భార్య మహేశ్వరి (32) అనారోగ్యంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకోవడంతో సురేంద్రపై కుటుంబ భారం ఒక్కసారిగా పడింది. భార్య మ ృతితో ముగ్గురు చిన్నారులు కావ్యశ్రీ (7), ధ్యానేశ్వరి (4), సూర్య గగన్ (2)లను ఒంటరిగా పెంచాల్సిన పరిస్థితి ఏర్పడింది. భవన పనులు సక్రమంగా లభించక, ఆర్థిక ఇబ్బందులు తీవ్రమవడంతో పిల్లల భవిష్యత్తు గురించి సురేంద్ర తీవ్ర మానసిక ఒత్తిడికి గురయ్యాడని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో పిల్లలకు పాలలో విషం కలిపి ఇచ్చి, అనంతరం తానూ అదే విషాన్ని సేవించి ఆత్మహత్య చేసుకున్నాడు. ఉదయం సమయంలో ఈ ఘటన వెలుగులోకి రావడంతో గ్రామంలో తీవ్ర కలకలం రేగింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మ ృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. ఈ ఘటన పేద కుటుంబాల జీవన భద్రత, సామాజిక మద్దతు వ్యవస్థలపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. గ్రామస్థులు, బంధువులు కన్నీటి పర్యంతమవుతూ ఈ ఘటనను తలుచుకుని విషాదంలో మునిగిపోయారు.

# 5కే ప్రతి ఇంటికి మినరల్ వాటర్

రామన్నపల్లెలో సర్పంచ్ జ్యోతి వినూత్న హామీ అమలు...



సిరిసిల్ల,**ఆకాంక్ష జనవరి 1:** రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం రామన్నపల్లె గ్రామంలో సర్పంచ్ ఆత్మకూరు జ్యోతి ఇచ్చిన ఎన్నికల హామీ నూతన సంవత్సర వేళ సాకారమైంది. గ్రామంలోని ప్రతి ఇంటికి కేవలం రూ.5కే మినరల్ వాటర్ అందించే కార్యక్రమానికి గురువారం గ్రామస్తుల సమక్షంలో శ్రీకారం చుట్టారు.ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలిస్తే ప్రతి కుటుంబానికి తక్కువ ధరకు స్వఛమైన మినరల్ వాటర్ అందిస్తానని సర్పంచ్ జ్యోతి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారు. ఈ మేరకు గ్రామంలోని ప్రైవేట్ మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వాహకుడితో ఒప్పందం కుదుర్చుకొని, ప్రస్తుతం రూ.10కి లభిస్తున్న మినరల్ వాటర్ బబుల్‌ను గ్రామస్తులకు రూ.5కే అందించేలా ఏర్పాట్లు చేశారు. మిగిలిన రూ.5ను తానే నిర్వాహకుడికి చెల్లిస్తానని సర్పంచ్ వెల్లడించారు.తన పదవీ కాలం ముగిసే వరకు ఈ పథకాన్ని కొనసాగిస్తామని,గ్రామస్తులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. అలాగే నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.ఇప్పటికే గ్రామంలో ఎవరైనా మ ృతి చెందితే అంత్యక్రియల కోసం రూ.5వేల ఆర్థిక సహాయం అందిస్తూ ప్రత్యేక గుర్తింపు పొందిన రామన్నపల్లె గ్రామంలో, ఇప్పుడు ప్రతి ఇంటికి రూ.5కే మినరల్ వాటర్ సరఫరా ప్రారంభం కావడంతో గ్రామమంతా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గణపురం శ్రీనివాస్, మేడుదుల ఎల్లవ్వ, పలుమారి లింగవ్వ, గణపురం తేజ, మందాటి తిరుపతి, సౌండవేని లచ్చయ్య, ఆత్మకూరు ముత్తయ్య,ఆత్మకూరు కరుణాకర్,ఆత్మకూరు శ్రీనివాస్, జీల చిన్న ఎల్లయ్యతో పాటు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హుజురాబాద్ లో గీత కార్మికుడికి ప్రమాదం...



హుజురాబాద్, **ఆకాంక్ష జనవరి 1:**కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మండలం సింగాపూర్ గ్రామంలో గురువారం ఉదయం విషాదకర ఘటన చోటుచేసుకుంది.వ ృత్తి నిర్వహణలో భాగంగా తాటి చెట్టు ఎక్కిన ఓ గీత కార్మికుడు ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలపాలయ్యాడు.సింగాపూర్ గ్రామానికి చెందిన బుర్ర వెంకటేష్ అనే గీత కార్మికుడు రోజువారీ పనిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతుండగా అకస్మాత్తుగా అదుపుతప్పి కిందకు పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతడికి శరీరమంతా గాయాలు అయ్యాయి.ఘటనను గమనించిన స్థానికులు వెంటనే స్పందించి బుర్ర వెంకటేష్‌ను హుజురాబాద్ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం అతడు అక్కడ చికిత్స పొందుతున్నట్లు సమాచారం. నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడు కావడంతో ఈ ప్రమాదం అతని కుటుంబాన్ని తీవ్ర ఆందోళనకు గురిచేసింది.ఈ నేపథ్యంలో బుర్ర వెంకటేష్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు, గీత కార్మికులు కోరుతున్నారు. ప్రమాదంలో గాయపడిన గీత కార్మికులకు తగిన భద్రతా చర్యలు, ఆర్థిక సహాయం అందించాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయ పడుతున్నారు. వ ృత్తి ప్రమాదాలకు గురవుతున్న గీత కార్మికుల భద్రతపై అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.

## సుల్తానాబాద్ మండలం మంచరామిలో

# బీడు భూములకు సాగునీరు...

సుల్తానాబాద్,**ఆకాంక్ష జనవరి 1:**గత కొన్నేళ్లుగా సాగునీరు లేక బీడుగా మారిన భూములకు ఎట్టకేలకు నీరు అందడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం మంచరామి గ్రామంలోని తుమ్మలమెట్ల కాల్వ చెడిపోయి ఉండటంతో సుమారు నాలుగేళ్లుగా పలువురు రైతుల భూములు సాగుకు అనర్హంగా మారాయి. కాల్వ పనికిరాకుండా పోవడంతో యాసంగి, వానాకాలం పంటలు సాగు చేయలేని పరిస్థితి నెలకొంది.ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల సందరరేగా మంచరామి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించిన సర్పంచ్ ఉప్పు లక్ష్మీ%--%ఉప్పు తిరుపతి దంపతుల ద ృష్టికి రైతుల సమస్య వెళ్లింది. చెడిపోయిన తుమ్మలమెట్ల కాల్వను మరమ్మతు చేసి సాగునీరు అందించాలని రైతులు విజ్ఞప్తి చేయగా, ఎన్నికల్లో విజయం సాధించిన వెంటనే సర్పంచ్ హామీని నిలబెట్టుకున్నారు.సర్పంచ్ ఉప్పు లక్ష్మీ తిరుపతి దంపతులు సొంత ఖర్చులతో సుమారు రూ. లక్ష వెచ్చించి కాల్వకు సీసీ పనులు చేయించడంతో పాటు, అవసరమైన చోట్ల సైడ్ వాల్స్ నిర్మించారు.గురువారం పాలకవర్గ సభ్యులతో కలిసి కాల్వ వద్ద కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించి, బీడు భూములకు సాగునీరు విడుదల చేశారు. దీంతో ఏళ్ల తరబడి ఎండిపోయిన పొలాలు మళ్లీ పచ్చబడే పరిస్థితి ఏర్పడింది.సాగునీరు అందడంతో రైతులు యాసంగి పంట సాగుకు సిద్ధమవుతున్నారు. భూములు మళ్లీ సాగులోకి రావడంతో రైతులతో పాటు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామ అభివ ృద్ధికి చొరవ చూపిన సర్పంచ్‌కు ఈ సందరరేగా రైతులు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఐపీఎస్ అధికారి ఉప్పు తిరుపతి, ఉపసర్పంచ్ శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజేష్, వార్డు సభ్యులు అనిత, రమాదేవి, లక్ష్మణ్ తదితరులతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. గ్రామంలో సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా ఇది కీలక అడుగుగా పలువురు అభిప్రాయపడ్డారు.

## ముగ్గురు పోలీస్ అధికారులకు

# రాష్ట్ర ఉత్తమ సేవా పథకాలు...



మెదక్, **ఆకాంక్ష జనవరి 1:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విధి నిర్వహణలో అంకితభావంతో, నిస్వార్థంగా ప్రజాసేవ అందించిన పోలీస్ అధికారులను ప్రోత్సహించే ఉద్దేశంతో ప్రకటించిన ఉత్తమ సేవా పథకాల్లో మెదక్ జిల్లాకు చెందిన ముగ్గురు పోలీస్ అధికారులకు చోటు దక్కించుకున్నారు. ప్రజల భద్రత,శాంతి భద్రతల పరిరక్షణలో విశేష సేవలు అందించిన అధికారులను ఈ పథకాల ద్వారా గౌరవించడం గర్వకారణమని పోలీస్ శాఖ వర్గాలు పేర్కొన్నాయి.రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన సేవా పథకాలలో భాగంగా మెదక్ డీఎస్పీ శ్రీ ప్రసన్న కుమార్ కు ఆయన అందించిన ఉత్తమ సేవలకు గాను ఉత్తమ సేవ పథకం ప్రకటించారు. అలాగే విధి నిర్వహణలో నిబద్ధతతో పని చేసిన ఎస్సై విఠల్ కి సేవ పథకం, మెదక్ టౌన్‌కు చెందిన ఎఎస్సై రుక్సానా బేగంకి సేవ పథకం మంజూరయ్యాయి. ఈ ముగ్గురు అధికారులు తమ విధుల్లో చూపిన చిత్తశుద్ధి, ప్రజల పట్ల చూపిన సేవాభావం రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందడం జిల్లా పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎంపికైన అధికారులను హృదయ పూర్వకంగా అభినందించారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ప్రజాసేవలో అంకితభావంతో పనిచేసి, పోలీస్ శాఖకు మరింత మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. మెదక్ జిల్లాలో పోలీస్ శాఖ పనితీరుకు ఈ సేవా పథకాలు మరో మైలురాయిగా నిలుస్తాయని పేర్కొన్నారు.

## చలికాలంలో చల్లని చేయి...

# పేదల పాలిట ఆశాజ్యోతి పద్మావతి...

నూతన సంవత్సరం సందర్భంగా 25 కుటుంబాలకు సహాయం...

వ్యక్తిగత దాతృత్వమే సమాజ మార్పుకు బీజం: హమీద్ షేక్ వ్యాఖ్య...



మిర్యాలగూడ,**ఆకాంక్ష జనవరి 1:**సమాజంలో పెరుగుతున్న ఆర్థిక అసమానతలు, పేదరికం, నిర్లక్ష్యానికి గురవుతున్న బలహీన వర్గాల అవసరాల నేపథ్యంలో వ్యక్తిగత దాతృత్వం కీలక పాత్ర పోషిస్తోంది. అలాంటి దాతృత్వానికి నిలువెత్తు నిదర్శనంగా మిర్యాలగూడ పట్టణం హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన మంద పద్మావతి నిలుస్తున్నారని పలువురు సామాజికవేత్తలు అభిప్రాయ పడుతున్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలను నిర్దేశిస్తూ, అవసరమైన చోట ఆర్థిక సహకారం అందిస్తూ ఆమె చేస్తున్న సేవలు సమాజంలో సానుకూల



మార్పుకు దోహదపడుతున్నాయని పేర్కొంటున్నారు.నూతన సంవత్సరం సందర్భంగా న్యూ కంబాల శివలీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు కంబాల శివలీల ఆధ్వర్యంలో, మంద పద్మావతి ఆర్థిక సహకారంతో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించిన దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఇందుకు స్పష్టమైన ఉదాహరణగా నిలిచింది. చలికాలం తీవ్రత ఎక్కువగా ఉండే ఈ రోజుల్లో పేద కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను గుర్తించి, 25 కుటుంబాలకు దుప్పట్లను అందించడం సామాజిక బాధ్యతతో చేసిన చర్యగా పలువురు ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రఖ్యాత సోషల్ సర్వీస్ ఆర్గనైజర్, హ్యూమన్ రైట్స్ డిఫెండర్ హమీద్ షేక్ మాట్లాడుతూ... సమాజంలో మార్పు ప్రభుత్వ విధానాలతో మాత్రమే సాధ్యం కాదు. వ్యక్తిగతంగా ముందుకొచ్చే దాతల వల్లే నిజమైన మార్పు కనిపిస్తుందన్నారు. మంద పద్మావతి లాంటి వారు ఇతరులకు ఆదర్శంగా నిలుస్తున్నారని వ్యాఖ్యానించారు. ఎముకలు కొరికే చలిలో పేదల అవసరాలను గమనించి దుప్పట్ల పంపిణీ చేయడం అభినందనీయమని ఆయన పేర్కొన్నారు.సేవా కార్యక్రమాలు కేవలం ఒకరోజు లేదా ఒక కార్యక్రమంతో ముగిసిపోకుండా నిరంతర ప్రక్రియగా కొనసాగాలని హమీద్ షేక్ సూచించారు. ముఖ్యంగా యువత సామాజిక సేవా రంగంలో చురుకుగా పాల్గొని, సమాజ అభివృద్ధికి తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. దాతృత్వం ద్వారా మానవ విలువలు మరింత బలపడతాయని, ఇది సామాజిక ఐక్యతను పెంపొందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీ బాయి, సరళ, జానీ పాషా తదితరులు పాల్గొని నిర్వాహకులకు సహకరించారు. దుప్పట్లు పొందిన కుటుంబాలు దాతలకు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. మిర్యాలగూడ పట్టణంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా జరగాలని, సమాజంలోని ప్రతి వర్గం భాగస్వామ్యం కావాలని పలువురు అభిప్రాయపడ్డారు. మొత్తంగా మంద పద్మావతి చేస్తున్న సేవా కార్యక్రమాలు వ్యక్తిగత దాతృత్వం ద్వారా సామాజిక మార్పు సాధ్యమని నిరూపిస్తున్నాయని, ఇలాంటి ప్రయత్నాలు సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తాయని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

# అరైవ్‌అలైవ్' ట్రాఫిక్ అవగాహన పోస్టర్ ఆవిష్కరణ....

రోడ్డు ప్రమాదాలు తగ్గించడమే లక్ష్యం...

పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా...



గోదావరిఖనిక్రైం, **ఆకాంక్ష జనవరి 1:**రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించిన 'అరైవ్‌అలైవ్' కార్యక్రమం రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే లక్ష్యంగా తీసుకున్న కీలక చర్యగా పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. జనవరి 1 నుంచి జనవరి 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా,రోడ్డు భద్రతపై రూపొందించిన అరైవ్ అలైవ్' పోస్టర్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ,రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు తీవ్రంగా నష్టపోతున్నాయని, ప్రతిరోజూ జరుగుతున్న ప్రమాదాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన తప్పని సరిగా పెరగాలని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నిర్లక్ష్యపు చర్యలే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొన్నారు.ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు.అరైవ్‌అలైవ్' కార్యక్రమం ద్వారా విద్యార్థులు, యువతలో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడంతో పాటు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి,అతివేగం,సిగ్నల్ జంపింగ్, మద్యం తాగి వాహనం నడపడం,మైనర్ డ్రైవింగ్ చేయరాదనే విషయాలను స్పష్టంగా తెలియజేస్తామని తెలిపారు.ట్రాఫిక్ నిబంధనలను కఠినంగా అమలు చేయడం, రాంగ్ రూట్‌లో ప్రయాణించే వాహనాలను స్వాధీనం చేసుకోవడం రాత్రి సమయంలో రోడ్డు ఇరువైపులా వాహనాలు నిలిపివేయకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. చలికాలంలో దట్టమైన పొగమంచు కారణంగా రహదారులు,ఎదురుగా వచ్చే వాహనాలు,పాదచారులు, జంతువులు,ట్రాఫిక్ సిగ్నల్స్ స్పష్టంగా కనిపించవని తెలిపారు.ఈ పరిస్థితుల్లో అతివేగం,ఓవర్‌టేకింగ్‌కు పాల్పడకుండా జాగ్రత్త వహించాలని,తప్పనిసరిగా లో–బీమ్ హెడ్‌లైట్లను మాత్రమే ఉపయోగించాలని సూచించారు. వాహనాల మధ్య సురక్షిత దూరాన్ని పాటించాలని, అకస్మాత్తుగా బ్రేకులు వేయకూడదని లేన్ మార్చడంలో అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. అకస్మాత్తుగా బ్రేకులు వేయడం వలన వాహనం అదుపు తప్పే ప్రమాదం ఉందని హెచ్చరించారు.నిర్దిష్ట వేగంతో వాహనాలు నడపడం ద్వారా స్కిడింగ్‌ను నివారించవచ్చని చెప్పారు.తెలంగాణ పోలీస్ శాఖ సూచనలను ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా పాటించి,తమ ప్రయాణాన్ని సురక్షితంగా మరియు విజయవంతంగా ముగించాలని సీపీ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, గోదావరిఖని ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రాజేశ్వరరావు, పెద్దపల్లి ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడిన

# శ్రీ ఏడుపాయల వన దుర్గామాత ఆలయం....



మెదక్, **ఆకాంక్ష జనవరి 1:** ఉమ్మడి మెదక్ జిల్లాలో అత్యంత పవిత్రమైన పుణ్యక్షేత్రంగా పేరు గాంచిన శ్రీ ఏడుపాయల వన దుర్గామాత ఆలయం నూతన సంవత్సరం సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. ఆంగ్ల నూతన సంవత్సరం వేడుకల వేళ రాష్ట్రంలోని పలు ప్రాంతాలతో పాటు పొరుగునున్న జిల్లాల నుంచి కూడా భక్తులు తెల్లవారు జాము నుంచే భారీ సంఖ్యలో ఏడుపాయలకు తరలివచ్చారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాలు భక్తి శ్రద్ధలతో మార్మోగాయి.మంజీర నది లోయల్లో భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించి అమ్మవారి దర్శనానికి సిద్ధమయ్యారు. సంప్రదాయబద్ధంగా ఓడిబియాలు సమర్పిస్తూ, డప్పు చప్పులతో బోనాలు తీసుకొచ్చి వన దుర్గామాతకు నివేదించారు. కోరిన కోరికలు తీరుస్తుందన్న అచంచల




నమ్మకంతో మహిళలు, యువత, వృద్ధులు కుటుంబ సమేతంగా అమ్మవారి దర్శనానికి బారులు తీరారు. భక్తుల నినాదాలు, హారతుల మధ్య ఆలయ వాతావరణం ఆధ్యాత్మిక ఉత్సాహంతో నిండిపోయింది.ఉచిత దర్శనానికి సుమారు మూడు గంటల వరకు సమయం పడుతుందని భక్తులు తెలిపారు. అయినప్పటికీ దర్శనం కోసం భక్తులు ఓర్పుతో క్యూలలో నిలబడి అమ్మవారి కృపకు పాత్రులయ్యారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఆలయ ఎండోమెంట్ శాఖ తగిన ఏర్పాట్లు చేపట్టింది. ఏడుపాయల ఎండోమెంట్ ఈవో చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ సిబ్బంది సేవలు అందించగా, పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తు కట్టుదిట్టంగా ఏర్పాటు చేశారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తుల రాకపోకలను నియంత్రిస్తూ, ప్రశాంత వాతావరణంలో దర్శనాలు జరిగేలా అధికారులు చర్యలు చేపట్టారు. నూతన సంవత్సర తొలి రోజున వన దుర్గామాత దర్శనంతో శుభారంభం కావాలని కోరుకుంటూ వచ్చిన భక్తులతో ఏడుపాయల పుణ్యక్షేత్రం భక్తిసాగరంగా మారింది.

## పుష్య పౌర్ణమి సందర్భంగా రామాలయంలో

# సామూహిక సత్యనారాయణ వ్రతాలు....

నాగర్ కర్నూల్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయంలో ఈ నెల 3వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు పుష్య పౌర్ణమి సందర్భంగా సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నట్లు రామాలయ ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించడం వల్ల భక్తులకు శుభఫలితాలు కలుగుతాయని, కుటుంబ శ్రేయస్సు, సుఖ సంతోషాలు, ఆయురారోగ్యాలు సిద్ధిస్తాయని పేర్కొన్నారు. భక్తులు తమ వెంట పూజా సామాగ్రిని తీసుకొని వ్రతంలో పాల్గొనాలని కోరారు. వ్రత సమయంలో పాల్గొనే భక్తుల గోత్ర నామాలతో సంకల్పం నిర్వహించనున్నట్లు వివరించారు.వ్రతానంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేయడంతో పాటు, రామాలయ అన్నప్రసాద కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద భోజన వసతి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సామూహిక వ్రత కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామి అనుగ్రహాన్ని పొందాలని ఆలయ నిర్వాహకులు పిలుపునిచ్చారు.మరిన్ని వివరాలకు 94409 81253, 94929 92056 నెంబర్లలో సంప్రదించాలని ప్రధాన అర్చకులు కందాడై వరదరాజన్ అయ్యంగార్ తెలిపారు.

## వీరశైవ లింగాయత్ నూతన

# కార్యవర్గం ప్రమాణ స్వీకారం...




నాగర్ కర్నూల్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్ కర్నూలు జిల్లా వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం నూతన కార్యవర్గం గురువారం ఘనంగా ప్రమాణ స్వీకారం చేసింది. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొండవీరన్న గారి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా నూతన కమిటీ సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా కేంచే గిరిజాశంకర్, ప్రధాన కార్యదర్శిగా కే. రాజేష్ కుమార్, కోశాధికారిగా శంకర్, ప్రచార కార్యదర్శిగా బొమ్మిశెట్టి శ్రీనివాసులు బాధ్యతలు చేపట్టారు. అలాగే ఉపాధ్యక్షులుగా శివశంకర్, ఆనంద్ కుమార్, శెట్టి ప్రసాద్, రాజశేఖర్, విశ్వనాథం నియమితులయ్యారు. సహాయ కార్యదర్శులుగా వీరన్న మల్లేష్, వీరేశం, గౌరవ అధ్యక్షులుగా కే. జెమిని సురేష్ లను నియమించినట్లు తెలిపారు. ఈ నూతన కార్యవర్గం ఒక సంవత్సరం కాలపరిమితి వరకు సేవలందిస్తుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కొండ వీరన్న మాట్లాడుతూ కుల సంఘ అభివృద్ధికి ఐక్యంగా కృషి చేయాలని, ఆధ్యాత్మిక, సామాజిక సేవా కార్యక్రమాల్లో సభ్యులు చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంఘం ద్వారా సమాజానికి మేలు చేకూర్చే కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలన్నారు.ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి సంఘ సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

### ఘనంగా ప్రభుత్వ సాధారణ

## ఆసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలు....



నాగర్ కర్నూల్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో 2026 నూతన సంవత్సర వేడుకలను వైద్యులు సిబ్బంది ఘనంగా జరిపినట్లు ఆస్పత్రి డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ వి.శేఖర్ తెలిపారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో అన్ని విభాగాలు వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బందితో కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి సంబరాలను జరిపారు. ఈ సంవత్సరంలో ఈ ప్రాంతంలోని రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించి, ఈ ప్రాంత ప్రజలను ఆరోగ్యం కాపాడుటలో వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, ఇతర సిబ్బంది ప్రతి ఒక్కరు రోగులకు సహకరించి తోడ్పాటు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రియాట్రిక్స్ విభాగఅధిపతి డాక్టర్ నరహరి, రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఏ. రోహిత్, ఆస్పత్రి వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేట జిల్లా రసలాబాద్‌లో పచ్చదనానికి నాంది...

### పంచాయతీ వార్డు సభ్యుడిగా దుంబాల శ్రీకాంత్ ప్రమాణ స్వీకారం...



కొమురవెల్లి, **ఆకాంక్ష జనవరి 1:** సిద్దిపేట జిల్లా కొమరవెల్లి మండలంలోని రసలాబాద్ గ్రామంలో గ్రామపంచాయతీ వార్డు సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రెండో వార్డు సభ్యుడిగా దుంబాల శ్రీకాంత్ విజయం సాధించగా, నూతన సంవత్సరాది సందర్భంగా ఆయన అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా దుంబాల శ్రీకాంత్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా గ్రామ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. గ్రామంలో పచ్చదనాన్ని పెంపొందించేందుకు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చెట్లు నాటే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. రసలాబాద్ గ్రామాన్ని హరిత గ్రామంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ఇంటింటికి ఒక చెట్టు నాటాలని గ్రామస్తులకు ఆయన పిలుపునిచ్చారు. చెట్ల పెంపకం ద్వారా ఆరోగ్యకరమైన వాతావరణంతో పాటు రానున్న తరాలకు మేలుకలుగుతుందని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజలంతా భాగస్వాములు కావాలని కోరారు. ప్రమాణ స్వీకార కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని నూతన వార్డు సభ్యుడికి అభినందనలు తెలిపారు. రసలాబాద్ గ్రామ అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని గ్రామస్తులు ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

### ఎన్నికల డ్యూటీలో హోంగార్డుల

## ఉత్తమ ప్రతిభకు ఘన సత్కారం...



నాగర్ కర్నూల్,**ఆకాంక్ష జనవరి 1:** నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామపంచాయతీ ఎన్నికల విధుల్లో అత్యుత్తమ సేవలు అందించిన హోంగార్డులను జిల్లా పోలీస్ యంత్రాంగం అభినందించింది. ఎన్నికల సమయంలో క్రమశిక్షణ, నిబద్ధత, ప్రజాభద్రతల పరిరక్షణలో విశేష ప్రతిభ చూపిన ఆరుగురు హోంగార్డులకు జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ చేతుల మీదుగా అప్రైసియేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ఎన్నికలు ప్రజాస్వామ్యానికి పునాది అని, వాటి నిర్వహణలో పోలీస్ విభాగం కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో శాంతియుత వాతావరణం నెలకొల్పడంలో హోంగార్డుల సేవలు ప్రశంసనీయమని కొనియాడారు. ఎన్నికల విధుల్లో ఎదురైన సవాళ్లను సమర్థంగా ఎదుర్కొంటూ, ఓటర్లకు భద్రత కల్పించడం, పోలింగ్ కేంద్రాల వద్ద క్రమశిక్షణ పాటించడం, శాంతి భద్రతలు భంగం కలగకుండా అప్రమత్తంగా వ్యవహరించడం వంటి బాధ్యతలను హోంగార్డులు అంకితభావంతో నిర్వర్తించారని ఎస్పీ ప్రశంసించారు. రాబోయే ఎన్నికల్లోనూ ఇదే స్థాయి నిబద్ధతతో విధులు నిర్వర్తించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అప్రైసియేషన్ సర్టిఫికెట్లు అందుకున్న హోంగార్డులలో ఉప్పునుంతల పోలీస్ స్టేషన్‌కు చెందిన ఆశీర్వాదం (799), అచ్చంపేట పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎం.లక్ష్మయ్య ( 887), ఎంవిటీ పూల్ డీఏఆర్ నాగర్ కర్నూల్‌కు చెందిన షాఫియొద్దీన్ ( 908), సీఐ ఆఫీస్ వెల్దండాకు చెందిన ఎం.నరేందర్ కుమార్ 67), కొల్లాపూర్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఎం.దేవుడు 621), ఎస్.చంద్రశేఖర్ 680) ఉన్నారు. వీరి సేవలను జిల్లా పోలీస్ అధికారులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ జగన్, ఆరే రాఘవరావు, ఆర్ఎస్ఐ గౌస్ పాషా పాల్గొనగా, టిఆర్ఎస్ వెంకటనారాయణతో పాటు హోంగార్డ్ సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై సత్కార కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఎన్నికల విధుల్లో అంకితభావంతో పని చేసిన ప్రతి హోంగార్డ్‌ను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత ఉత్సాహం పెరుగుతుందని అధికారులు తెలిపారు.

## పెట్రోల్ పంప్ సిబ్బందికి నూతన సంవత్సర కానుక...



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో పోలీస్ పెట్రోల్ పంప్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి నూతన సంవత్సర సందర్భంగా జిల్లా పోలీస్ యంత్రాంగం శుభవార్తను అందించింది. జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ఐపీఎస్ కీలక నిర్ణయం తీసుకుని, పెట్రోల్ పంప్ సిబ్బందికి ఒక్కొక్కరికి రూ.1000 నూతన సంవత్సరం బోనస్ ప్రకటించారు. అదే విధంగా ఇప్పటివరకు రూ.14,000గా ఉన్న సిబ్బంది నెల జీతాన్ని రూ.15,000కు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా పెట్రోల్ పంప్ సిబ్బందితో కలిసి జిల్లా ఎస్పీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది కుటుంబాల ఆర్థిక పరిస్థితిని, వారి సమస్యలను ఎస్పీ సన్నిహితంగా తెలుసుకున్నారు. అలాగే సిబ్బంది విద్యార్హతలు, భవిష్యత్తు ఆశయాలపై ఆరా తీసి, అవసరమైన చోట పోలీస్ డిపార్ట్‌మెంట్ పూర్తిగా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, కష్టపడి పనిచేసే సిబ్బందికి తగిన గుర్తింపు ప్రోత్సాహం ఇవ్వడం పోలీస్ శాఖ బాధ్యత అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. విధి నిర్వహణలో నిబద్ధతతో పనిచేసే ప్రతి ఉద్యోగి అభివృద్ధే లక్ష్యంగా జిల్లా పోలీస్ యంత్రాంగం ముందుకు సాగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఆర్ఐ జగన్, ఎంసీటీఓ ఆర్ఐ రాఘవ రావు, సీసీ బాలరాజ్ పాల్గొన్నారు. పోలీస్ పెట్రోల్ పంప్ ఇంచార్జి గౌస్ పాషా ఆర్ఎస్ఐ కూడా హాజరై సిబ్బందికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా ఎస్పీ తీసుకున్న ఈ నిర్ణయంపై పెట్రోల్ పంప్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో నేడు

## ఉచిత స్వచ్ఛంద రక్తదాన శిబిరం...

### రోగికి రక్తదానం చేసి మానవత్వాన్ని చాటాలని పిలుపు...

నాగర్‌కర్నూల్ టౌన్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ప్రాంగణంలో గల జిల్లా బ్లడ్ బ్యాంక్‌లో శుక్రవారం ఉచిత స్వచ్ఛంద రక్తదాన శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వి. శేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రతిరోజూ అత్యవసర డెలివరీలు, ఆర్థోపెడిక్ శస్త్రచికిత్సలు, సాధారణ ఆపరేషన్లు జరుగుతున్నాయని, వీటికి నిరంతరం రక్తం అవసరం అవుతుందని పేర్కొన్నారు. ప్రాంతంలోని పేద, మధ్యతరగతి ప్రజలే ఎక్కువగా ఈ ఆసుపత్రికి చికిత్స కోసం వస్తున్నారని, ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో రోగులకు వెంటనే రక్తం అందించడం ఎంతో కీలకమని ఆయన వివరించారు. ఇటీవల కాలంలో రక్తహీనతతో బాధపడే రోగుల సంఖ్య అధికంగా పెరుగుతోందని, అలాంటి సందర్భాల్లో రక్త నిల్వలు అందుబాటులో ఉండటం ప్రాణాలను కాపాడటానికి దోహదపడుతుందని తెలిపారు. ఆపద సమయంలో రక్తమే ప్రాణాధారం అని అందుకే సమాజంలోని ప్రతి ఒక్కరూ మానవత్వంతో ముందుకు వచ్చి రక్తదానం చేయాలని డాక్టర్ శేఖర్ విజ్ఞప్తి చేశారు. యువత, మహిళా సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల సభ్యులు ఈ శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులను ఆదుకోవాలని ఆయన కోరారు. రక్తదానం చేసిన ప్రతి దాతకు ధ్రువీకరణ పత్రం అందించడంతో పాటు పండ్లు, జ్యూస్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. శిబిరానికి సంబంధించిన వివరాల కోసం ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, నాగర్‌కర్నూల్‌లోని హెల్ప్‌డెస్క్ ఇన్‌చార్జ్ టి. యాదగిరిని సెల్ నంబర్ 9014932408 ద్వారా సంప్రదించవచ్చని పేర్కొన్నారు. జిల్లా బ్లడ్ బ్యాంక్, ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి, నాగర్‌కర్నూల్‌లో నిర్వహిస్తున్న ఈ ఉచిత స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఒకరి ప్రాణాన్ని కాపాడే మహత్తర కార్యంలో భాగస్వాములు కావాలని ఆసుపత్రి యాజమాన్యం పిలుపునిచ్చింది.

### లైసెన్స్ లేని వాహన చోదకులపై

## కఠిన చర్యలు...కలెక్టర్ ఆదేశాలు



నాగర్‌కర్నూల్ టౌన్, **ఆకాంక్ష జనవరి 1:** లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే చోదకులపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ముద్రించిన రోడ్డు భద్రత కరపత్రాలు, ఫ్లెక్సీలను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను తగ్గించి ప్రజల్లో భద్రతపై అవగాహన పెంచడమే లక్ష్యంగా జనవరి 1 నుంచి 31 వరకు రహదారి భద్రతా మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెలంతా జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామాల్లో విస్తృత స్థాయిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అధికారులకు సూచించారు. వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే అనేక విలువైన ప్రాణాలను కాపాడవచ్చని కలెక్టర్ స్పష్టం చేశారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపరాదని హెచ్చరించారు. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వారిపై తనిఖీలు పెంచి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని, రహదారులపై క్రమశిక్షణ పెంపొందించేలా రవాణా, పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

## అచ్చంపేటలో ఎస్టీయూ డైరీక్యాలెండర్ ఆవిష్కరణ...



నాగర్ కర్నూల్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) తాలూకా కమిటీ ఆధ్వర్యంలో గురువారం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. అచ్చంపేట మున్సిపల్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర సహ అధ్యక్షులు హన్మంత రెడ్డి, నాగర్ కర్నూలు జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ గంగాపురం రాజేందర్ తన కార్యాలయంలో ఎస్టీయూ డైరీతో పాటు అనుబంధ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం, వారి హక్కుల పరిరక్షణలో ఎస్టీయూ సంఘం నిరంతరం కృషి చేస్తోందని వారు పేర్కొన్నారు. ఉపాధ్యాయుల వృత్తి గౌరవాన్ని కాపాడేందుకు సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ప్రశంసనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి సతీష్, అచ్చంపేట మున్సిపల్ కమిషనర్ మురళి, జిల్లా కౌన్సిలర్లు అర్జునయ్య, విక్రమ్ పాల్గొన్నారు. అలాగే అచ్చంపేట ఎస్టీయూ అధ్యక్షుడు నారాయణ గౌడ్, కార్యదర్శి భాస్కర్, నాయకులు సింగోటం, కె. పాండు, రవీందర్, నరేందర్ రెడ్డి, బాలకృష్ణ తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలి

ప్రెస్ క్లబ్ లో నూతన సంవత్సర వేడుకలు

అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్

ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్



మంథనిరూరల్, **ఆకాంక్ష జనవరి 1:** పాత్రికేయులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడాలి మల్లేష్ పిలుపునిచ్చారు. గురువారం మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ లో 2026 నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంథనిలో మన ప్రెస్ క్లబ్ కు మంచి పేరు ఉందని క్రమశిక్షణ గల పాత్రికేయులు ఇందుకు పూర్తిగా సహకరిస్తున్నారని వారి సందర్భంగా గుర్తు చేశారు. అధికారులలోను, ప్రజా ప్రతినిధుల లోను అలాగే ప్రజలలో మన డివిజన్ ప్రెస్ క్లబ్ సభ్యులపై మంచి అభిప్రాయం ఉందని దానిని అలానే కాపాడుకోవాలని వారు కోరారు. నూతన సంవత్సరం సందర్భంగా పాత్రికేయులకు స్వీట్స్ అందజేశారు. చిన్నారి ఆధ్యతో అధ్యక్షులు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కుదారి మల్లేష్ యాదవ్ లు కేక్ కట్ చేయించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయులు మహావాది సతీష్ కుమార్ ను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కిషన్, సంతోష్, లక్ష్మణ్, నారాయణ, సుభాన్, వాసు, స్వామి, శ్రావణ్, శ్రీనివాస్, రాజబాబు, రాజు, రవీందర్, శంకర్, అజయ్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాల పాటన తప్పనిసరి...

### ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు...



రాజన్న సిరిసిల్ల,,**ఆకాంక్ష జనవరి 1:** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా రోడ్డు భద్రతా నియమాలను కచ్చితంగా పాటించాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు నిచ్చారు. జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహిస్తున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన రోడ్డు భద్రతా నియమాల పోస్టర్లను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం ఆమె ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, విద్యార్థుల నుంచి వాహనదారుల వరకూ ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. ద్విచక్ర వాహన దారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీటు బెల్ట్ ఉపయోగించాలని సూచించారు. ఓవర్ లోడ్‌తో వాహనాలు నడపకూడదని, పరిమితికి మించి ప్రయాణికులను తరలించవద్దని స్పష్టం చేశారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచేందుకు విద్యార్థులతో వ్యాస రచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించాలని, వివిధ వాహన దారులతో ర్యాలీలు చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. రోడ్లపై ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్స్‌ను గుర్తించి, వాటి నివారణకు ఆర్ అండ్ బీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదకర మూలమలుపుల వద్ద తగిన సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నాయని, ఇలాంటి నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రోడ్లపై ప్రయాణించే ప్రతి ఒక్కరూ తమతో పాటు ఇతరుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నియమాలు పాటించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్, మోటారు వాహనాల ఇన్‌స్పెక్టర్ వంశీధర్, పౌర సరఫరాల శాఖ అధికారి చంద్రప్రకాశ్, ఏఎంవీఐలు రజనీదేవి, పృథ్వీరాజ్ వర్మతో పాటు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

### జిల్లా పరిధిలో పోలీస్ యాక్ట్

## అమలు:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే...

సిరిసిల్ల, **ఆకాంక్ష జనవరి 1:** శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని పోలీస్ యాక్ట్ 1861 ప్రకారం నెల రోజుల జనవరి 1వ తేది నుండి 31 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు,ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరదాని నిబంధనలకు విరుద్దంగా డి.జే వినియోగించరాదని తెలిపారు. శాతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.

## దాతృత్వానికి మరో ఉదాహరణ...

### శ్రీహరి జ్ఞాపకార్థంగా సదాశయ ఫౌండేషన్‌కు సౌండ్ సిస్టమ్ బహూకరణ...



ఓదెల,**ఆకాంక్ష జనవరి 1:** పెద్దపల్లి జిల్లా ఓదెల గ్రామానికి చెందిన కీ.శే. క్యాతం శ్రీహరి జ్ఞాపకార్థంగా ఆయన సతీమణి క్యాతం రాజేశ్వరి సదాశయ ఫౌండేషన్ సేవా కార్యక్రమాలకు ఉపయోగపడే విధంగా ఒక పోర్టబుల్ సౌండ్ సిస్టమ్‌ను బహూకరించి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. నూతన సంవత్సర సందర్భంగా ఓదెలలో ఈ సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదాశయ ఫౌండేషన్‌కు అందజేసిన సౌండ్ సిస్టమ్‌ను ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ చేతుల మీదుగా ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి బృందానికి అప్పగించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, కీ.శే. క్యాతం శ్రీహరి జీవితం సమాజ సేవకు అంకితమైందని గుర్తు చేశారు. పరమపదించిన అనంతరం నేత్రదానం చేసిన ఆయన, దాదాపు పది సంవత్సరాల క్రితమే సదాశయ ఫౌండేషన్ ఓదెల బృందానికి సౌండ్ సిస్టమ్‌ను బహూకరించిన మహనీయుడని పేర్కొన్నారు. కాలక్రమంలో ఆ సౌండ్ సిస్టమ్ మరమ్మత్తులకు గురై పనిచేయని పరిస్థితికి చేరిన విషయం తెలుసుకున్న క్యాతం రాజేశ్వరి విశాల హృదయంతో మరో కొత్త సౌండ్ సిస్టమ్‌ను అందించడం అభినందనీయమైన పుణ్య కార్యమని ప్రశంసించారు. డాక్టర్ మేరుగు భీష్మాచారి మాట్లాడుతూ ఫౌండేషన్‌కు చెందిన సౌండ్ సిస్టమ్ పనిచేయడం లేదని క్యాతం రాజేశ్వరికి తెలపగానే ఆమె వెంటనే స్పందించి కొత్త సౌండ్ సిస్టమ్ ఇవ్వడానికి సమ్మతించారని తెలిపారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాల్లో తాను కూడా భాగస్వామిని కావాలనే ఆమె భావన ఆమె ఉన్నతమైన మనసుకు నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ మండల అధ్యక్షులు కొండ్ర వేణు, క్యాతం మల్లేశం, ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, మేరుగు సారంగం, పోలోజు రమేష్, బాలసాని సంతోష్, మేరుగు రాం నారాయణ, జీడి నవీన్ తదితరులు పాల్గొని క్యాతం రాజేశ్వరికి అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు.

## పెద్దపల్లి జిల్లా ఓదెలలో నూతన సేవా ఒరవడి....

### మరణ ధృవీకరణ పత్రాలు స్వయంగా అందజేసిన సర్పంచ్ సతీష్...



ఓదెల,**ఆకాంక్ష జనవరి 1:** పెద్దపల్లి జిల్లా ఓదెల మండల కేంద్రంలో గ్రామ పరిపాలనకు నూతన దిశానిర్దేశం చేస్తూ ఓదెల గ్రామ సర్పంచ్ కానికిరెడ్డి సతీష్ ప్రజాసేవలో ప్రత్యేకత చాటుకున్నారు. ఇటీవలి కాలంలో మృతి చెందిన ముద్దసాని రాజయ్య చెట్ల ఆలోజి తల్లి సాయమ్మ, రామినేని రాయమల్లమ్మ కుటుంబాలకు సర్పంచ్ సతీష్ స్వయంగా వారి నివాసాలకు వెళ్లి మరణ ధృవీకరణ పత్రాలను అందజేశారు. గ్రామపంచాయతీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం ప్రజలకు నేరుగా సేవలు అందించాలనే లక్ష్యంతో సర్పంచ్ సతీష్ చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామంలో ప్రశంసలు అందుకుంటోంది. గతంలో మరణ ధృవీకరణ పత్రాల కోసం గ్రామ పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరగాల్సి వచ్చేదని, కొన్ని సందర్భాల్లో ఆలస్యం కారణంగా నోటరీ ద్వారా దరఖాస్తులు చేసి ఆర్డీవో కార్యాలయాల నుంచి సర్టిఫికెట్లు పొందాల్సిన పరిస్థితి ఉండేదని మృతుల కుటుంబ సభ్యులు గుర్తు చేసుకున్నారు. ప్రస్తుతం ఎలాంటి ఖర్చు లేకుండా, అదనపు ప్రక్రియల అవసరం లేకుండా సర్పంచ్ గారే స్వయంగా తమ ఇళ్లకు వచ్చి మరణ ధృవీకరణ పత్రాలు అందించడం ఎంతో సంతృప్తికరమని వారు తెలిపారు. ఈ విధమైన ప్రజాసేవ గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరమని పాలకవర్గం చేపడుతున్న కార్యక్రమాలు ప్రజల అవసరాలను నేరుగా తీరుస్తున్నాయని కుటుంబ సభ్యులు అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలతో గ్రామాభివృద్ధికి శ్రీకారం చుట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చింతం తిరుపతి, అప్పని తిరుపతి, రాపెల్లి రాజయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు గోపతి ప్రవీణ్, ముద్దసాని కుమారస్వామి క్రాంతి, చేరాలు, బోడకుంట బాలరాజు, పోలోజు రమేష్, కుమార్ తదితరులు పాల్గొని సర్పంచ్ చేపట్టిన సేవా కార్యక్రమాన్ని అభినందించారు.

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డికి

## నూతన సంవత్సర శుభాకాంక్షలు...



ఓదెల,**ఆకాంక్ష జనవరి 1:** పెద్దపల్లి పట్టణంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్వగృహంలో బీఆర్ఎస్ యూత్ ఓదెల మండల అధ్యక్షులు మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయనకు పూల బొకే అందజేసి, స్వీట్స్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దాసరి మనోహర్ రెడ్డి యువతకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యూత్ నాయకులు మద్దెల శ్రీనివాస్, బినవేణి పర్శరాములు, గడ్డం శ్యామ్, కర్నాకంటి అంజన్ రెడ్డి, రాసాల అశోక్, సూత్రాల శ్రవణ్, ఎల్కపల్లి జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు విఫలమైన కాంగ్రెస్ పార్టీ..

### ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం...




గోదావరిఖని,**ఆకాంక్ష జనవరి 1:** రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరలేదని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ విమర్శించారు. నూతన సంవత్సర వేడుకలను 2026 లో దీ=వా పార్టీ శ్రేణులతో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే చందర్ గడిచిన 2025 సంవత్సరం ప్రజలకు ఎన్నో ఒడిదొడుకులు, కష్టాలను తెచ్చిపెట్టిన సంవత్సరమని గుర్తుచేశారు. ప్రత్యేకంగా,రైతులు కార్మికులు, సామాన్య ప్రజలకు ఇచ్చిన హామీలు,పథకాలు కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. 2026లో ఆ హామీలు నెరవేర్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ, నూతన సంవత్సర సందేశంలో పెద్దపల్లి జిల్లాలోని రామగుండం, మంథని, పెద్దపల్లి నియోజకవర్గాల ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్మికులు, కర్షకులు, మహిళలు, వ్యాపారులు, విద్యార్థులు సహా అన్ని వర్గాల ప్రజలు సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.

### కుత్బుల్లాపూర్ లో నూతన

## సంవత్సర వేడుకల్లో అపశృతి...

బిర్యాని తినిన 17 మంది అస్వస్థత..

ఒకరు మృతి

..అపస్మారక స్థితిలో

15 మంది...



హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 1:** మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కుత్బుల్లాపూర్ లో నూతన సంవత్సర వేడుకల్లో అపశృతి చోటు చేసుకుంది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని భవానినగర్ లో రాత్రి 17 మంది కలిసి కొత్త సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. మద్యం తాగి అనంతరం బిర్యాని తినిన 17 మంది అస్వస్థతకు గురయ్యారు. వెంటనే వారిని నారాయణ మల్లారెడ్డి ఆస్పత్రికి తరలించారు. వీరిలో పాండు (53) అనే వ్యక్తి మృతి చెందాడు. అపస్మారక స్థితిలో ఉన్న 15 మందిని చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు.

## జగన్ చేసిన విద్యుత్ పాపాలు

# నేటికి వెంటాడుతున్నాయి : మంత్రి గొట్టిపాటి



అమరావతి,**ఆకాంక్ష జనవరి 1:** విద్యుత్ రంగంపై ఎపి సిఎం చంద్రబాబునాయుడుకు అపార అనుభవం ఉందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం మోపం అని అన్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. దూరదృష్టితోనే ప్రజలపై భారం పడకుండా చూశారని, మాజీ సిఎం వైసిపి జగన్ మోహన్ రెడ్డి చేసిన విద్యుత్ పాపాలు నేటికి వెంటాడుతున్నాయని విమర్శించారు. వైసిపి ఐదేళ్ల విద్యుత్ విధ్వంస భారాన్ని, యూనిట్ విద్యుత్ కు 13 పైసలు తగ్గించి చరిత్ర సృష్టించామని తెలియజేశారు. గత వైసిపి ప్రభుత్వం ప్రజలపై..రూ.32, 166 కోట్ల భారం ట్రూఆప్ భారం మోపిందని, భవిష్యత్ లో విద్యుత్ ఛార్జీలు మరింత తగ్గించేలా ప్రణాళికలు చేస్తున్నామని గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు.

# బంగ్లాదేశ్‌లో హిందువులపై కొనసాగుతున్న దాడులు...

## మరో హిందువుపై దాడి...



న్యూఢిల్లీ,**ఆకాంక్ష జనవరి 1:** బంగ్లాదేశ్‌లో హిందువులపై దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా మరో హిందువుపై దాడి చేశారు. డిసెంబర్ 31న షరియత్‌పూర్ జిల్లాలో ఒక హిందూ వ్యక్తిపై ఆయుధాలతో హింసాత్మక మూక దాడి చేసింది. ఆ తర్వాత ఒంటికి నిప్పంటించడంతో అతను తీవ్రంగా గాయపడినట్లు సమాచారం. మీడియా నివేదికల ప్రకారం, బాధితుడిని 50 ఏళ్ల ఖోకన్ దాస్‌గా గుర్తించారు. అతను ఇంటికి తిరిగి వస్తుండగా, కొందరు దుండగులు అతన్ని చుట్టుముట్టారు. పదునైన ఆయుధాలతో అతనిపై దాడి చేసి ఆ తర్వాత నిప్పంటించారు. దీంతో అతను తీవ్ర గాయాల పాలయ్యాడు. కాగా, గత 15 రోజుల్లో బంగ్లాదేశ్‌లో హిందువులపై జరిగిన నాల్గవ దాడి ఇది. మొదట, డిసెంబర్ 18న, మైమెన్‌సింగ్‌లో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని ఒక మూక దారుణంగా చంపింది. ఆ తర్వాత అతని మృతదేహాన్ని రోడ్డు మధ్యలో ఉన్న ఒక చెట్టుకు వేలాడదీసి నిప్పంటించారు. ఇక, డిసెంబర్ 24న, బంగ్లాదేశ్‌లోని కాలిమోహర్ యూనియన్‌లోని హుస్సేన్‌దంగా ప్రాంతంలో ఒక మూక 29 ఏళ్ల అమృత్ మోండల్‌ను కొట్టి చంపినట్లు ఆరోపణలు వచ్చాయి. మైమెన్‌సింగ్‌లోని భలుకాలోని ఒక టెక్స్‌టైల్ ఫ్యాక్టరీలో జరిగిన మరో సంఘటనలో ఒక హిందూ యువకుడిని అతని సహోద్యోగి తుపాకీతో కాల్చి చంపాడు. ఇలా హిందువులపై వరుస దాడులు జరగడం ఆందోళన కలిగిస్తోంది.

# నన్ను సేఫ్ గా మీరు మీ కార్లో మా ఇంటికి పంపించండి....

## నడిరోడ్డుపై పడుకుని హంగామా సృష్టించిన యువకుడు...

## న్యూ ఇయర్ వేడుకల్లో ‘మందుబాబుల వీరంగం...

## పోలీసులకు తలనొప్పిగా మారిన యువత హంగామా....



హైదరాబాద్,**ఆకాంక్ష జనవరి 1:** న్యూ ఇయర్ వేడుకల సందర్భంగా నగరంలో కొంత మంది యువకులు అతి తాగిన మద్యంతో రోడ్లపై హంగామా చేస్తూ పోలీసులతో వాగ్వాదాలు చేసే ఘటనలు వెల్లువెత్తాయి. ముఖ్యంగా హయత్‌నగర్, వనస్థలిపురం ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల సమయంలో యువకుల్లో కొందరు పోలీసులకు చుక్కలు చూపించినట్లు సమాచారం. హయత్ నగర్‌లో జరిగిన ఘటనా ప్రకారం, ఫుల్ గా మద్యం సేవించిన ఓ యువకుడు తన బైక్‌తో రోడ్లపై వెళ్తుండగా, ట్రాఫిక్ పోలీసులు తనని డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్‌కు ఆహ్వానించారు. పరీక్షలో అతను ఫుల్‌గా మద్యం సేవించినట్లు తేలింది. పోలీసులు అతని వాహనాన్ని సీజ్ చేసినప్పటికీ, ఇంటికి వెళ్లడానికి ర్యాపిడో



బుక్ చేసుకోవాలన్న అతని ప్రయత్నాలు విఫలమయ్యాయి.అప్పటికే అసహనం వ్యక్తం చేసిన యువకుడు, “నన్ను సేఫ్ గా ఇంటికి పంపండి. మీరు కార్లో పంపించండి. లేకుంటే రోడ్లపై కూర్చుంటా” అని పోలీసులపై వాగ్వాదానికి దిగాడు. పోలీసులు శాంతియుతంగా పరిస్థితిని అదుపులో ఉంచి అతన్ని గృహోపాధికి వెళ్ళేలా చేయడానికి ప్రయత్నించినప్పటికీ, అతను మద్దతు ఇవ్వలేదు.ఇటీవల వనస్థలిపురం ప్రాంతంలో మరో ఘటనలో, డ్రంక్ డ్రైవ్ తనిఖీ సమయంలో ఒక వ్యక్తి నడిరోడ్డుపై పడుకుని హంగామా చేసాడు. పోలీసులు అతనిపై చేయి చేసుకున్నారని తాను మద్యం సేవించలేదని వాదిస్తూ ఉల్లాసం చేశాడు. అయితే ట్రాఫిక్ పోలీసులు ఈ ఆరోపణలను ఖండించి, సివిల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సివిల్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకునే ముందు ఆ వ్యక్తి పరారయ్యాడు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకల సమయంలో మద్యం హంగామాలు, పోలీసులతో వాగ్వాదాలు సామాన్యమయ్యే పరిస్థితిగా మారుతున్నాయి. ప్రజలు సురక్షితంగా వేడుకలలో పాల్గొనడం, రోడ్లపై నియంత్రణ తప్పక పాటించడం అతి అవసరం అని పోలీసులు హెచ్చరించారు.

## రైలులో సీటు దొరక లేదని

# ప్రాణాలకు తెగించిన ఓ ప్రయాణికుడు...



మంచిర్యాల, జనవరి 1(ఆకాంక్ష) : గోరఖ్‌పూర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తి, సీటు లభించలేదనే కారణంతో రైలులోని రెండు బోగీల మధ్య కూర్చొని ప్రమాదకరంగా ప్రయాణం చేశాడు. ఈ దృశ్యాన్ని గమనించిన సహ ప్రయాణికులు అప్రమత్తమై రైల్వే అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న మంచిర్యాల రైల్వే పోలీసులు వెంటనే చర్యలు తీసుకుని రైలును ఆపించి, ఆ వ్యక్తిని సురక్షితంగా కిందికి దించారు. అనంతరం అతడిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. అయితే విచారణలో అతడు పోలీసుల ప్రశ్నలకు పొంతన లేని సమాధానాలు ఇవ్వడంతో అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ఘటనపై మరింత లోతైన విచారణ కొనసాగిస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.ప్రాణాలకు ముప్పు కలిగించే విధంగా రైళ్లలో ప్రయాణించడం నేరమని, ఇటువంటి సాహసాలు ఇతర ప్రయాణికుల భద్రతకూ ప్రమాదకరమని అధికారులు హెచ్చరించారు. ప్రయాణికులు నిబంధనలను పాటిస్తూ సురక్షిత ప్రయాణానికి సహకరించాలని రైల్వే శాఖ సూచించింది.

# ఢిల్లీలో 56 శాతం పెరిగిన డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు...

న్యూఢిల్లీ, **ఆకాంక్ష జనవరి 1:** దేశ రాజధాని ఢిల్లీలో కొత్త సంవత్సరం వేళ డ్రంకెన్ డ్రైవింగ్ కేసులు గత ఏడాదితో పోలిస్తే 56 శాతం పెరిగినట్లు పోలీసులు వెల్లడించారు. న్యూ ఇయర్ వేళ 868 డ్రంకెన్ డ్రైవింగ్ చలాన్లు జారీ చేసినట్లు పోలీసులు చెప్పారు. గత ఏడాది ఇదే రోజు ఆ సంఖ్య 558గా ఉన్నట్లు పేర్కొన్నారు. పటిష్టమైన రీతిలో ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయడం వల్ల కేసుల సంఖ్య పెరిగినట్లు అధికారులు వెల్లడించారు. డ్రంకెన్ డ్రైవింగ్, స్పీడింగ్, మోటార్‌సైకిల్ స్టంట్స్, ప్రమాదకర ఉల్లంఘనలను అడ్డుకునేందుకు ప్రత్యేక ట్రాఫిక్ బృందాలను మోహరించినట్లు అధికారులు చెప్పారు. మద్యం సేవించి వాహనం నడిపిన కేసులు పెరగడం ఆందోళనకరమే అని కొందరన్నారు. డిసెంబర్ 31వ తేదీ రాత్రంతా అనేక ప్రదేశాల్లో బ్రీత్ అనలైజర్ పరీక్షలు నిర్వహించినట్లు పోలీసులు చెప్పారు.చెకింగ్‌ను తప్పించుకునే బైకర్‌లను పట్టుకునేందుకు అనేక చోట్ల చెక్‌పాయింట్లను ఏర్పాటు చేశామన్నారు. సీసీటీవీ నిఘా ద్వారా సమర్థవంతంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డ్రైవ్ కొనసాగించినట్లు చెప్పారు. న్యూ ఇయర్ సంబరాల నేపథ్యంలో ఢిల్లీ పోలీసు శాఖ అదనంగా సుమారు 20 వేల సిబ్బందిని శాంతి, భద్రతల కోసం మోహరించింది. జనం రద్దీగా ఉండే ప్రదేశాలైన కన్నాట్ ప్లేస్, హౌజ్ ఖాస్,ఏరోసిటీ వద్ద ప్రత్యేక నిఘా పెట్టారు. కేవలం జరిమానా విధించడం మాత్రమే కాదు అని, మద్యం తాగి వాహనం నడపరాదు అన్న బలమైన సందేశాన్ని ఇవ్వాలన్న ఉద్దేశంతో పకడ్బందీగా ప్లాన్ అమలు చేసినట్లు పోలీసులు వెల్లడించారు.

## స్విట్జర్లాండ్‌లో జరిగిన

# న్యూఇయర్ పార్టీలో తీవ్ర విషాదం...

## బార్‌లో పేలుడు సంభవించింది 40 మందిమృతి...



న్యూఢిల్లీ, **ఆకాంక్ష జనవరి 1:** స్విట్జర్లాండ్‌లో జరిగిన న్యూఇయర్ పార్టీలో తీవ్ర విషాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. స్కీ రిసార్ట్ పట్టణం క్రాన్స్ మోంటానా లోని ఒక బార్‌లో పేలుడు సంభవించింది. ఈ ఘటనలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. ఇప్పటి వరకూ 40 మంది ప్రాణాలు కోల్పోయినట్లు స్థానిక మీడియా నివేదించింది.లే కాన్స్టెలేషన్ అనే బార్‌లో గురువారం తెల్లవారుజామున 1:30 గంటల సమయంలో పేలుడు సంభవించింది. ప్రమాద సమయంలో బార్‌లో 100 మందికిపైగా ఉన్నారు. పేలుడు తర్వాత పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. కాసేపటికే మంటలు బార్ మొత్తం వ్యాపించడంతో ప్రమాద తీవ్రత పెరిగింది. కొత్త ఏడాది రోజున ఈ ఘటన అనేక కుటుంబాల్లో విషాదాన్ని మిగిల్చింది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం అక్కడ రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# విద్యార్థులకు డ్రగ్స్ సరఫరా..

## డాక్టర్ సహా ఏడుగురు అరెస్ట్...



తిరువనంతపురం **ఆకాంక్ష జనవరి 1:** విద్యార్థులు, డాక్టర్లకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న ముఠాను పోలీసులు పట్టుకున్నారు. ఎండీఎంఏ, హైబ్రిడ్ గంజాయి, ఇతర మత్తుపదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. ఒక డాక్టర్ సహా ఏడుగురిని అరెస్ట్ చేశారు. కేరళ రాజధాని తిరువనంతపురంలో ఈ సంఘటన జరిగింది. విద్యార్థులు, డాక్టర్లకు కొందరు వ్యక్తులు డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు జిల్లా యాంటీ-నార్కోటిక్స్ స్పెషల్ యాక్షన్ ఫోర్స్‌కు సమాచారం అందింది.కాగా, కనియాపురం తోపిల్ ప్రాంతంలోని అద్దె ఇంటిలో డ్రగ్స్ సరఫరాదారులు నివసిస్తున్నట్లు యాంటీ-నార్కోటిక్స్ అధికారులకు తెలిసింది. దీంతో ఆ ఇంటిని చుట్టుముట్టి రైడ్ చేశారు. ఆ ఇంట్లో సోదాలు చేశారు. నాలుగు గ్రాముల ఎండీఎంఏ, గ్రాము హైబ్రిడ్ గంజాయి, వంద గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.మరోవైపు ఏడుగురు నిందితులను అధికారులు గుర్తించారు. డాక్టర్ విఘ్నేష్ దాతన్, డెంటల్ విద్యార్థిని హలీనా, ఐటీ ఉద్యోగి అవినాష్, అసిమ్, అజిత్, అన్సియా, హరీష్‌ను అరెస్ట్ చేశారు. అసిమ్, అజిత్, అన్సియా గతంలో అనేక మాదకద్రవ్యాల కేసుల్లో నిందితులుగా ఉన్నారని నిర్ధారించారు.కాగా, నిందితులకు చెందిన రెండు కార్లు, రెండు బైకులతో పాటు పది మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గతంలో ఈ బృందాన్ని అడ్డగించే ప్రయత్నం విఫలమైందని పోలీస్ అధికారి తెలిపారు. పోలీస్ వాహనాన్ని కారుతో ఢీకొట్టి నిందితులు పారిపోయినట్లు వెల్లడించారు.

## ఫిబ్రవరి 1 నుంచి పెరుగనున్న

# సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు...



న్యూఢిల్లీ **ఆకాంక్ష జనవరి 1:** సిగరెట్లు, బీడీలు, పాన్ మసాలా ధరలు పెరుగనున్నాయి. వాటిపై జీఎస్టీతోపాటు అదనపు సెస్ విధించనున్నారు. ఫిబ్రవరి 1 నుంచి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.పొగాకు ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం, పాన్ మసాలాపై కొత్త సెస్సు విధించనున్నట్లు పేర్కొంది.కాగా, ఫిబ్రవరి 1 నుంచి పాన్ మసాలా, సిగరెట్లు, పొగాకు ఉత్పత్తులపై 40 శాతం జీఎస్టీ విధిస్తారు. బీడీలపై 18 శాతం జీఎస్టీ ఉంటుంది. అలాగే పొగాకు, సంబంధిత ఉత్పత్తులపై అదనపు ఎక్సైజ్ సుంకం కూడా విధిస్తారు. పాన్ మసాలాపై ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్సు ఉంటుంది. గతంలో ఉన్న కంపన్‌సేషన్ సెస్సు స్థానంలో ఈ కొత్త సెస్సు అమలు చేస్తారు. మరోవైపు చూయింగ్ టొబాకో, జర్దా సెంటెడ్ టొబాకో, గుట్కా ప్యాకింగ్ యంత్రాలు (సామర్థ్య నిర్ధారణ, సుంకం వసూలు) నియమాలను కూడా కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ బుధవారం వెల్లడించింది. దీంతో వాటి తయారీ మెషిన్స్‌పై కూడా అదనపు పన్నులు ఉంటాయి. అయితే పాన్ మసాలా తయారీపై కొత్తగా ఆరోగ్య, జాతీయ భద్రతా సెస్, పొగాకుపై ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి అనుమతించే రెండు బిల్లులను డిసెంబర్‌లో పార్లమెంట్ ఆమోదించింది.

## సబితా ఇంద్రారెడ్డిని కలిసి శుభాకాంక్షలు

## తెలిపిన భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు...



హైదరాబాద్, **ఆకాంక్ష జనవరి 1:** 2026 ఆంగ్ల నూతన సంవత్సరం సందర్భముగా గురువారం మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డినీ మరియు రాజేంద్ర నగర్ నియోజకవర్గ ఇంచార్జి, రాష్ట్ర పార్టీ యువ నాయకుడు పట్లోల్ల కార్తీక్ రెడ్డి లను మర్యాద పూర్వకముగా భారత రాష్ట్ర సమితి పార్టీ స్థానిక నాయకులు కలుసుకొని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. తత్ పర్యంతం నూతన సంవత్సర కేక్ కట్ చేయించడం జరిగినది. ఈ సందర్భముగా విచ్చేసిన పార్టీ నాయకులకు, కార్య కర్తలకు, అభీమాను లకు అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఆ తరువాత పార్టీ మణికొండ యువ నాయకుడు ఉసేన్ జన్మదిన వేడుకల సందర్భముగా సహచర మిత్రులతో పాటు సబితా ఇంద్రారెడ్డి, కార్తీక్ రెడ్డి లు శు భాశీస్సులు అంద జేయడం, దుశ్శాలువ్వాతో సన్మానించారు.

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజకీయ

# కార్యదర్శి గా బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్...




హైదరాబాద్,**ఆకాంక్ష జనవరి 1:** తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాజకీయ కార్యదర్శి గా బయ్యా వెంకటేశ్వర్లు యాదవ్ నియమితులైనారు .ఈ మేరకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధినేత,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న రాజకీయ కార్యదర్శి గా నియమిఇస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. మేడ్చల్ జిల్లా ఉప్పల్ నియోజకవర్గం,కుషాగూడ డివిజన్ కు చెందిన బయ్య వెంకటేశ్వర్లు యాదవ్ తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఏర్పాటులో హితోదిక కృషి చేసారు. ఈ సందర్భంగా బయ్య వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... నాకు అప్పగించిన ఈ బాధ్యత పట్ల పూర్తి నిబద్ధత నిజాయితీగా పని చేస్తానని నాతోటి రాష్ట్ర కమిటీ మిత్రులతో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకుంటు,పార్టీనీ, పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే భయ్యా వెంకటేశ్వర్లు గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ క్యాలెండర్ మరియు పార్టీ సంబంధించిన స్టిక్కర్స్ ఆవిష్కరణ పార్టీ అధినేత ఎమ్మెల్సీ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈసందర్భంగా పార్టీ అధినేత ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ బందారపు నర్సయ్య , రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలబోయన ఓదేలు యాదవ్,రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బొడ్డుపల్లి చంద్రశేఖర్ , రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కొట్ల వాసుదేవ్ మరియు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## నూతన మండల విద్యాధికారిగా

# రాజగోపాల్ రెడ్డి బాధ్యతల స్వీకరణ...





కొమురవెల్లి,**ఆకాంక్ష జనవరి 1:** రాయపోల్ మండల విద్యాశాఖకు నూతనంగా నియమితులైన రాజగోపాల్ రెడ్డి అధికారికంగా మండల విద్యాధికారిగా పదవి బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగు పరచడమే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.విద్యార్థుల్లో నైపుణ్యాభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తూ, బోధనలో నాణ్యత పెంపొందించే దిశగా కార్యాచరణ చేపడతామని తెలిపారు. ఉపాధ్యాయుల మధ్య సమన్వయం పెంచి, ప్రభుత్వ విద్యా పథకాలను సమర్థంగా అమలు చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తానని రాజగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.విద్యా రంగ అభివృద్ధి సాధ్యపడాలంటే అధికారులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమిష్టి సహకారం అత్యంత అవసరమని ఆయన అన్నారు. ప్రతి పాఠశాల విద్యార్థి విద్యా ప్రగతిపై ప్రత్యేక దృష్టి పెట్టి, ఫలితాల మెరుగుదలకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కొత్త ఎంఈఓ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, అనాజీపూర్ ప్రధానోపాధ్యాయులు నిర్మల, వడ్డేపల్లి ప్రధానోపాధ్యాయులు గోవర్ధన్, రామసాగర్ ప్రధానోపాధ్యాయులు రాజ్‌కుమార్‌తో పాటు ఉపాధ్యాయ బృందం, సీఆర్‌పీలు స్వామి, యాదగిరి, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లెందులో మేకల ట్రాలీ పల్టీ 15 మేకలు మృతి....



ఇల్లెందు,**ఆకాంక్ష జనవరి 1:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన సంచార మేకలను మేత కోసం పలు ప్రాంతాలకు తరలిస్తున్న మినీ ట్రాలీ ప్రమాదవశాత్తు పల్టీ కొట్టిన ఘటనలో 15 మేకలు మృతి చెందాయి. ఈ దుర్ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందు మండలం పోచారం తండా సమీపంలోని పోచారం గుట్ట వద్ద గురువారం ఉదయం చోటు చేసుకుంది.గుండాల మండలం శెట్టిపల్లి నుంచి పోచారం తండా మీదుగా మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన మేకలను తీసుకెళ్తున్న ట్రాలీ, పోచారం గుట్ట సమీపానికి చేరుకున్న సమయంలో అదుపుతప్పి రోడ్డుపై పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ట్రాలీ డ్రైవర్ స్వల్ప గాయాలతో బయటపడగా, వాహనంలో ఉన్న 15 మేకలు అక్కడికక్కడే మృతి చెందాయి.సమాచారం అందుకున్న స్థానికులు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృత మేకలతో యజమానులకు భారీ నష్టం వాటిల్లినట్లు సమాచారం. ఘటనపై సంబంధిత అధికారులు వివరాలు సేకరిస్తున్నారు.

# నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తిలో విషాదం...

## భర్త మృతిని తట్టుకోలేక ఇద్దరు పిల్లలకు విషం కలిపిన తల్లి...

## తల్లి, కూతురు మృతి...



నాగర్ కర్నూల్ టౌన్, **ఆకాంక్ష జనవరి 1:** నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో గుండెను కలిచివేసే విషాద ఘటన చోటుచేసుకుంది. భర్త మృతిని తట్టుకోలేక ఓ తల్లి తన ఇద్దరు పిల్లలకు అన్నంలో విషం కలిపి తినిపించి, తాను కూడా విషం సేవించిన దారుణ సంఘటన గురువారం మధ్యాహ్నం జరిగింది. ఈ ఘటనలో తల్లి, కూతురు మృతి చెందగా, కుమారుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. వివరాల ప్రకారం, కల్వకుర్తి పట్టణంలోని హైదరాబాద్ చౌరస్తాలో బుక్ సెంటర్ నిర్వహిస్తున్న భీంశెట్టి ప్రకాష్ (47) గత నెల రోజుల క్రితం గుండెపోటుతో మృతి చెందాడు. భర్త మరణంతో తీవ్ర మానసిక ఒత్తిడికి లోనైన ఆయన భార్య భీంశెట్టి ప్రసన్న (38) తీవ్ర నిరాశలోకి వెళ్లినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో గురువారం మధ్యాహ్నం తన కూతురు మేఘన (13), కుమారుడు అశ్రీత్ రాం (15)లకు అన్నంలో విషం కలిపి తినిపించి, అనంతరం ఆమె కూడా అదే అన్నాన్ని తిన్నది.కొంతసేపటికి ప్రసన్న సోదరుడు ఇంటికి వచ్చి తలుపులు తీయగా, ముగ్గురు అచేతన స్థితిలో పడి ఉండటాన్ని గమనించాడు. వెంటనే వారిని హుటాహుటిన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విష మించడంతో ప్రసన్న, ఆమె కూతురు మేఘన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. కుమారుడు అశ్రీత్ రాం పరిస్థితి నిలకడగా ఉండి చికిత్స కొనసాగుతోందని వెల్లడించారు.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఆసుపత్రికి చేరుకుని వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. భర్త మృతి అనంతరం కుటుంబం ఎదుర్కొన్న మానసిక, ఆర్థిక ఒత్తిళ్ల నేపథ్యంలో ఈ దారుణ ఘటన చోటు చేసుకున్నట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైంది. కల్వకుర్తి పట్టణంలో ఈ ఘటన తీవ్ర విషాదాన్ని నింపింది.

## వికసిత్ భారత్”గా తీర్చిదిద్దే దిశగా

# ప్రతి ఒక్కరూ భాగస్వాములై కృషి చేయాలి...

## బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు...



హైదరాబాద్ **ఆకాంక్ష జనవరి 1:** “వికసిత్ భారత్”గా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై కృషి చేయాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు పిలుపు నిచ్చారు. భారతదేశ ప్రజలందరికి, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి 2026 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు గారు తెలిపారు.2025 సంవత్సరంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దృఢమైన, దూరదృష్టి గల నాయకత్వంలో భారతదేశం అన్ని రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధిస్తూ ముందుకు సాగింది. అదే స్ఫూర్తితో, వారి అడుగుజాడల్లో నడుస్తూ 2026లో భారతదేశాన్ని “వికసిత్ భారత్”గా తీర్చిదిద్దే దిశగా ప్రతి ఒక్కరూ భాగస్వాములై కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.భారత్ ప్రస్తుతం 4.18 ట్రిలియన్ డాలర్ల జీడీపీతో జపాన్‌ను అధిగమించి ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. త్వరలోనే ప్రపంచంలో మూడో స్థానానికి చేరుకునే దిశగా దేశం వేగంగా ముందుకెళ్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ 2026 నూతన సంవత్సరంలో మనందరం “నేషన్ ఫస్ట్” అనే భావనతో దేశానికి మన జీవితాన్ని అంకితం చేస్తూ, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి చూపిన మార్గంలో నడుచుకుంటూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికసిత్ భారత్ లక్ష్యం సాధన దిశగా ముందడుగు వేయాలని ఆయన ఆకాంక్షించారు.

"పీరియడ్స్? పెయిన్" భరించలేకున్నారా?

# ఆ టైంలో ఏం చేయాలంటే!

నెలసరిలోనూ ఉల్లాసంగా - పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న నిపుణులు!



పీరియడ్స్ టైంలో పలు ఆరోగ్య సమస్యలు ఎదురవడం సర్వసాధారణం. ఇలాంటప్పుడు కడుపునొప్పి, నడుంనొప్పి, చిరాకు, ఒత్తిడి, ఆందోళన లాంటి సమస్యలతో చాలామంది ఇబ్బంది పడుతుంటారు. అయితే, ఈ సమస్యల నుంచి ఉపశమనం పొంది సౌకర్యంగా, ఉల్లాసంగా ఉండాలంటే కొన్ని చిట్కాలు పాటించాలంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం!

### వేడి నీళ్ల బాటిల్‌తో :

పీరియడ్స్ టైంలో కొంతమంది పొత్తి కడుపు నొప్పితో బాధపడుతుంటారు. ఈ నొప్పిని భరించలేక కొందరు పెయిన్ కిల్లర్స్ వేసుకుంటారు. కానీ, వీటిని తరచూ వాడడం అంత మంచిది కాదంటున్నారు నిపుణులు. కాబట్టి, ఇలాంటి మాత్రలకు బదులు హీట్ ప్యాక్ లేదా వేడి నీళ్ల బాటిల్‌తో కాపడం పెడితే నొప్పిని దూరం అవుతుంది. ఆ తర్వాత కాస్త గోరువెచ్చటి నీటితో స్నానం చేసినా మనసుకు ప్రశాంతంగా ఉండటంతో పాటు హాయిగా నిద్రపడుతుంది. హీటింగ్ ప్యాడ్, వేడి నీటి బాటిల్ లేదా మీ పొత్తి కడుపుపై ??హీట్ ప్యాచ్ ఉపయోగించడం వల్ల ఎళీళీతు నొప్పులు తగ్గుతాయని %ఖుఎశీఎ్రీఅఅఅఎ% అధ్యయనం పేర్కొంది.

### మసాజ్ మంచిదే :

నెలసరి సమయంలో వచ్చే నడుంనొప్పి, కడుపునొప్పి, కాళ్లు లాగడం, ఇతర ఒంటి నొప్పుల నుంచి ఉపశమనం పొందడానికి అత్యవసర నూనెలు ఎంతగానో సహాయపడతాయట. ఈ క్రమంలో నొప్పి వచ్చే చోట పెప్పర్‌మెంట్, రోజ్‌మేరీ, లావెండర్ ఇలా ఏదో ఒక ఎసెన్షియల్ ఆయిల్‌తో కాస్త మర్దనా చేస్తే త్వరిత ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు

### ఈ ఆహారం :

ఇలాంటి సమయంలో మనం తీసుకునే ఆహారంలో కూడా కొన్ని మార్పులు చేసుకోవాలి. ఇందుకోసం క్యాల్షియం విరివిగా లభించే పాలు, పాల పదార్థాలు, పాలకూర, తృణధాన్యాలు, గింజలు, విత్తనాలు వంటివి మన రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవాలంటున్నారు నిపుణులు. ఇవి నెలసరి సమయంలో వచ్చే నొప్పిని తగ్గించడంతో పాటు మూడ్ స్వింగ్స్, ఆహారం ఎక్కువగా తినాలన్న కోరికను అదుపు చేయడంలో తోడ్పడతాయట. అలాగే, సాయంత్రం స్నాక్స్ సమయంలో నూనె పదార్థాలు కాకుండా విటమిన్లు, ఖనిజాలు ఎక్కువగా లభించే నట్స్, పండ్లు, కాయగూరలు తీసుకోవడం వల్ల జీవక్రియల పనితీరు మెరుగుపడుతుందట. అంతేకాకుండా, మెగ్నీషియం ఎక్కువగా ఉండే డార్క్ చాక్లెట్ తీసుకోవడం వల్ల శరీరంలో ఎండార్ఫిన్లు విడుదలై మనసును ఉత్తేజపరుస్తాయని నిపుణులు అంటున్నారు. ఈ క్రమంలో టీ, కాఫీ, ఉప్పు, మసాలా పదార్థాలను తగ్గించాలని సూచిస్తున్నారు.

పీరియడ్స్ టైంలో వచ్చే నొప్పులను తగ్గించుకోవడానికి తాజా పండ్లు, ఆకుకూరలు, మొలకెత్తిన గింజలు, డ్రై ఫ్రూట్స్, ఎక్సర్?సైజ్ చేయడం వల్ల కడుపునొప్పి, నడుం నొప్పి వంటివి తగ్గుతాయి - డా. వింధ్య, అబ్స్?స్ట్రిషియన్ గైనకాలజిస్ట్

### గోరువెచ్చటి నీళ్లు :

అంతేకాదు, పీరియడ్స్? టైంలో నీళ్లు ఎక్కువగా తాగాలి. గోరువెచ్చటి నీళ్లు తాగితే మరింత ఉపశమనం కలుగుతుందని నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల బాడీలో నొప్పి ఉన్న కండరాలకు రక్తప్రసరణ సక్రమంగా జరిగి నొప్పి నుంచి ఉపశమనం కలిగే అవకాశం ఉందట. ఇక నీటి శాతం ఎక్కువగా ఉండే కీరా దోస, పుచ్చకాయ వంటి తాజా పండ్లు, కాయగూరలు ఎక్కువగా తీసుకోవాలని సూచిస్తున్నారు.

### కాస్త పని చెప్పండి :

ఈ టైంలో ఏ పని చేయాలన్నా శరీరం సహకరించదు. అలసట, చిరాగ్గా ఉంటుంది. ఈ నేపథ్యంలో చిన్న చిన్న వ్యాయామాలు, యోగా, ధ్యానం వంటివి చేయడం చాలా మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. వీటివల్ల శరీరానికి శక్తి అందడంతో పాటు పీరియడ్స్ టైంలో ఎదురయ్యే ఒత్తిడి, మూడ్ స్వింగ్స్, తదితర సమస్యల నుంచి ఉపశమనం కలుగుతుందట. అయితే, మీరు ఎంచుకునే ఎక్సర్?సైజ్?లు పొత్తి కడుపు, నడుముపై ఒత్తిడి పడకుండా చూసుకోవడం మంచిది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## ముంబయి ఓపెనర్?కు తీవ్ర గాయం

## హాస్పిటల్?కు తరలింపు- షాక్?లో ఫ్యాన్స్

విజయ్ హజారేలో రఘువంశీకి తీవ్ర గాయం- మైదానంలోనే నొప్పితో విలవిల్లాడిన క్రికెటర్- మూడో మ్యాచ్?కు డౌటే!



విజయ్ హజారే ట్రోఫీలో మ్యాచ్?లు రసవత్తరంగా సాగుతున్న సమయంలో ముంబయి జట్టుకు భారీ షాక్ తగిలింది. ఆ జట్టు ఓపెనింగ్ బ్యాటర్ అంగ్‌క్రిష్ రఘువంశీ తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని హాస్పిటల్?కు తరలించారు. అతడి గాయం తీవ్రత ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతానికి అతడి ఆరోగ్య పరిస్థితిపై ఇంకా అప్డేట్ రావాల్సి ఉంది. దీంతో ముంబయి అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు.

### ఇదీ జరిగింది

ఈ టోర్నీలో ఇవాళ రెండో విడత మ్యాచ్?లు జరుగుతున్నాయి. అందులో భాగంగా శుక్రవారం ముంబయి జట్టు జైపూర్ వేదికగా ఉత్తరాఖండ్?తో తలపడింది. ఈ మ్యాచ్?లో డీప్ మిడ్?వికెట్? వద్ద ఫీల్డింగ్ చేస్తున్న అతడు 30వ ఓవర్లో క్యాచ్ కోసం ప్రయత్నించి డైవ్ కొట్టాడు. దీంతో అతడి మెడ భాగంలో తీవ్ర గాయమైంది. మైదానంలోనే నొప్పితో రఘువంశీ విలవిల్లాడాడు. ఫిజియోలు వచ్చి పరిశీలించి అతడిని స్ట్రెచర్‌పై బయటకు తీసుకెళ్లారు. అనంతరం రఘువంశీని చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్?గా మారింది. హాస్పిటల్?లో రఘువంశీకి సిటీ స్కానింగ్? చేసినట్లు తెలుస్తోంది. దీంతోపాటు మరికొన్ని టెస్టులు చేయనున్నారు. ట్రీట్?మెంట్?కు సంబంధించి ప్రస్తుతానికి ఇంకా అప్డేట్ రావాల్సి ఉంది. అయితే ముంబయి ఈనెల 29న మూడో మ్యాచ్?లో ఛత్తీస్?గఢ్?తో తలపడాల్సి ఉంది. కానీ రఘువంశీ గాయం తాలూకు దెబ్బ తీవ్రమైనదే అని తెలుస్తోంది. రెండు రోజుల్లో కోలుకోవడం దాదాపుగా అసాధ్యంగా కనిపిస్తుంది. దీంతో మూడో మ్యాచ్?కు అతడు దూరం అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 51 పరుగుల తేడాతో ముంబయి జట్టు విజయం సాధించింది. 332 పరుగుల ఛేదనలో ఉత్తరాఖండ్? ఓవర్లన్నీ ఆడి 280-9 స్కోర్?కే పరిమితమైంది. తొలుత బ్యాటింగ్ చేసిన ముంబయి నిర్?త 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 331 పరుగులు చేసింది. ఓపెనర్?గా దిగిన రఘువంశీ (11) స్వల్ప స్కోర్?కే ఔటయ్యాడు. ఇక గతమ్యాచ్?లో సెంచరీ సాధించిన స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ (0) ఈ మ్యాచ్?లో డకౌటై నిరాశ పర్చాడు. యువ ఆటగాడు ముషీర్ ఖాన్ (55 పరుగులు), సరఫరాజ్ ఖాన్ (55 పరుగులు), హార్దిక్ తోమర్ (93 పరుగులు) హాఫ్ సెంచరీలతో ఆకట్టుకున్నారు. షమ్స్ ములానీ (48 పరుగులు) రాణించాడు. ఉత్తరఖాండ్ బౌలర్లలో దేవేంద్ర సింగ్ బోరా 3, నాగర్‌కోటి, మయాంక్ మిశ్రా, సుచిత్, యువరాజ్ చౌదరి తలో 1 వికెట్ దక్కించుకున్నారు. రెండో విడత మ్యాచ్?ల్లో రాణించి బ్యాటర్లు

### రింకు సింగ్ సెంచరీ

రాజ్‌కోట్ వేదికగా ఉత్తరప్రదేశ్- చండీగఢ్ జట్లు తలపడ్డాయి.

# ఆంధ్రప్రదేశ్ 2025: కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై ప్రత్యేక కథనం




2025లో 11.28 శాతం ఆర్థిక వృద్ధిరేటు
సూపర్ సిక్స్ పథకాల ద్వారా కోట్లాది మందికి
సంక్షేమ ఫలాలు, నేరుగా నగదు బదిలీ
విశాఖ సీఐఐ సదస్సు ద్వారా రూ.13.25 లక్షల
కోట్ల విలువైన పెట్టుబడుల ఒప్పందాలు
మెగా డీఎస్సీ, పోలీస్ నియామకాలతో
యువతకు ప్రభుత్వ ఉద్యోగాల కల్పన
అమరావతి, పోలవరం పనుల్లో పురోగతి,
గ్రామీణ మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి
సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా 2026లో
మరిన్ని కార్యక్రమాలకు సిద్ధమవుతున్న ప్రభుత్వం

2024లో చారిత్రక తీర్పుతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వానికి తొలి ఆరు నెలలు వ్యవస్థలను చక్కదిద్దడానికే సరిపోయింది. ఆర్థికంగా, పరిపాలనపరంగా ఎదురైన సవాళ్లను అధిగమించి, 2025లో రాష్ట్రం ఒక స్పష్టమైన అభివృద్ధి బాట పట్టింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని ప్రభుత్వం కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ, విభజనానంతర ఆంధ్రప్రదేశ్‌ను తిరిగి ప్రగతి పథంలో నడిపించేందుకు ఈ ఏడాదిని ఒక వేదికగా మార్చుకుంది. ఒకవైపు ప్రజల తక్షణ అవసరాలను తీర్చే సంక్షేమ పథకాలు, మరోవైపు రాష్ట్ర భవిష్యత్తుకు పునాదులు వేసే దీర్ఘకాలిక అభివృద్ధి ప్రణాళికలను ఏకకాలంలో అమలు చేయడం 2025లో ప్రభుత్వ పాలనలో కనిపించిన ప్రధాన లక్షణం. ఈ క్రమంలో రాష్ట్ర ఆర్థిక వృద్ధిరేటు 11.28 శాతానికి చేరడం విశేషం.

### సంక్షేమానికి చిరునామా: 'సూపర్ సిక్స్' సూపర్ హిట్

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలే లక్ష్యంగా, కూటమి ప్రభుత్వం 'సూపర్ సిక్స్' పథకాలను ఈ ఏడాది విజయవంతంగా అమలు చేసింది. ఈ పథకాల ద్వారా కోట్లాది మంది ప్రజలకు ప్రత్యక్షంగా లబ్ధి చేకూరింది. సామాజిక భద్రత పింఛన్లు: పింఛన్ల పంపిణీలో ప్రభుత్వం ఈ ఏడాది ఒక మైలురాయిని దాటింది. వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు సహా 31 విభాగాల లబ్ధిదారులకు పెంచిన పింఛన్లతో కలిపి ఇప్పటివరకు మొత్తం ?50 వేల కోట్ల పంపిణీ పూర్తి చేసింది. ఇది రాష్ట్ర చరిత్రలో ఒక రికార్డు. తల్లికి వందనం: రాష్ట్రంలో విద్యను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పథకం కింద 67.27 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం ?10,090 కోట్లు జమ చేసింది. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి ఆర్థికంగా అండగా నిలవడం ఈ పథకం ముఖ్య ఉద్దేశం. ఒక కుటుంబంలో ఎంతమంది అర్హులైన పిల్లలున్నా, అందరికీ ఈ పథకం వర్తింపజేయడం విశేషం. మహిళా శక్తి (ఉచిత బస్సు ప్రయాణం): ఆగస్టు 15 నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించారు. ఈ పథకం ద్వారా ఇప్పటివరకు మహిళలు 3.25 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయగా, ప్రభుత్వంపై ?1,144 కోట్ల భారం పడింది. దివ్యాంగులకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపజేశారు. అన్నదాత సుఖీభవ: రైతన్నలకు అండగా నిలిచేందుకు 46 లక్షల మంది రైతుల ఖాతాల్లో ?6,310 కోట్లు జమ చేశారు. ఇది కేంద్రం ఇచ్చే సాయానికి అదనం. దీపం-2: పేద మహిళలపై గ్యాస్ భారాన్ని తగ్గించేందుకు ఏడాదికి మూడు సిలిండర్లను ఉచితంగా అందించే పథకాన్ని ప్రారంభించారు. దీనికోసం ?2,684 కోట్లు వెచ్చించి, దాదాపు 2 కోట్ల సిలిండర్లను పంపిణీ చేశారు. వీటితో పాటు వివిధ వర్గాలకు ప్రత్యేక పథకాలను అమలు చేశారు. మత్స్యకార భరోసా కింద 1.25 లక్షల మందికి ?250 కోట్లు, ఆటో డ్రైవర్లకు ?436 కోట్లు అందించారు. పాస్టర్లు, ఇమామ్‌లు, మౌజన్‌లు, పురోహితులకు గౌరవ వేతనాలను పెంచారు. దేవాలయాల్లో పనిచేసే నాయీ బ్రాహ్మణులకు నెలకు ?25,000, జూనియర్ లాయర్లకు ?10,000 గౌరవ వేతనం అందిస్తున్నారు. నేతన్నలకు ఉచిత విద్యుత్, గీత కార్మికులకు మద్యం షాపుల్లో రిజర్వేషన్లు కల్పించారు. గతంలో మూతపడిన 204 అన్నా క్యాంటీన్లను పునఃప్రారంభించి, 4 కోట్ల భోజనాలను అందించారు.

### కొలువుల జాతర: యువతకు భరోసా

నిరుద్యోగ యువతకు ఉద్యోగాల కల్పన హామీలో భాగంగా, ప్రభుత్వం ఈ ఏడాది పలు కీలక నియామక ప్రక్రియలను పూర్తి చేసింది. మెగా డీఎస్సీ: ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించాక పెట్టిన తొలి సంతకాన్ని 2025లో ప్రభుత్వం కార్యరూపంలోకి తెచ్చింది. అనేక అడ్డంకులను అధిగమించి, మెగా డీఎస్సీని పారదర్శకంగా నిర్వహించి 15,491 మంది ఉపాధ్యాయులను నియమించింది. పోలీస్ నియామకాలు: ఏళ్ల తరబడి ఎదురుచూస్తున్న పోలీస్ కానిస్టేబుల్ నియామక ప్రక్రియను పూర్తి చేసి, 5,757 మందికి నియామక పత్రాలు అందజేశారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్ల స్టైఫండ్‌ను ?4,500 నుంచి ?12,500కు పెంచారు.వీటితో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లకు గ్రాట్యుటీని అమలు చేయడం ద్వారా వారి పదవీ విరమణ తర్వాత ఆర్థిక భద్రత కల్పించారు. మరోవైపు, మానవ వనరుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్రవ్యాప్తంగా 3.5 కోట్ల మంది ప్రజల నైపుణ్యాలను అంచనా వేసేందుకు 'స్కిల్ సెన్సస్' నిర్వహించింది. అమరావతి కేంద్రంగా 'రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్'ను, మరో ఐదు నగరాల్లో ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేసి స్టార్టప్‌లను ప్రోత్సహిస్తోంది.

### పారిశ్రామిక ప్రగతి: చరిత్రను తిరగరాసే దిశగా

2025 సంవత్సరం ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగానికి ఒక స్వర?యుగమనే చెప్పాలి. పెట్టుబడులను ఆకర్షించడం, పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖ మంత్రి నారా లోకేశ్ చొరవతో గూగుల్ 15 బిలియన్ డాలర్ల డేటా సెంటర్, ఆర్సెలర్ మిట్టల్ 17 బిలియన్ డాలర్ల స్టీల్ ప్లాంట్ వంటి భారీ ప్రాజెక్టులు రాష్ట్రానికి వచ్చాయి. 2029 నాటికి 1 ట్రిలియన్ డాలర్ల పెట్టుబడులే లక్ష్యంగా మంత్రి లోకేశ్ చేస్తున్న కృషిని రాయిటర్స్ వార్తా సంస్థ ప్రత్యేకంగా ప్రస్తావించింది. సీఐఐ సదస్సు: విశాఖపట్నంలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సు రాష్ట్ర పారిశ్రామిక చరిత్రలో ఒక మైలురాయి. ఈ సదస్సులో 610 ఒప్పందాలు జరిగాయి. వీటి ద్వారా ?13.25 లక్షల కోట్ల పెట్టుబడులు, 16.13 లక్షల ఉద్యోగాలకు మార్గం సుగమమైంది. పెట్టుబడులకు ఆమోదం: ఇప్పటివరకు జరిగిన 13 రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (%ూ౧ూదీ%) సమావేశాల్లో ?8.55 లక్షల కోట్ల పెట్టుబడులు, 8.23 లక్షల ఉద్యోగాలకు ప్రభుత్వం ఆమోదం తెలిపింది. కొత్త పాలసీలు: పారిశ్రామిక రంగాన్ని పరుగులు పెట్టించేందుకు ప్రభుత్వం 23 కొత్త పాలసీలను రూపొందించింది. పరిశ్రమలకు ఇచ్చే రాయితీలను సకాలంలో అందించేందుకు 'ఎస్క్రో ఖాతాలు' తెరిచిన తొలి రాష్ట్రంగా ఏపీ నిలిచింది. ఐటీ హబ్‌గా విశాఖ: గూగుల్ ఏఐ డేటా సెంటర్, రిలయన్స్ డేటా సెంటర్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ప్రఖ్యాత కంపెనీల రాకతో విశాఖ రూపురేఖలు మారుతున్నాయి. ఐటీ, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ ఈ కంపెనీలను రాష్ట్రానికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. వికేంద్రీకరణ దిశగా పరిశ్రమలు, టెక్నాలజీ: గతంలో హైదరాబాద్ కేంద్రీకృతంగా ఉన్న పారిశ్రామిక నమూనాకు భిన్నంగా, పరిశ్రమలను రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలకు విస్తరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'ఒక నియోజకవర్గం - ఒక ఇండస్ట్రియల్ పార్క్' విధానాన్ని ప్రకటించింది. దీని కింద ఇప్పటికే 140 నియోజకవర్గాల్లో 100 ఎకరాల చొప్పున భూమిని గుర్తించారు. ఈ ఎంఎస్ఎంఈ పార్కుల్లో యూనిట్లు స్థాపించే స్థానిక పారిశ్రామికవేత్తల కోసం రూ.500 కోట్ల క్రెడిట్ గ్యారెంటీ ఫండ్‌ను ఏర్పాటు చేశారు. రాయలసీమను టెక్నాలజీ హబ్‌గా మార్చే లక్ష్యంతో కర్నూలు జిల్లా ఓర్వకల్లులో 300 ఎకరాల్లో 'డ్రోన్ సిటీ' ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఇది 40,000 ఉద్యోగాలను సృష్టిస్తుందని అంచనా.బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్: రాష్ట్రంలో 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాలను అమలు చేస్తూ, పారిశ్రామిక అభివృద్ధికి అనుకూలమైన నిర?యాలు తీసుకుంటున్నందుకుగాను, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రతిషా'త్మక 'ఎకనమిక్ టైమ్స్' అందించే 'బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్-2025' అవార్డు లభించింది. ఇది రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు లభించిన జాతీయ స్థాయి గుర్తింపు.

### ప్రాంతీయ సమతుల్యత

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు సమానంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం మూడు ప్రాంతాల అభివృద్ధి వ్యూహాన్ని అమలు చేసింది. విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా, అమరావతిని క్వాంటం కంప్యూటింగ్ మరియు సెమీకండక్టర్ జోన్‌గా, తిరుపతిని ఎలక్ట్రానిక్స్ మరియు పర్యాటక క్లస్టర్‌గా తీర్చిదిద్దుతోంది.

### అమరావతి పునర్నిర్మాణం

గత ఐదేళ్లుగా నిర్లక్ష్యానికి గురై, పిచ్చి మొక్కలతో నిండిన అమరావతి రాజధాని ప్రాంతంలో 2025లో నిర్మాణాల హోరు మళ్లీ మొదలైంది. శాసనసభ, సచివాలయం, హైకోర్టు, ఎమ్మెల్యేలు, ఐఏఎస్ అధికారుల నివాస సముదాయాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. రోడ్లు, డ్రైనేజీ వంటి మౌలిక సదుపాయాల పనులు ఊపందుకున్నాయి. అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటుకు అడుగులు పడటం, రాష్ట్ర భవిష్యత్తుకు సాంకేతిక పునాదులు వేస్తోంది.

### పంచాయతీరాజ్, రోడ్లు, పారిశుధ్యం

దేవదాయ శాఖ: తిరుమల సహా 15 ప్రధాన ఆలయాల్లో నిత్యాన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు. భక్తులకు మెరుగైన సేవలు అందించేలా చర్యలు చేపట్టారు. పంచాయతీరాజ్: ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి అనేక చర్యలు చేపట్టారు. 'పల్లె పండుగ' ద్వారా గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం, ఒకేరోజు 13,326 గ్రామ సభల నిర్వహణ వంటివి స్థానిక పాలనకు కొత్త ఊపునిచ్చాయి. 'అడవి తల్లి బాట' కార్యక్రమంతో గిరిజన తండాలకు రోడ్ల నిర్మాణం, శివారు గ్రామాలకు 4జీ నెట్‌వర్క్ కల్పనపై ప్రత్యేక శ్రద్ధ పెట్టారు. 95 కేంద్ర ప్రాయోజిత పథకాలను పునరుద్ధరించి, నిధులు రాబట్టారు. 'అమరజీవి జలధార' పేరుతో ?3,050 కోట్లతో ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ఇచ్చే బృహత్ ప్రణాళికకు రూపకల్పన చేశారు. రోడ్లు, పారిశుద్ధ్యం: 'స్వరా?ంధ్ర-స్వచ్ఛాం'ధ్ర' నినాదంతో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి సారించింది. అధ్వానంగా మారిన రోడ్ల మరమ్మతుల కోసం ?1,000 కోట్లు, కొత్త రహదారుల నిర్మాణానికి ?3,000 కోట్లు కేటాయించారు. రాష్ట్రంలో పేరుకుపోయిన 84 లక్షల టన్నుల చెత్తను తొలగించి, దాని ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు ఒప్పందాలు చేసుకున్నారు.

### వ్యవసాయం, జలవనరులు, భూమి హక్కులు

రైతు సంక్షేమం, సాగునీటి ప్రాజెక్టులపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించింది. జలయజ్ఞం పునరుద్ధరణ: రాష్ట్ర జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు పనుల్లోనూ గణనీయమైన పురోగతి కనిపించింది. కేంద్ర ప్రభుత్వ సహకారంతో నిధులను సమీకరించి, నిర్వాసితులకు ఆర్%ఉ%ఆర్ ప్యాకేజీ చెల్లింపులను వేగవంతం చేశారు. హంద్రీనీవా కాలువ విస్తరణ పనులను కేవలం 100 రోజుల్లో పూర్తి చేసి రాయలసీమ సాగు, తాగునీటి కష్టాలను తీర్చడంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని ప్రదర్శించింది. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ధాన్యం సేకరణ: ఖరీఫ్ సీజన్‌లో 34.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించి, 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లో ?8,120 కోట్లు జమ చేశారు. మార్కెట్ జోక్య నిధి ద్వారా పొగాకు, మామిడి, ఉల్లి వంటి పంటలకు మద్దతు ధర కల్పించి, రైతులకు ?1,100 కోట్లకు పైగా సాయం అందించారు. రెవెన్యూ సంస్కరణలు: రైతులు, భూ యజమానులలో తీవ్ర ఆందోళన రేకెత్తించిన ల్యాండ్ టైటిలింగ్ చట్టాన్ని రద్దు చేసింది. వివాదాల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి, లక్షలాది మందికి ఊరట కల్పించింది. "రాజముద్ర"తో కొత్త పట్టాదారు పాసు పుస్తకాలను అందించడం, భూ యజమానుల్లో భద్రతా భావాన్ని పెంచింది.

### విద్య, వైద్యం, గృహ నిర్మాణం

మానవ వనరుల అభివృద్ధికి విద్య, వైద్య రంగాలు కీలకమని భావించిన ప్రభుత్వం, ఈ రంగాల్లో పలు సంస్కరణలు చేపట్టింది. విద్యా రంగం: 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం', 'సర్వేపల్లి రాధాకృష? కిట్లు' వంటి వాటిని ఎలాంటి రాజకీయ నేతల చిత్రాలు లేకుండా విద్యార్థులకు అందించారు. ఉపాధ్యాయుల బదిలీలను అత్యంత పారదర్శకంగా నిర్వహించారు. 75 లక్షల మంది విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు, పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు 'ముస్తాబు' కార్యక్రమాన్ని చేపట్టారు. వైద్య రంగం: పేద విద్యార్థులకు అదనంగా 110 వైద్య విద్య సీట్లు అందుబాటులోకి తెచ్చేలా పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కుప్పంలో గేట్స్ ఫౌండేషన్, టాటా సౌజన్యంతో 'సంజీవని' పైలట్ ప్రాజెక్టును ప్రారంభించారు. 'డిజి హెల్త్ కేర్', 'యూనివర్సల్ హెల్త్ పాలసీ' వంటి విప్లవాత్మక విధానాలకు రూపకల్పన చేశారు. గృహ ప్రవేశాలు: నిర్మాణం పూర్తయిన 3 లక్షల ఇళ్లల్లో సామూహిక గృహ ప్రవేశాల కార్యక్రమాన్ని నిర్వహించి, లబ్ధిదారులకు తాళాలు అందజేశారు. ఇళ్లు లేని పేదలకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్ల చొప్పున స్థలాలు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరించారు.

### శాంతిభద్రతలు, ధరలు, మౌలిక సంస్కరణలు

శాంతిభద్రతలు: గంజాయి, డ్రగ్స్ వంటి మాదకద్రవ్యాలను అరికట్టేందుకు 'ఈగల్ టాస్క్ ఫోర్స్'ను ఏర్పాటు చేశారు. ఇది సత్ఫలితాలనివ్వడంతో పాటు, రాష్ట్రంలో నేరాల రేటు తగ్గుముఖం పట్టినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ధరలు: నిత్యావసరాల ధరలు సామాన్యుడికి భారంగా మారకుండా చర్యలు చేపట్టింది. మార్కెట్ ఇంటర్వెన్షన్ ద్వారా పొగాకు, మామిడి, ఉల్లి వంటి పంటలకు మద్దతు ధర కల్పించి రైతులకు, వినియోగదారులకు ఊరటనిచ్చింది. విద్యుత్ రంగంలో గత ప్రభుత్వం పెంచిన ఛార్జీల భారాన్ని తగ్గిస్తూ, తొలిసారిగా "ట్రూ డౌన్" అమలు చేసింది. విద్యుత్ కొనుగోలు ధరలను తగ్గించడం ద్వారా యూనిట్ ధరను రూ.5.19 నుంచి రూ.4.80కి తగ్గించేలా చర్యలు చేపట్టింది. 20 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ పథకాన్ని ప్రకటించడం క్లీన్ ఎనర్జీ దిశగా వేసిన మరో ముందడుగు. జిల్లాలు, ప్రణాళికలు: పాలనా సౌలభ్యం కోసం మరో రెండు కొత్త జిల్లాలను ఏర్పాటు చేశారు. దీంతో జిల్లాల సంఖ్య 28కి పెరిగింది. విశాఖపట్నం, అమరావతి, తిరుపతి కేంద్రంగా 3 రీజియన్ల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు. విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయం పనులు కూడా ప్రారంభమయ్యాయి.

### వాట్సాప్ గవర్నెన్స్ - మన మిత్ర

పరిపాలనలో సాంకేతికతను జోడించి ఏపీ ప్రభుత్వం తీసుకొచ్చిన 'మన మిత్ర' (వాట్సాప్ గవర్నెన్స్) విధానం దేశవ్యాప్తంగా ప్రశంసలు అందుకుంది. జనవరి 2025లో ప్రారంభమైన ఈ సేవ ద్వారా, పౌరులు తమ స్మార్ట్‌ఫోన్ నుంచే 700 పైగా ప్రభుత్వ సేవలను పొందుతున్నారు. విద్యార్థుల హాల్ టికెట్లు, బిల్లుల చెల్లింపులు, సంక్షేమ పథకాల దరఖాస్తులు వాట్సాప్ ద్వారానే పూర్తవుతున్నాయి. 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో కేంద్ర ప్రభుత్వ అధికారులు ఏపీ మోడల్‌ను కొనియాడారు. ఏపీ మోడల్ ను దేశవ్యాప్తంగా అమలు చేస్తామని కేంద్ర ప్రభుత్వ అధికారులు ప్రకటించడం విశేషం.

### '4' కార్యక్రమం.. ఒక వినూత్న ప్రయోగం

ఈ ఏడాది ప్రభుత్వం చేపట్టిన అత్యంత వినూత్న కార్యక్రమాల్లో '%ూ%4' (పబ్లిక్-ప్రైవేట్-పీపుల్ పార్ట్‌నర్‌షిప్) ఒకటి. 'పేదరిక రహిత ఏపీ' లక్ష్యంగా ఉగాది రోజున దీన్ని ప్రారంభించారు. సమాజంలోని సంపన్నులు (మార్గదర్శులు) అత్యంత పేద కుటుంబాలను (బంగారు కుటుంబాలు) దత్తత తీసుకుని వారి అభివృద్ధికి తోడ్పడటం ఈ పథకం ఉద్దేశం. కేవలం డబ్బు ఇవ్వడమే కాకుండా, ఆ కుటుంబ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధి, ఉపాధి కల్పన వంటి వాటిపై దృష్టి సారించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పంలో 250 కుటుంబాలను దత్తత తీసుకోగా, గ్రీన్‌కో, ఎంఈఐఎల్ వంటి కార్పొరేట్ సంస్థలు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యాయి.

### గ్రీన్ ఎనర్జీ హబ్ గా ఆంధ్రప్రదేశ్

2024 చివర్లో ప్రారంభించిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ' ద్వారా రాష్ట్రాన్ని రెన్యూవబుల్ ఎనర్జీ హబ్‌గా మార్చాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. టాటా పవర్ (రూ.49,000 కోట్లు), ఎన్టీపీసీ గ్రీన్ (రూ.2.08 లక్షల కోట్లు), రెన్యూ పవర్ (రూ.22,000 కోట్లు) వంటి సంస్థలు గ్రీన్ హైడ్రోజన్, సోలార్, విండ్ పవర్ ప్రాజెక్టుల్లో పెట్టుబడులు పెట్టాయి విద్యుత్ ఛార్జీలను యూనిట్‌కు రూ.1.20 తగ్గించడం, 20 లక్షల ఎస్సీ/ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ రూఫ్ టాప్స్ అందించడం వంటి చర్యలు సామాన్యులకు ఊరటనిచ్చాయి.

### కేంద్ర సహకారంతో అభివృద్ధి పరుగులు

ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో "డబుల్ ఇంజన్ సర్కార్" ఫలాలను రాష్ట్రం అందుకుంది. విశాఖ రైల్వే జోన్ ప్రధాన కార్యాలయ పనులు ప్రారంభమయ్యాయి. విశాఖ స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం రూ.11,440 కోట్లతో ఊతమిచ్చింది. లక్ష కోట్ల విలువైన జాతీయ రహదారులు, రైల్వే ప్రాజెక్టులు రాష్ట్రానికి మంజూరయ్యాయి. సుమారు 90 కేంద్ర ప్రభుత్వ పథకాలను పునరుద్ధరించి నిధులు రాబట్టారు.

### సవాళ్లు - విమర్శలు

అయితే, ప్రభుత్వంపై విపక్షాల నుంచి విమర్శలు లేకపోలేదు. ప్రభుత్వం కేవలం సదస్సులు, హైటెక్ ప్రాజెక్టులపైనే దృష్టి పెట్టిందని, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కొరత ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. ఉచిత గ్యాస్, బస్సు ప్రయాణం వంటి పథకాల వల్ల ఖజానాపై పడుతున్న భారం భవిష్యత్తులో ఆర్థిక ఇబ్బందులకు దారితీయొచ్చనే ఆందోళనలను ఆర్థిక నిపుణులు వ్యక్తం చేస్తున్నారు. వైద్య విద్యలో పబ్లిక్-ప్రైవేట్ పార్టనర్‌షిప్ విధానంపై కూడా భిన్న వాదనలు వినిపిస్తున్నాయి.

### ముగింపు: 2026 లక్ష్యాలు

2025లో సాధించిన విజయాలతో కూటమి ప్రభుత్వం 2026లోకి అడుగుపెడుతోంది. రాబోయే ఏడాదిలో రెవెన్యూ సమస్యలను సమగ్రంగా పరిష్కరించడం, వివాదరహిత భూములను యజమానులకు అందించడం, పారిశ్రామిక పెట్టుబడులను క్షేత్రస్థాయికి తీసుకురావడం, సంపద సృష్టి ద్వారా సంక్షేమ పథకాలను




# మెగా విక్టరీ మాస్ సాంగ్.. ఎలా ఉందంటే..

**సినిమాలోని స్పెషల్ పార్టీ నెంబర్ 'మెగా విక్టరీ మాస్' సాంగ్ లిరికల్ వీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పేరుకు తగ్గట్టే ఇది పక్కా మాస్ సెలబ్రేషన్ సాంగ్ లా అనిపిస్తోంది.**

సంక్రాంతి బరిలో దిగుతున్న 'మన శంకరవరప్రసాద్ గారు' సినిమా నుంచి మ్యూజికల్ ప్రమోషన్స్ జోరు పెరిగాయి. ఇప్పటికే రిలీజైన 'మీసాల పిల్ల', 'శశిరేఖ' పాటలు క్లాస్, మెలోడీ ప్రియులను ఆకట్టుకోగా, ఇప్పుడు మాస్ ఆడియెన్స్ కోసం అసలైన ట్రీట్ వచ్చేసింది. సినిమాలోని స్పెషల్ పార్టీ నెంబర్ 'మెగా విక్టరీ మాస్' సాంగ్ లిరికల్ వీడియోను మేకర్స్ తాజాగా విడుదల చేశారు. పేరుకు తగ్గట్టే ఇది పక్కా మాస్ సెలబ్రేషన్ సాంగ్ లా అనిపిస్తోంది. %ూశ్రీంశీ =ఝు% - దళపతి సినిమాకు ఆ రికార్డ్స్‌లో చోటు! ఈ పాటలో ఉన్న అసలైన హైలెట్ మెగాస్టార్ చిరంజీవి, విక్టరీ వెంకటేష్ ఒకే ఫ్రేమ్ లో కనిపించడం. చాలా కాలం తర్వాత వీరిద్దరూ కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడమే కాకుండా, హుషారుగా స్టెప్పులేయడం ఫ్యాన్స్ కు కనుల పండుగగా ఉంది. చిరు డెనిమ్ జాకెట్ లో స్టైలిష్ గా కనిపిస్తుంటే, వెంకీ రెడ్ షర్ట్ లో అంతే ఎనర్జిటిక్ గా కనిపించారు. వీరిద్దరి బాండింగ్, ఒకరినొకరు టీజ్ చేసుకుంటూ వేసిన స్టెప్పులు వీడియోకి హైలైట్ గా నిలిచాయి. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో తన మార్క్ మాస్ బీట్స్ తో ఈ పాటను కంపోజ్ చేశారు. డప్పు సౌండ్స్, ఎలక్ట్రానిక్ మిక్స్ తో సాగిన ఈ ట్యూన్ వినగానే కాలు కదిపేలా ఉంది. సింగర్స్ నకాష్ అజీజ్, విశాల్ దద్లానీ తమ గొంతుతో పాటకు కావాల్సిన హై పిచ్ ఎనర్జీని అందించారు. కాసర్ల శ్యామ్ రాసిన లిరిక్స్ లో "అన్నా నువ్వు నెక్స్ట్ లెవెల్.. తమ్మి నువ్వు బెస్ట్ లెవెల్" అంటూ సాగే లైన్స్ ఇద్దరి స్టార్ డమ్ ని బ్యాలెన్స్ చేస్తూ క్యాచీగా ఉన్నాయి. హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! ఇక కొరియోగ్రఫీ విషయానికి వస్తే, విజయ్ పోలకి కంపోజ్ చేసిన స్టెప్పులు మరీ క్లిష్టంగా లేకుండా, థియేటర్లో ఫ్యాన్స్ కూడా లేచి డ్యాన్స్ చేసేలా సింపుల్ గా డిజైన్ చేశారు. చిరులోని గ్రేస్, వెంకీలోని జోవియల్ నేచర్ ని వాడుకుంటూ మాస్ స్టెప్పులు వేయించారు. వెనుక డ్యాన్సర్లు, కలర్ ఫుల్ సెట్, లైటింగ్ అంతా కలిసి వీడియోకి ఒక గ్రాండ్ లుక్ ని తీసుకొచ్చాయి. మొత్తంగా చూస్తే ఇది కథలో వచ్చే ఒక సందర్భానుసారమైన పాటలా, అలాగే ఆడియెన్స్ ని ఎంటర్టైన్ చేయడానికి ప్రత్యేకంగా డిజైన్ చేసిన ప్రమోషనల్ సాంగ్ లా కనిపిస్తోంది. అనిల్ రావిపూడి మార్క్ ఎంటర్టైన్మెంట్ ఈ పాటలో స్పష్టంగా కనిపిస్తోంది. ఫ్యామిలీ ఆడియెన్స్, మాస్ ఫ్యాన్స్ ఇద్దరినీ దృష్టిలో పెట్టుకుని ఈ పాటను ప్లాన్ చేసినట్లు అర్థమవుతోంది. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది సంక్రాంతి రేసులో వినోదమే ప్రధాన ఆయుధంగా వస్తున్న ఈ సినిమా జనవరి 12న థియేటర్లలోకి రానుంది. పాటలతో బజ్ క్రియేట్ చేయడంలో సక్సెస్ అయిన చిత్ర యూనిట్, థియేటర్లో ఎలాంటి మ్యాజిక్ చేస్తారో చూడాలి. ప్రస్తుతానికి అయితే ఈ 'మెగా విక్టరీ మాస్' పాట సోషల్ మీడియాలో రీల్స్ కి మంచి స్టఫ్ అయ్యేలా ఉంది.

# దళపతి సినిమాకు ఆ రికార్డ్స్‌లో చోటు!



దళపతి విజయ్‌కి దక్షిణాదితో పాటు ఇతర దేశాల్లో ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ఆయన నటించిన సినిమాలు సాధించిన వసూళ్లే ఇందుకు నిదర్శనం. యావరేజ్ అనుకున్న సినిమాలు కూడా బాక్సాఫీస్ వద్ద కోట్లు కొల్లగొట్టిన రికార్డ్ విజయ్‌ది. అలాంటి విజయ్ రాజకీయాల్లోకి ప్రవేశించిన నేపథ్యంలో సినిమాలకు గుడ్‌బై చెబుతున్నాడు. ఈ క్రమంలో ఆయన నటిస్తున్న చివరి మూవీ %-%జన నాయగన్%-%. హెచ్. వినోద్ డైరెక్ట్ చేసిన ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా భారీ స్థాయిలో రిలీజ్ కాబోతోంది. %ూశ్రీంశీ =ఝు% - హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! జనవరి 9నే తమిళంతో పాటు తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో రిలీజ్ కాబోతోంది. ఈ నేపథ్యంలోనే ప్రమోషన్స్‌కు టీమ్ శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మలేసియాలోని కౌలాలంపూర్‌లో గ్రాంగ్‌గా ఆడియో రిలీజ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. డిసెంబర్ 27న భారీ స్థాయిలో జరిగిన ఈ ఈవెంట్‌లో విజయ్ అభిమానులు భారీ స్థాయిలో పాల్గొని విజయవంతం చేశారు. ఇండియా నుంచే కాకుండా విదేశాల నుంచి కూడా భారీ స్థాయిలో విచ్చేసి ఈవెంట్‌లో పాల్గొన్నారు. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది కౌలాలంపూర్‌లోని బుకిత్ జలీల్ స్టేడియంలో జరిగిన ఈవెంట్ మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానాన్ని సొంతం చేసుకుని సరికొత్త రికార్డుని క్రియేట్ చేసింది. %-%జన నాయగన్%-% ఆడియో లాంచ్ ఈవెంట్‌లో దాదాపు 85 వేల మంది అభిమానులు, సినీ లవర్స్ పాల్గొనడంతో ఈ ఈవెంట్ మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానాన్ని సొంతం చేసుకుని విజయ్ సినిమాల్లో సరికొత్త రికార్డుని నెలకొల్పింది. ఈ స్థాయిలో అభిమానులు, సెలబ్రిటీస్ పాల్గొన్న ఏకైక స్టార్ ఈవెంట్ గా %-%జన నాయగన్%-% ఆడియో లాంచ్‌ని గుర్తించిన మలేసియా బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రత్యేకంగా గుర్తించడం విశేషమని కోలీవుడ్ ఇండస్ట్రీ వర్గాలు అంటున్నాయి. %ూశ్రీంశీ =ఝు% - 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్ విజయ్ నటుడిగా 30 ఏళ్ల ప్రస్థానానికి ముగింపు పలుకుతున్న నేపథ్యంలో %-%జన నాయగన్%-% ఆడియో లాంచ్ ఫంక్షన్‌పై అందరి దృష్టి పడింది. తమ ఆరాధ్య హీరో చివరి సినిమా, ఈ మూవీతో సినిమాలకు గుడ్‌బై చెప్పబోతుండటంతో అభిమానులు ఈ ఆడియో ఫంక్షన్‌ని ప్రత్యేకంగా తీసుకుని ఈ ఈవెంట్ కోసం ప్రపంచ నలుమూలల నుంచి ఫ్లైట్‌లలో కౌలాలంపూర్ చేరుకుని ఈ కార్యక్రమంలో పాల్గొని విజయ్‌పై తమకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ఆలస్యంతో మల్టీస్టారర్‌పై రూ.100 కోట్ల భారం..! ఇప్పటికే ఓటీటీ స్ట్రీమింగ్ రైట్స్‌తో పాటు థియేట్రికల్ బిజినెస్ పరంగానూ రికార్డులు సృష్టిస్తున్న ఈ మూవీ హీరో రెమ్యునరేషన్ పరంగానూ సరికొత్త చర్చకు తెరలేపింది. ఇది విజయ్ నటిస్తున్న చివరి సినిమా కావడంతో ఈ మూవీ కోసం విజయ్ రూ.275 కోట్ల పారితోషికాన్ని తీసుకున్నాడని కోలీవుడ్ వర్గాల్లో వినిపిస్తోంది. ఇదే నిమైతే ఈ స్థాయిలో పారితోషికం అందుకున్న తొలి ఇండియన్ యాక్టర్‌గా విజయ్ రికార్డు సృష్టించడం ఖాయమని తెలుస్తోంది. పూజా హెగ్డే హీరోయిన్‌గా నటించిన ఈ మూవీలో %-%ప్రేమలు%-% ఫేమ్ మమితా బైజు కీలక పాత్రలో నటిస్తోంది.



# 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్



అనిల్ రావిపూడి తను చదువుకున్న కాలేజ్ లోనే మన శంకర వరప్రసాద్ గారు సినిమాలోని మెగా విక్టరీ మాస్ సాంగ్ ను లాంచ్ చేశారు. ఇక అనిల్ స్టేజ్ ఎక్కగానే విజ్ఞాన్ యూనివర్సిటీ దద్దరిల్లిపోయింది.. "అనిల్ రావిపూడి లోకల్" అంటూ ఆయన మైక్ అందుకోగానే స్టూడెంట్స్ చేసిన గోల మాములుగా లేదు. ఒకప్పుడు ఇదే క్లాస్ రూమ్స్ లో వెనుక బెంచ్ లో కూర్చుని, క్లాసులు బంక్ కొట్టి సినిమాలు చూసిన రోజులను అనిల్ గుర్తు చేసుకున్నారు. ఇంజనీరింగ్ చదివే రోజుల్లో తన తండ్రి చేత తిట్లు తిన్న విషయాన్ని, ఇక్కడ నుంచే ఇంజనీరింగ్ పాస్ అయ్యి ఇండస్ట్రీకి వెళ్లిన జర్నీని చాలా సరదాగా, ఎమోషనల్ గా స్టూడెంట్స్ తో పంచుకున్నారు. స్టేజ్ మీద అనిల్ కాస్త ఎమోషనల్ అయ్యారు. తన లైఫ్ టర్న్ అవ్వడానికి కారణం 'విజ్ఞాన్ మహోత్సవ్' అని చెప్పారు. ఆ ఈవెంట్ లో పాల్గొని షీల్డ్ గెలుచుకోవడం తనలో కాన్ఫిడెన్స్ నింపిందని, ఆరోజే తన టాలెంట్ ఏంటో తనకు అర్థమైందని అన్నారు. చదువుతో పాటు మనలో ఉన్న టాలెంట్ ని నమ్ముకుంటే, లైఫ్ లో ఏదైనా సాధించవచ్చని స్టూడెంట్స్ కి గట్టి మోటివేషన్ ఇచ్చారు. దళపతి సినిమాకు ఆ రికార్డ్స్‌లో చోటు! "చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్ గారి సినిమాలు చూస్తూ పెరిగాను.. వాళ్ళని డైరెక్ట్ చేయడం నా డ్రీమ్" అంటూ అనిల్ తన మనసులో మాట చెప్పారు. ఇప్పటికే వెంకీ, బాలయ్యలతో సినిమాలు చేశానని, ఇప్పుడు మెగాస్టార్ ని డైరెక్ట్ చేయడం తన కెరీర్ లోనే బెస్ట్ ఆపర్చునిటీ అని మురిసిపోయారు. ఇక మెగాస్టార్ గురించి చెబుతూ ఫ్యాన్స్ కు ఫుల్ కిక్ ఇచ్చారు. "ఈ సినిమా కోసం బాస్ చాలా బరువు తగ్గారు.. ఫుడ్ విషయంలో, హెల్త్ విషయంలో చాలా డిసిప్లిన్ గా ఉంటూ స్లిమ్ గా, హ్యాండ్సమ్ గా తయారయ్యారు" అని కితాబిచ్చారు. హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! జనవరి 12న థియేటర్లలో కొత్త చిరంజీవిని చూసి పండగ చేసుకుంటారని, ఆయన పెర్ఫార్మెన్స్, ఎనర్జీ చూసి మీరు సర్ప్రైజ్ అవుతారని గట్టిగా చెప్పారు. అలాగే విక్టరీ వెంకటేష్ గారు స్పెషల్ క్యామియో చేశారని అంటూ.. "ఇద్దరు స్టార్స్ చేసిన అల్లరి, ఆ డ్యాన్స్.. థియేటర్లో ఎప్పటికీ గుర్తుండిపోతుంది.. మీరందరూ ఈలలు వేయడం ఖాయం" అని అన్నారు. చివరగా అనిల్ తనలోని స్పోర్ట్స్ మ్యాన్ షిప్ ని చాటుకున్నారు. తన సినిమాతో పాటు ప్రభాస్ 'రాజాసాబ్', రవితేజ సినిమాలు కూడా చూసి సంక్రాంతిని 'మూవీ ఫెస్టివల్' లా జరుపుకోవాలని కోరారు. ఇక "హీరోగా చేస్తారా?" అని యాంకర్ అడిగితే.. "మనం సక్సెస్ ట్రాక్ లో ఉన్నప్పుడు బావుంటుంది.. పొరపాటున అటు వెళ్లి తేడా కొడితే 'ఫట్' అంటారు.. మనకు డైరెక్షనే కరెక్ట్" అంటూ తనదైన స్టైల్ లో నవ్వించేశారు.

# సంక్రాంతి రేస్.. గ్లామర్ వేవ్‌తో ఆ ముగ్గురే టాప్!

**సంక్రాంతి సమరంలో ముందుగా థియేటర్లలోకి వస్తున్న మూవీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ కామెడీ హారర్ యాక్షన్ థ్రిల్లర్ %-%ది రాజాసాబ్**

ప్రతి సంక్రాంతికి తెలుగు సినిమాలు భారీ స్థాయిలో పోటీపడుతుండటం అందరికి తెలిసిందే. ఈ సీజన్‌లో సినిమాలు రిలీజ్ చేయాలని, భారీ క్రౌడ్‌ని క్యాష్ చేసుకుని బాక్సాఫీస్ వద్ద కలెక్షన్‌లు కొల్లగొట్టాలని స్టార్ హీరోల నుంచి స్టార్ డైరెక్టర్ల వరకు ఎదురు చూస్తుంటారు. సంక్రాంతి బరిలో తమ సినిమాలతో నిలుస్తుంటారు. అదే తరహాలో 2026 సంక్రాంతికి పలు క్రేజీ సినిమాలు బాక్సాఫీస్ వద్ద పోటీపడుతున్నాయి. పాన్ ఇండియా సినిమాలతో పాటు మినిమమ్ బడ్జెట్ చిత్రాల వరకు విడుదలవుతున్నాయి. దళపతి సినిమాకు ఆ రికార్డ్స్‌లో చోటు! ఈ సినిమాలతో స్టార్ హీరోలు, డైరెక్టర్లే కాకుండా స్టార్ హీరోయిన్‌లు కూడా తమ సినిమాలతో బరిలోకి దిగుతూ ఈ సంక్రాంతికి గ్లామర్‌ని యాడ్ చేస్తున్నారు. నయనతార నుంచి కేథరిన్ వరకు ఈ సంక్రాంతికి పోటీపడుతున్నారు. ఈ పోటీలో ముగ్గురు క్రేజీ భామలు మాత్రం పై చేయి సాధిస్తున్నట్టుగా తెలుస్తోంది. సంక్రాంతి సమరంలో ముందుగా థియేటర్లలోకి వస్తున్న మూవీ పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న భారీ కామెడీ హారర్ యాక్షన్ థ్రిల్లర్ %-%ది రాజాసాబ్%-%. జనవరి 9నే ఐదు భాషల్లో ప్రపంచ వ్యాప్తంగా భారీ స్థాయిలో రిలీజ్ అవుతోంది. %ూశ్రీంశీ =ఝు% - హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! ఇందులో ముగ్గురు క్రేజీ భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్‌లుగా నటిస్తున్నారు. మారుతి డైరెక్ట్ చేసిన ఈ మూవీ బిజినెస్ పరంగా మంచి క్రేజ్‌ని సొంతం చేసుకుని ప్రేక్షకుల్లో హైప్‌ని క్రియేట్ చేసింది. రీసెంట్‌గా విడుదలైన ఈ మూవీ ట్రైలర్ సినిమాపై కొంత మందిలో ఉన్న అనుమానాల్ని పటాపంచలు చేసింది. ఇందులో గ్లామర్ డోస్‌తో కనిపించి మాళవిక మోహనన్, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ అటెన్షన్‌ని గ్రాబ్ చేయడంలో టాప్‌లో నిలిచారు. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది ఇదే రేసులో మెగాస్టార్ చిరంజీవి నటిస్తున్న %-%మన శంకరవరప్రసాద్‌గారు%-% మూవీతో నయనతార, కేథరిన్ బరిలోకి దిగుతున్నారు. అయితే ఇందులో గ్లామర్ డోస్ తగ్గించడంతో ఈ ఇద్దరు ప్రేక్షకుల అటెన్షన్‌ని మాత్రం గ్రాబ్ చేయలేకపోయారు. ఇక మాస్ మహారాజా రవితేజ హీరోగా కిషోర్ తిరుమల రూపొందిస్తున్న %-%భర్త మహాశయులకు విజ్ఞప్తి%-% కూడా రిలీజ్ అవుతోంది. ఈ మూవీలో రవితేజకు జోడీగా అషిక రంగనాథ్, డింపుల్ హయాతీ నటించారు. ఈ ఇద్దరిలో అషిక రంగనాథ్ బికినీ ధరించి హీట్ పుట్టించే ప్రయత్నం చేసినా ప్రేక్షకుల దృష్టిని మాత్రం ఆకర్షించలేకపోయింది. %ూశ్రీంశీ =ఝు% - 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్ శర్వానంద్ సైలెంట్‌గా %-%నారీ నారీ నడుమ మురారి%-%తో బరిలోకి దిగుతున్నాడు. ఇందులో సాక్షీ వైద్య, సంయుక్త హీరోయిన్‌లుగా నటించారు. సినిమాకు సంబంధించి ఇప్పటి వరకు ఎలాంటి హడావిడీ లేకపోవడంతో వీరి ప్రభావం కూడా అంతంత మాత్రంగానే ఉంది. ఇక యంగ్ హీరో నవీన్ పొలిశెట్టి నటించిన %-%అనగనగ ఒక రాజు%-% కూడా ఈ సంక్రాంతికే రిలీజ్ అవుతోంది. ఇందులో నవీన్‌కు జోడీగా మీనాక్షీ చౌదరి నటించింది. సినిమా అంతా ఫ్యామిలీ ఎంటర్ టైనర్ కావడంతో మీనాక్షికి గ్లామర్‌కు స్పేస్ లభించలేదు. దీంతో వీరిందరినీ పక్కకు నెట్టి గ్లామర్ డోస్‌తో %-%ది రాజా సాబ్%-% భామలు మాళవిక మోహనన్, నిధి అగర్వాల్,

# వారంలో చూసే లాభం ఒక్క పూటలో ఇచ్చేసిన బన్నీ!

**జీవింతం ఎంత సింపుల్ గా ఉంటే జీవితాంతం అంత సంతోషంగా ఉండగలమని నమ్మే తారుల. తాజాగా బన్నీ ఒక్క పూటలోనే లక్షల రూపాయలు ఖర్చు చేసాడు.**



**సెలబ్రిటీ లైఫ్ స్టైల్ ఎలా ఉంటుందన్నది చెప్పాల్సిన పనిలేదు. వాళ్ల స్థాయిని బట్టి లైఫ్ స్టైల్ ని డిజైన్ చేసుకుని వెళ్తుంటారు. అందుకోసం లక్షలు ఖర్చు అవ్వొచ్చు..కోట్లు ఖర్చు అవ్వొచ్చు. కానీ బన్నీ స్టార్ హోటల్ లోనూ భోజనం చేయగలడు. కాకా హోటల్ లో సైతం లంచ్ చేసేంత సింపుల్ సిటీ అతడి సొంతం. %-%పుష్ప%-% షూటింగ్ సమయంలో ఓ రోడ్డు పక్కన చిన్న హోటల్ లో బన్నీ బ్రేక్ పాస్ట్ చేయడం అప్పట్లో ఓ సంచలనంగా మారింది. ఆ తర్వాత విక్టరీ వెంకటేష్ కూడా సాధారణ హోటల్ కి వెళ్లి వాళ్లతో కలిసి భోజనం చేయడం అంతే వైరల్ అయింది. వీరిద్దరి సిద్దాంతం ఒక్కటే. %ూశ్రీంశీ =ఝు% - దళపతి సినిమాకు ఆ రికార్డ్స్‌లో చోటు! జీవింతం ఎంత సింపుల్ గా ఉంటే జీవితాంతం అంత సంతోషంగా ఉండగలమని నమ్మే తారుల. తాజాగా బన్నీ ఒక్క పూటలోనే లక్షల రూపాయలు ఖర్చు చేసాడు? వారమంతా కష్టపడితే గాని చూడని డబ్బును ఒక్క పూటలోనే ఓ రెస్టారెంట్ కి చెల్లించి షాక్ ఇచ్చాడు బన్నీ. ఆ వివరాల్లోకి వెళ్తే. బన్నీ ఇటీవల బెల్జియం పర్యటించిన సంగతి తెలిసిందే. తన స్నేహితులతో కలిసి పుట్టిన రోజు పార్టీని ఘనంగా చేసుకోవాలనుకున్నాడు. దీనిలో భాగంగా బెల్జియంలోనే అత్యంత విలాసవంతమైన సేవలు అందించే ప్రముఖ లగ్జరీ కాన్సియర్జ్ రెస్టారెంట్ ముందు ల్యాండ్ అయ్యారు. హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025! వారు వెళ్లే సమయానికి రెస్టారెంట్ మూత పడి ఉంది. కానీ బన్నీ స్నేహితులు అదే రెస్టారెంట్ లో భోజనం చేయాలని పట్టుబట్టడంతో? రెస్టారెంట్ యాజమాన్యంతో మాట్లాడి ఓపెన్ చేయించారు. కేవలం బన్నీ కోసమే ఓపెన్ చేసి ఒక్క పూట సేవలందించారు. అందుకోసం ఆ రెస్టారెంట్ ఒక వారాంతం మొత్తంలో సంపాదించే ఆదాయాన్ని (లక్షల్లో) చెల్లించారు. వారికి ఇష్టమైన భారతీయ వంటకాల్ని, వారి అభిరుచికి తగ్గ సంగీతాన్ని ఏర్పాటు చేశారు. ఆ సాయంత్రం వారి కోరిన సకల వంటకాలు అందించి ఫిదా చేసారు. ఆ సినిమా ఫ్లాప్ అని అప్పుడే అర్థమైంది గతంలో ఇదే రెస్టారెంట్ లో ఎంతో మంది హాలీవుడ్ స్టార్లు, బాలీవుడ్ స్టార్లకు సేవలందించామని యాజమాన్యం తెలిపింది. కానీ బన్నీతో ఆ సాయంత్రం మాత్రం అత్యంత అరుదైన అనుభవంగా చెప్పుకొచ్చారు. బన్నీ నిజంగా గ్రేట్. స్నేహితు లని ఎంత మాత్రం నిరుత్సాహపరచకూడదు అన్న కారణంతో ఆ పూట కోసమే లక్షలు ఖర్చు చేసి వారికి కావాల్సిన ఏర్పాటు చేయించాడు. అదీ ఓ విదేశంలో. హైదరాబాద్ సహా దేశంలో ఎక్కడైనా బన్నీకి ఇలాంటి సేవలు చాలా సులభంగా అందుబాటులో ఉంటాయి. కానీ విదేశంలో కూడా పుష్ప రాజ్ తగ్గేదేలే అని నిరూపించాడు.**

# హీరో మోహన్ లాల్ కి మాతృవియోగం.. అసలే కలిసిరాని 2025!

2025.. ఈ ఏడాది కొంతమంది జీవితాలలో వెలుగులు నింపితే.. మరికొంతమంది జీవితాలలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ఈ ఏడాది కొంతమంది జీవితాలలో వెలుగులు నింపితే.. మరికొంతమంది జీవితాలలో తీరని విషాదాన్ని మిగిల్చింది. ముఖ్యంగా ఏడాది ఆఖరిలో కూడా విషాదాన్ని నింపడం ఇప్పుడు అభిమానులు సైతం జీర్ణించుకోలేకపోతున్నారు. అసలు విషయంలోకి వెళ్తే.. మలయాళ సూపర్ స్టార్ మోహన్ లాల్ ఇంట విషాదఛాయలు నెలకొన్నాయి. ఆయన తల్లి శాంతకుమారి స్వర్గస్తులయ్యారు. గత కొన్ని సంవత్సరాలుగా వృద్ధాప్య సమస్యలతో.. పక్షవాతంతో బాధపడుతున్న శాంతకుమారి మంగళవారం కొచ్చిలోని ఎలమక్కరలోని మోహన్ లాల్ నివాసంలో ఆమె తుదిశ్వాస విడిచారు. ప్రస్తుతం ఆమె వయసు 90 సంవత్సరాలు. దళపతి సినిమాకు ఆ రికార్డ్స్‌లో చోటు! పక్షవాతం కారణంగా కొన్నాళ్లుగా మంచానికే పరిమితమైన ఆమెను.. మోహన్ లాల్ ఎంతో జాగ్రత్తగా చూసుకునేవారట. ప్రత్యేకమైన వైద్య బృందం సమక్షంలో తన తల్లికి చికిత్సను కూడా అందిస్తున్నారు మోహన్ లాల్. ఇలా గత కొంతకాలంగా మంచానికే పరిమితమైన ఆమె నేడు తుది శ్వాస విడిచారు. ఎంపురాన్, హృదయపూర్వం, తుడరుమ్ వంటి చిత్రాలు మంచి విజయాన్ని అందుకోవడమే కాకుండా భారీ కలెక్షన్లు వసూలు చేశాయి. అంతేకాదు మలయాళ సినీ ఇండస్ట్రీలో వరుసగా 50 కోట్ల క్లబ్ లో చేరిన చిత్రాలుగా నిలిచాయి. అంతేకాదు ఇలా హ్యాట్రిక్ తో భారీ సక్సెస్ అందుకున్న మోహన్ లాల్ వృషభ అంటూ ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. %ూశ్రీంశీ =ఝు% - 'అనిల్ రావిపూడి లోకల్'.. చదువుకున్న కాలేజ్ లోనే బాస్ సాంగ్ లాంచ్ ఎన్నో అంచనాల మధ్య ఈ సినిమాను విడుదల చేశారు. ముఖ్యంగా హ్యాట్రిక్ కొట్టిన తర్వాత రిలీజ్ అయిన చిత్రం కావడంతో అటు అభిమానులలో కూడా ఈ సినిమాపై హైప్ భారీగా పెరిగింది. కానీ సినిమా విడుదలయ్యాక ప్రేక్షకులను ఏమాత్రం మెప్పించలేకపోయింది వృషభ. ముఖ్యంగా ఇందులో మోహన్ లాల్ నటన 100% ఉన్నా.. కథ సాగదీత కారణంగానే సినిమా ప్రేక్షకులను మెప్పించలేకపోయింది. అలా ఈ సినిమా డిజాస్టర్ గా నిలిచి.. మోహన్ లాల్ ను నిరాశపరిచింది. దీనికి తోడు తన తల్లి కూడా ఆ మరణించడంతో విషాదాన్ని ఆయన జీర్ణించుకోలేకపోతున్నారు. మొత్తానికైతే తన మూడు చిత్రాలతో మంచి విజయాన్ని అందుకున్నా.. ఇప్పుడు అటు సినిమా డిజాస్టర్ గా మిగలడం.. ఆ నిరాశ నుండి బయటపడకుండానే ఇటు తల్లి మరణం రెండు ఆయనను దిగ్భ్రాంతిలోకి నెట్టివేశాయి. ప్రస్తుతం ఈ విషయాలు తెలిసిన తర్వాత మోహన్ లాల్ కి ఈ ఏడాది అస్సలు కలిసి రాలేదని నెటిజన్స్ కామెంట్లు చేస్తున్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com